


RNI TELTEL/2024/89620

తెలంగాణ

# నేటి శుభోదయ

ప్రతి క్షణం - ప్రజల కోసం

తెలుగు దినపత్రిక




ప్రచురణ : తెలంగాణ | సంపుటి 01 | సంచిక 118 | సంపాదకులు : గొంగూర శ్రీనివాసరావు | పేజీలు - 08 | గురువారం - 18 - జూన్ - 2026 | వెల రూ. 5 /-

## వరి సాగు తగ్గించండి

### - తుమ్మల నాగేశ్వరరావు



- ఎల్‌నినో ప్రభావం వల్ల జూన్, జులై నెలల్లో వర్షాలు తగ్గే అవకాశం ఉందన్న తుమ్మల
- వరి సాగు తగ్గించి ప్రత్యామ్నాయ పంటల వైపు అడుగులు వేయడం మంచిదని సూచన
- ఎరువుల గురించి రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని వ్యాఖ్య

వివరాలు 2 లో..

## హైదరాబాద్‌లో డ్రగ్స్ కలకలం

### - గోవా నెట్‌వర్క్‌ను ఛేదించిన ఈగిల్, టాలీవుడ్‌కు లింకులు!



- గోవా కేంద్రంగా హైదరాబాద్‌లో డ్రగ్స్ దందా
- టాలీవుడ్ వర్గాలకు కొకైన్ సరఫరా ఆరోపణలు
- ఈగిల్ ఆపరేషన్‌లో 19 మంది వినియోగదారుల అరెస్ట్
- ప్రధాన నిందితులు చక్రపాణి, హర్షిత్ రెడ్డి పరారీ

వివరాలు 2 లో..

## విద్యతోనే జీవితాల్లో మార్పు

### - ప్రభుత్వ పాఠశాలలను చిన్నచూపు చూడొద్దు

- ఆరుట్లలో తెలంగాణ పబ్లిక్ స్కూల్‌ను ప్రారంభించిన సీఎం
- విద్యారంగానికి రూ.27 వేల కోట్ల వ్యయం చేస్తున్నట్లు వెల్లడి
- త్వరలో స్పోర్ట్స్ యూనివర్సిటీ
- కులవివక్ష నిర్మూలన లక్ష్యంగా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్
- ప్రభుత్వ పాఠశాల ద్వారా మట్టిలో మాణిక్యాలను వెలికితీస్తామన్న సీఎం



నేటి శుభోదయ, ఆరుట్ల, జూన్ 17 : తెలంగాణ భవిష్యత్ పునర్నిర్మాణం అద్దాల మేడల్లో కాదని.. తర గతి గదుల్లోనే ఉందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. విద్యార్థుల పై పెట్టేది ఖర్చు కాదని, రాష్ట్ర భవిష్యత్తు కోసం పెట్టే పెట్టుబడని తెలిపారు. విద్య ఒక్కటే జీవితా లను సమూలంగా మార్చగలదని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివిన విద్యార్థులు కూడా భవిష్యత్తులో ప్రధాని, ముఖ్యమంత్రి, ఐఏఎస్, ఐపీఎస్, డాక్టర్లు, ఇంజినీర్లు, లాయర్లు, ప్రజాప్రతినిధులు కావచ్చని చెప్పారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదవడాన్ని ఎవరూ చిన్నతనంగా భావించవద్దని సూచించారు. రంగారెడ్డి జిల్లా ఆరుట్లలో తెలంగాణ పబ్లిక్ స్కూల్‌ను బుధవారం ప్రారంభించిన సీఎం అనంతరం విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. ఈ పాఠశాల రాష్ట్రం మొత్తానికి స్ఫూర్తిగా నిలుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. విద్యారంగానికి రాష్ట్ర ప్రభుత్వం ఏటా రూ.27 వేల కోట్లకు పైగా ఖర్చు చేస్తోందని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల నుంచి ప్రపంచస్థాయి విద్యా సంస్థల వరకు పరిశీలించి విద్యా కమిషన్ ఛైర్మన్ ఆకునూరి మురళి సమగ్ర నివేదిక అందించారని చెప్పారు. దాని ఆధారంగానే తెలంగాణ పబ్లిక్ స్కూల్‌ల ఆలోచనకు రూపం ఇచ్చామని వివరించారు...

2

## నేటి శుభోదయ ఎఫెక్ట్

### వ్యవసాయం చేయడానికి భయపడుతున్న రైతు అన్న వార్తకు స్పందించిన అధికారులు

- విద్యుత్ అధికారులకు కృతజ్ఞతలు తెలిపిన పెండ్లి మడుగు సత్తయ్య గౌడ్
- 14- 06- 2026నాడు నేటి శుభోదయ వార్తకు స్పందించిన అధికారులు




షాద్నగర్, నేటి శుభోదయ, జూన్ 17 : కొత్తూరు మండలంలోని గత రెండు సంవత్సరాలు నుంచి విద్యుత్ వైర్లతో ఇబ్బంది పడుతున్న రైతు విద్యుత్ అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు వివరాలకు వెళ్తే రెండు సంవత్సరాల నుంచి గూడూరు గ్రామంలో సర్వే నెంబర్ 498 భూమిలో విద్యుత్ లైను కిందికి వచ్చాయి అయితే విద్యుత్ లైను సమస్య పరిష్కరించాలని రైతు పెండ్లి మడుగు సత్తయ్య గౌడ్. విద్యుత్ అధికారులకు సమాచారం అందించి సమస్యలు పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. ఇట్టి సమస్యను వెంబడి స్పందించిన విద్యుత్ అధికారులు నూతన స్తంభాలు వేసి పరిష్కారం చేశారు ఈ స్తంభాలు వేయడంతో రైతు సత్తయ్య గౌడ్ ఆనందం వ్యక్తం చేశారు విద్యుత్ అధికారులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటామని రైతు అన్నారు



# “రేవంత్ దొంగ.. పొంగులేటి గజదొంగ”

### - కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు

- "రేవంత్ దొంగ.. పొంగులేటి గజదొంగ" : రాష్ట్ర మంత్రులపై కేటీఆర్ తీవ్ర విమర్శలు
- అవినీతి సామ్రాజ్యంలో రికార్డులు : కాంగ్రెస్ ప్రభుత్వంపై కేటీఆర్ సంచలన ఆరోపణలు
- సెటిల్మెంట్లు, కమీషన్ల దందాలే పనిగా పెట్టుకున్నారు : కాంగ్రెస్ తీరును ఎండగట్టిన కేటీఆర్
- ఇండ్లు కట్టే తెలివి లేదు.. విధ్వంసం చేసే తెలివి ఉంది: మంత్రి పొంగులేటిపై కేటీఆర్ సెటైర్లు







నేటి శుభోదయ, ఖమ్మం, జూన్ 17 : ఖమ్మంలో బుధవారం జరిగిన పాలేరు నియోజకవర్గ బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశంలో ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ రాష్ట్ర ప్రభుత్వంపై, ముఖ్యంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిపై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. రాష్ట్రంలో రెవెన్యూ పడిపోతున్నప్పటికీ, రెవెన్యూ మంత్రి అవినీతి సామ్రాజ్యం వందల వేల రెట్లు పెరిగిందని, ఆర్థిక వ్యవస్థ కుప్పకూలుతున్నా ఆర్థిక మంత్రి భట్టి ఆదాయం, కమీషన్ దందాలు మాత్రం జోరుగా సాగుతున్నాయని కేటీఆర్ ఆరోపించారు. పొంగులేటి సంపాదనతో నోట్లు లెక్కపెట్టే మెషీన్లు కూడా అలసిపోతున్నాయని, రెండేళ్ల క్రితం ఆయనపై జరిగిన ఈడీ దాడుల వెనుక ఉన్న బీజేపీ-కాంగ్రెస్ లాలూచీ కారణంగానే ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆయన విమర్శించారు. కోటి ఎకరాలను వివాదాస్పద జాబితాలో పెట్టి, ఆంక్షలు విధిస్తూ బెదిరింపు సెటిల్మెంట్లకు పాల్పడుతున్న పొంగులేటిని గజదొంగగా అభివర్ణించిన కేటీఆర్, రేవంత్ రెడ్డి ఒక దొంగ అయితే పొంగులేటి గజదొంగ అని దుయ్యబట్టారు. తోటి బీసీ మంత్రులు కొండా సురేఖ మైక్ కట్ చేయడం, వాకిటి శ్రీహరిపై కాగితాలు విసరడం వంటి ఘటనలను ప్రస్తావిస్తూ పొంగులేటి అహంకారాన్ని ఎండగట్టారు. తన ......

2

## పోలవరం ముంపుపై కేంద్రం కీలక లేఖ

### - కాగితాలపై కాదు క్షేత్రస్థాయిలో చూపించాలన్న హరీశ్ రావు



నేటి శుభోదయ, హైదరాబాద్, జూన్ 17 : తెలంగాణ సరిహద్దు గ్రామాలను భయపెడుతున్న పోలవరం ప్రాజెక్ట్ బ్యాక్ వాటర్ (వెనక్కి తన్నే నీరు) ముంపు సమస్యపై ఒక కీలక పరిణామం చోటుచేసుకుంది. బీఆర్ఎస్ ప్రతినిధి బృందం సమర్పించిన వినతిపత్రంపై కేంద్ర ప్రభుత్వ పరిధిలోని 'పోలవరం ప్రాజెక్ట్ అథారిటీ' (PPA) సానుకూలంగా స్పందిస్తూ రాతపూర్వక హామీ ఇచ్చింది. ఈ లేఖకు సంబంధించిన వివరాలను మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్ రావు ఎక్స్ వేదికగా పంచుకున్నారు. పోలవరం ప్రాజెక్ట్ పూర్తి స్థాయి నీటి మట్టం కారణంగా తెలంగాణ పరిధిలో ముంపునకు గురయ్యే ప్రాంతాలను రెండు విధాలుగా ఆదుకుంటామని అథారిటీ స్పష్టం చేసింది. ఒకటి.. తగిన ఇంజనీరింగ్ పనుల ద్వారా ఆయా గ్రామాలకు ముంపు ముప్పు లేకుండా రక్షించడం. రెండు.. అది సాధ్యం కాకపోతే పునరావాస-పునర్నిర్మాణ చట్టం కింద ఆ భూములను సేకరించి రైతులకు పక్కా నష్టపరిహారం అందించడం. 2025 ఏప్రిల్ 8న జరిగిన అంతర్రాష్ట్ర సమావేశ నిర్ణయాలకు తాము కట్టుబడి ఉన్నామని పీపీఏ తెలిపింది. గోదావరి బేసిన్ పరిధిలోని తెలంగాణ ప్రజల జీవనోపాధిని, గిరిజనుల వ్యవసాయ భూములను కాపాడటానికి శాస్త్రీయ అంచనాలు, సమగ్ర వరద నివారణ చర్యలు తీసుకుంటామని లేఖలో పునరుద్ఘాటించింది. తెలంగాణ ప్రజల ప్రాణాలకు, ప్రయోజనాలకు అత్యున్నత ప్రాధాన్యత ఇస్తామని పేర్కొంది. ఈ నేపథ్యంలో... కేంద్ర ప్రభుత్వం ముంపు ఆందోళనలను అధికారికంగా గుర్తించి, రక్షణకు హామీ ఇవ్వడాన్ని తాము స్వాగతిస్తున్నామని హరీశ్ రావు తెలిపారు. అయితే, ఈ హామీలు కేవలం ఆఫీసు ఫైళ్లకే పరిమితం కాకుండా గ్రౌండ్ లెవెల్‌లో సకాలంలో అమలు కావాలని ఆయన విజ్ఞప్తి చేశారు. తెలంగాణ సరిహద్దు ప్రజల భద్రత, రైతుల ఉపాధి విషయంలో ఎలాంటి రాజీ పడే ప్రసక్తే లేదన్నారు. కేంద్రం, పీపీఏ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మూడు కలిసి సమన్వయంతో వ్యవహరించి, ప్రభావితమయ్యే ప్రతి కుటుంబానికి పూర్తి న్యాయం జరిగేలా చూడాలని డిమాండ్ చేశారు.

## 80 డాలర్ల దిగువకు చమురు

### - రూపాయికి కొత్త ఊపు

- అమెరికా-ఇరాన్ మధ్య తాత్కాలిక ఒప్పందంపై ఆశలు
- కాల్పుల విరమణను మరో 60 రోజుల పాటు పొడిగింపు
- హర్మూజ్ జలసంధిలో నౌకల రాకపోకలకు మార్గం సుగమం
- రూపాయి విలువ 31 పైసలు పెరిగి 94.29 వద్ద ట్రేడవుతోంది
- ఎఫ్‌ఐఐలు తిరిగి కొనుగోళ్లకు రావచ్చని నిపుణుల అంచనా



నేటి శుభోదయ, న్యూ ఢిల్లీ, జూన్ 17 : ప్రపంచ మార్కెట్లో ముడి చమురు ధరలు బుధవారం దిగివచ్చాయి. అమెరికా-ఇరాన్ మధ్య ఉద్రిక్తతలు తగ్గడంతో పెట్టుబడిదారులు అమ్మకాల వైపు మొగ్గుచూపారు. దీంతో అంతర్జాతీయ మార్కెట్లో బ్రెంట్ క్రూడ్ ధర 80 డాలర్ల దిగువకు చేరింది. బ్యారెల్ ధర 0.72 శాతం తగ్గి 78.39 డాలర్లకు చేరింది. అమెరికా వెస్ట్ టెక్సాస్ ఇంటర్మీడియట్ (డబ్ల్యూటీఐ)...

2

## చిన్నారి అభిమాని చిరుకోరిక తీర్చిన పవన్ కళ్యాణ్



- అరుదైన వ్యాధితో బాధపడుతున్న అభిమాని నిరంజన్ ను పరామర్శించిన పవన్ కళ్యాణ్
- జన్యుపరమైన అనారోగ్యంతో పోరాడుతున్న హనుమకొండకు చెందిన నిరంజన్
- అభిమాని కోరికను గౌరవించి ఇంటికి వెళ్లి పరామర్శించిన ఆంధ్ర ప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి వర్యులు
- ఆరోగ్య పరిస్థితిపై ఆరా తల్లిదండ్రులకు భరోసా
- వైద్య ఖర్చుల నిమిత్తం రూ. లక్ష ఆర్థిక సాయం
- నిరంజన్ ఆరోగ్యాన్ని కాంక్షిస్తూ శ్రీ వెంకటేశ్వరస్వామి తీర్థప్రసాదాలు అందజేత
- వరంగల్ భద్రకాళీ అమ్మవారికి ప్రత్యేక పూజలు

2

# “రేవంత్ దొంగ.. పొంగులేటి గజదొంగ”

### - కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు



**మొదటిపేజీ తరువాయి..**
కుమారుడిని అడ్డుపెట్టుకుని వట్టినాగుల పల్లిలో అక్రమాలకు పాల్పడటమే కాకుండా, తన అరాచకాలను ప్రశ్నించే అధికారులను అవమానిస్తున్నారని మండి పడ్డారు. పాలేరులో గులాబీ జెండా ఎగు రుతుందని ధీమా వ్యక్తం చేసిన కేటీఆర్, 20 లక్షల ఇండ్లు కట్టిస్తామని హామీ ఇచ్చిన పొంగులేటి, ఇప్పటివరకు కనీసం 10 లక్షల ఇండ్లు అయినా కట్టారా అని ప్రశ్నించారు. కేసీఆర్ తొలగించిన భూమి శిస్తును తిరిగి ప్రవేశపెట్టి రైతులను వేధిం చేందుకు ప్రభుత్వం సిద్ధమవుతోందని, ములుగు జిల్లా ఇసుక దందా నుంచి సమ్మక్క సారలమ్మ జాతర టెండర్ల వరకు అక్రమాలకు పాల్పడుతున్న దండుపాళ్యం ముఠాగా కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శించారు. ఈ కార్యక్రమంలో పువ్వాడ అజయ్ కుమార్, కందాల ఉపేందర్ రెడ్డి, వద్దిరాజు రవిచంద్ర, తాతా మధు, తక్కెళ్లపల్లి రవీందర్ రావు, రెడ్యా నాయక్, మెచ్చా నాగేశ్వరరావు, తాటి వెంకటేశ్వర్లు, దిండిగాల రాజేందర్, లింగాల కమల్ రాజ్, ఏనుగుల రాకేశ్ రెడ్డి, బమ్మెర రామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.

# 80 డాలర్ల దిగువకు చమురు

### - రూపాయికి కొత్త ఊపు

**మొదటిపేజీ తరువాయి..**
చమురు ధర దాదాపు 1 శాతం పడిపోయి 75.35 డాలర్లుగా నమోదైంది. పశ్చిమాసియాలో కొనసాగుతున్న ఉద్రిక్తతలకు ముగింపు పలికే దిశగా అమెరికా–ఇరాన్ మధ్య తాత్కాలిక ఒప్పందం కుదరడంతో చమురు ధరలు దిగొచ్చాయి. మరోవైపు ఒప్పందంపై సంతకం అనంతరం ఇరాన్‌కు చమురు విక్రయాలపై అవకాశం కల్పిస్తామని అమెరికా అధికారులు వెల్లడించారు. ఈ వారం కుదిరిన అవగాహన ఒప్పందం ప్రకారం ఏప్రిల్‌లో ప్రకటించిన కాల్పుల విరమణను మరో 60 రోజుల పాటు పొడి గించారు. ఈ సమయంలో శాశ్వత శాంతి ఒప్పందంపై చర్చలు జరగ నున్నాయి. ఒప్పందంలో భాగంగా ఇరాన్ పోర్టులపై అమెరికా విధించిన ఆంక్షలను ఎత్తివేయనున్నట్లు సమాచారం. ప్రతిగా హర్మూజ్ జలసంధి మీదుగా చమురు ట్యాంకర్లు, ఇతర నౌకల రాకపోకలకు ఇరాన్ అనుమతి ఇవ్వనుంది. చమురు ధరలు తగ్గడం భారత కరెన్సీకి కూడా మేలు చేసింది. బుధవారం రూపాయి విలువ 31 పైసలు పెరిగింది. డాలర్‌తో పోలిస్తే రూపాయి 94.29 వద్ద ట్రేడవుతోంది. గత సెషన్‌లో ఇది 94.56 వద్ద స్థిర పడింది. మరోవైపు విదేశీ సంస్థాగత పెట్టుబడిదారుల (ఎఫ్ఐఐలు) నిధుల ఉపసంహరణ కూడా క్రమంగా తగ్గుతోందని మార్కెట్ నిపుణులు చెబు తున్నారు. రూపాయి బలపడుతుండటం ఈ ధోరణికి ప్రధాన కారణంగా కనిపిస్తోంది. బ్రెంట్ క్రూడ్ ధరలు తగ్గడం, ఎఫ్‌సీఎన్ఆర్(బీ) డిపాజిట్ల రూపంలో భారత్‌కు భారీగా విదేశీ నిధులు వచ్చే అవకాశాలు ఉండటంతో రూపాయి మరింత బలపడవచ్చని వారు అంచనా వేస్తున్నారు.

# హైదరాబాద్‌లో డ్రగ్స్ కలకలం

### - గోవా నెట్‌వర్క్‌ను ఛేదించిన ఈగిల్, టాలీవుడ్‌కు లింకులు!

**నేటి శుభోదయ, హైదరాబాద్, జూన్ 16 :** గోవా కేంద్రంగా హైదరాబాద్‌కు మాదకద్రవ్యాలను సరఫరా చేస్తున్న భారీ నెట్‌వర్క్‌ను తెలంగాణ ‘ఈగిల్’ (ఎలైట్ యాక్షన్ గ్రూప్ ఫర్ డ్రగ్ లా ఎన్‌ఫోర్స్‌మెంట్) దళాలు ఛేదించాయి. ఈ ఆపరేషన్‌లో భాగంగా 19 మంది డ్రగ్స్ వినియోగదారులను పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ దందాలో టాలీవుడ్ వర్గాలకు కూడా ప్రమేయం ఉన్నట్లు ఆరోపణలు వెల్లువెత్తడంతో తీవ్ర కలకలం రేగుతోంది. వివరాల్లోకి వెళితే.. ‘ఈగిల్’ వాట్సాప్ హెల్ప్‌లైన్‌కు అందిన సమాచారంతో అధికారులు లోతైన దర్యాప్తు చేపట్టారు. గోవాలోని వాగేటర్ బీచ్ సమీపంలోని ఒక హాస్టల్‌లో నివసిస్తూ కొమ్మరాజు చక్రపాణి అలియాస్ చక్రి, అతని స్నేహితుడు హర్షిత్ రెడ్డి ఈ నెట్‌వర్క్‌ను నడుపుతున్నట్లు గుర్తించారు. వీరు బెంగళూరు నుంచి కొకైన్, ఎండీఎంఏ పిల్స్, ఎల్ఎస్‌డీ వంటి మాదకద్రవ్యాలను కొనుగోలు చేసి గోవా మీదుగా హైదరాబాద్‌కు సరఫరా చేస్తున్నారు. అదేవిధంగా, ఒడిశా నుంచి హ్యాష్ ఆయిల్‌ను తెప్పించి స్థానికంగా విక్రయిస్తున్నట్లు వెల్లడైంది. నిందితుల ఫోన్ కాల్స్, డిజిటల్ ఆధారాలను విశ్లేషించిన అధి కారులు.. హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ (మల్కాజ్‌గిరి), ఫ్యూచర్ సిటీ కమిషనరేట్లతో పాటు మహబూబ్‌నగర్, నిజామాబాద్ జిల్లాల్లో సుమారు 44 మంది వినియోగదారులను గుర్తించారు. జూన్ 15న 15 ప్రత్యేక బృందాలు ఏకకాలంలో దాడులు నిర్వహించి 19 మందిని అదు పులోకి తీసుకున్నాయి. వీరిలో 14 మందికి గంజాయి (టీహెచ్‌సీ), మరొ కరికి గంజాయితో పాటు మెథాంపెటమైన్ పాజిటివ్‌గా నిర్ధారణ అయింది. వీరందరికీ తల్లిదండ్రుల సమక్షంలో కౌన్సిలింగ్ నిర్వహించిన పోలీసులు, అనంతరం డీ–అడిక్షన్ కేంద్రాలకు తరలించనున్నారు. పట్టుబడిన వారు చక్రి, హర్షిత్ రెడ్డిల నుంచి డ్రగ్స్ కొనుగోలు చేసినట్లు విచారణలో అంగీక రించారు. నిందితుల ఖాతాలకు ఇటీవలే సుమారు రూ.3.12 లక్షలు బదిలీ అయినట్లు డిజిటల్ లావాదేవీల ద్వారా స్పష్టమైంది. ముఖ్యంగా చక్రపాణి టాలీవుడ్ సినీ పరిశ్రమకు చెందిన పలువురికి కొకైన్ సరఫరా చేసినట్లు తీవ్ర ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రధాన నిందితులు చక్రపాణి, హర్షిత్ రెడ్డిలపై 2019లోనే ఎన్డీపీఎస్ యాక్ట్ కింద కేసులు నమోదయ్యాయి. ప్రస్తుతం వీరిద్దరూ పరారీలో ఉండగా, వారిని పట్టుకునేందుకు పోలీసులు గాలింపు చర్యలు ముమ్మరం చేశారు. ఈ డ్రగ్స్ నెట్‌వర్క్‌కు ఉన్న అంతర్రాష్ట్ర సంబం ధాలపై సమగ్ర దర్యాప్తు కొనసాగుతోందని అధికారులు తెలిపారు.

# చిన్నారి అభిమాని చిరుకోరిక తీర్చిన పవన్ కళ్యాణ్

**మొదటిపేజీ తరువాయి..**
**వరంగల్, నేటి శుభోదయ :**
ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ మరోసారి మానవత్వాన్ని చాటుకున్నారు. అరుదైన డి.ఎన్.డి అనే జన్యుపరమైన వ్యాధితో బాధపడుతూ ఎదుగుదల లేని స్థితిలో, మంచానికే పరిమితం అయిన యువ అభిమాని కోరికను మన్నించి స్వయంగా అతని నివాసానికి వెళ్లి పరామర్శించారు. ఆర్థిక భరోసాతోపాటు భగవంతుని తీర్థప్రసాదాలు అందజేశారు. తెలంగాణ రాష్ట్రం హనుమకొండ పట్టణంలోని హనుమాన్ నగర్ కి చెందిన 17 ఏళ్ల నిరంజన్ అరుదైన వ్యాధితో పోరాడు తున్నాడు. తన చివరి కోరికగా పవన్ కళ్యాణ్ ని కలవాలని అభిలషించారు. తెలంగాణ జనసేన నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న ఉప ముఖ్యమంత్రి బుధవారం స్వయంగా నిరంజన్ ఇంటికి వెళ్లారు. అతన్ని దగ్గరకు తీసుకుని పరామర్శించారు. తల్లిదండ్రులు పొనుగోటి రాంగోపాల్, మానసతో మాట్లాడి నిరంజన్ ఆరోగ్య పరి స్థితిని అడిగి తెలుసుకున్నారు. వైద్యం ఎక్కడ చేయిస్తున్నారు? అతన్ని కాపాడు కోవడానికి ఏం చేయొచ్చు అన్న విషయాలపై ఆరా తీశారు. ధైర్యంగా ఉండాలని భగవంతుడి ఆశీస్సులు బాబుకి ఉంటాయని చెప్పి కుటుంబ సభ్యులకు మనో ధైర్యం నింపారు. శ్రీ వెంకటేశ్వ రస్వామి వారి తీర్థ ప్రసాదాలు అందించి భగవంతుని ఆశీస్సులు ఉండాలని ఆకాంక్షించారు. వైద్య ఖర్చుల నిమిత్తం రూ. లక్ష ఆర్థిక సాయం అందజేశారు. నిరంజన్ ఆరోగ్యం కోసం వరంగల్ విఖ్యాత భద్రకాళి అమ్మవారి ఆలయంలో ప్రత్యేకంగా పూజలు చేయిస్తానని తెలిపారు.

**చలించిపోయిన పవన్ కళ్యాణ్**
నిరంజన్ ను చూసేందుకు వచ్చిన పవన్ కళ్యాణ్ ఆతనితో చాలా సమయం గడిపారు. ఇంట్లోకి వచ్చిన పవన్ కళ్యాణ్ లేవలేని స్థితిలో ఉన్న అభిమానిని చూసి చలించిపోయారు. అతని మంచంపై కూర్చుని ఆత్మీయంగా హత్తుకున్నారు. నుదిటిపై ముద్దు పెట్టి ఆప్యాయంగా పలకరించారు. ‘చిన్ననాటి నుంచి మీరంటే అభిమానం’ అని నిరంజన్ చెప్పిన మాటలు విని కదలిపోయారు.



తిరుమల శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయం నుంచి తెప్పించిన వస్త్రాన్ని అతనికి కప్పి, కళ్యాణం అక్షతలు ఇచ్చి ఆశీర్వదించారు. భద్రకాళి అమ్మవారి వెండి ప్రతిమకు ఆలయంలో పూజ చేయించి కుటుంబ సభ్యులకు అందజేస్తానని తెలిపారు. నిరంజన్ ఆరోగ్యంగా ఉన్న సమయంలో పవన్ కళ్యాణ్ ని అనుకరిస్తూ చేసిన డాన్సుల తాలూకు వీడియోలు, ఫొటోలను తిలకించారు. అంతా తనని చోటా గబ్బర్ సింగ్ అని పిలుస్తారని నిరంజన్ చెప్పాడు.

**- కుటుంబ జీవనోపాధికి క్యాంటీన్**
ఈ సందర్భంగా నిరంజన్ ఓ కుక్క పిల్ల బొమ్మ చూపి పెంచుకోవాలని ఉందని చెప్పగా, కొని పంపుతానని హామీ ఇచ్చారు. కుక్కను పెంచుకోవడానికి ఇంటి ఓనర్స్ అనుమతి కావాలని నిరంజన్ తండ్రి చెప్పగా, స్వయంగా ఆ ఇంటి ఓనర్స్ ని పిలిపించి మాట్లాడారు. నిరంజన్ తల్లిదండ్రులు వృత్తి వివరాలు అడిగి తెలుసు కున్నారు. గతంలో కాకతీయ ఆసుపత్రి క్యాంటిన్లో పని చేసేవారమని చెప్పగా, వారి జీవనోపాధి మెరుగుపర్చేందుకు క్యాంటిన్ పెట్టిం చాలని జనసేన తెలంగాణ రాష్ట్ర నాయకులకి దిశానిర్దేశం చేశారు.ని రంజన్ పరామర్శ పూర్తయిన వెంటనే పవన్ కళ్యాణ్ నేరుగా వరంగల్ భద్రకాళి అమ్మవారి ఆలయానికి బయలుదేరి వెళ్లారు. పవన్ కళ్యాణ్ తోపాటు జనసేన పార్టీ తెలంగాణ ఇంఛార్జ్ శంకర్ గౌడ్, పార్టీ ప్రధాన కార్యదర్శి రామ్ తాళ్లూరి, పార్టీ నాయకులు రాధారం రాజలింగం, ఆర్ కె సాగర్ ఉన్నారు.

# విద్యతోనే జీవితాల్లో మార్పు..

### ప్రభుత్వ పాఠశాలలను చిన్నచూపు చూడొద్దు - రేవంత్ రెడ్డి

**మొదటిపేజీ తరువాయి..**
నాణ్యమైన విద్య అందరికీ చేరాలన్న లక్ష్యంతో ఆరుట్ల గ్రామాన్ని ఎంచుకుని ఈ కార్యక్ర మానికి శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. ఈ పాఠశాలలో ప్రవేశాల కోసం భారీ స్పందన రావడం సంతోషకరమని సీఎం పేర్కొన్నారు. 'నో అడ్మిషన్స్' బోర్డు పెట్టాల్సిన పరిస్థితి రావడం ఉపాధ్యాయుల కృషికి నిదర్శనమని అన్నారు. పాఠశాల సిబ్బందిని ప్రత్యేకంగా అభినందించారు. నిజాం పాలన, రజాకార్లకు వ్యతిరేకంగా పోరాడిన ఆరుట్ల రామచం ద్రారెడ్డి, ఆరుట్ల కమలాదేవి వంటి మహ నీయుల స్ఫూర్తి ఉన్న నేలపై ఈ కార్యక్రమాన్ని ప్రారంభించడం ఆనందంగా ఉందన్నారు. వారి పోరాట స్ఫూర్తి ఇక్కడి విద్యార్థుల్లోనూ కనిపిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. తన సొంత నియోజకవర్గంలో ఈ పాఠశాలను ప్రారంభించే అవకాశం ఉన్నప్పటికీ, ఆరుట్లను ఎంచుకోవడం వెనుక ఇదే కార ణమని చెప్పారు. విద్యతో పాటు నైపుణ్యాలు కూడా అవసరమని సీఎం పేర్కొన్నారు. కేవలం చదువు మాత్రమే సరిపోదని, విద్యార్థుల్లో వృత్తి నైపుణ్యాలు పెరగాలని అన్నారు. అందుకే యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీని ఏర్పాటు చేశామని చెప్పారు. అక్కడ శిక్షణ పొందిన యువతకు ఉద్యోగ అవకాశాలు లభిస్తున్నాయని వెల్లడించారు. క్రీడల రంగంలోనూ తెలంగాణ మరింత ముందుకు వెళ్లాల్సిన అవసరం ఉందన్నారు. ఆరుట్ల విద్యార్థులు ఫుట్‌బాల్ అద్భుతంగా ఆడారని ప్రశంసించారు. క్రీడల్లో వెనుకబాటు తనాన్ని అధిగమించే బాధ్యత ప్రభుత్వం తీసు కుంటుందని హామీ ఇచ్చారు. ప్రపంచ ప్రఖ్యాత ఫుట్‌బాల్ క్రీడాకారుడు మెస్సీని హైద రాబాద్‌కు తీసుకువచ్చి యువ క్రీడాకారుల్లో స్ఫూర్తి నింపాలని ప్రయత్నించినట్లు తెలిపారు. త్వరలో యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీని కూడా ప్రారంభిస్తామని వెల్లడించారు. సమాజంలో కులవివక్షను తగ్గించే దిశగా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్‌ను తీసు కొస్తున్నామని సీఎం చెప్పారు. ప్రభుత్వ పాఠ శాలల ద్వారానే గ్రామీణ ప్రాంతాల్లోని మట్టిలో మాణిక్యాలను వెలికితీయాలని సంక ల్పించామని పేర్కొన్నారు. విద్యార్థులకు అత్యుత్తమ వసతులు, నాణ్యమైన విద్య అందేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. అంతకుముందు సీఎం రేవంత్ రెడ్డి పాఠశాల ప్రాంగణాన్ని పరిశీలించారు. విద్యా ర్థులతో కలిసి అల్పాహారం చేశారు. తరగతి గదులు, వసతి సౌకర్యాలు, ఇతర ఏర్పాట్లను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. విద్యార్థులు, ఉపాధ్యాయులతో ముచ్చటించి వారి అభిప్రాయాలు తెలుసు కున్నారు.

# వరి సాగు తగ్గించండి

### - తుమ్మల నాగేశ్వరరావు

**నేటి శుభోదయ, హైదరాబాద్, జూన్ 16 :**
ఈ ఏడాది ఎల్‌నినో ప్రభావం వల్ల జూన్, జులై నెలల్లో వర్షాలు కాస్త తగ్గే సూచనలు ఉన్నాయని తెలంగాణ వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. నీటి లభ్యత తక్కువగా ఉండే అవకాశం ఉన్నందున, ఎక్కువ నీరు అవసరమయ్యే వరి సాగును కాస్త తగ్గించి, మంచి లాభాల నిచ్చే ఆయిల్‌పామ్ వైపు దృష్టి పెట్టాలని రైతులను ఆయన కోరారు. వర్షాభావ పరి స్థితులను తట్టుకునేలా వ్యవసాయ అధికా రులు, శాస్త్రవేత్తల సలహాలతో ప్రత్యామ్నాయ పంటల వైపు అడుగులు వేయడం ప్రస్తుతా నికి మంచి నిర్ణయమని ఆయన అభిప్రాయ పడ్డారు. ఇక ఎరువుల కొరత గురించి రైతు లెవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని మంత్రి భరోసా ఇచ్చారు. ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 90.22 లక్షల బస్తాల యూరియా నిల్వలు సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. ఇందులో మార్క్‌ఫెడ్ వద్ద అత్యధికంగా 59.56 లక్షల బస్తాలు



ఉండగా.. రిటైల్ షాపుల్లో 22.67 లక్షలు, సహకార సంఘాల్లో 5.56 లక్షలు, గోడౌన్లలో మరో 3.56 లక్షల బస్తాల స్టాక్ అందుబాటులో ఉందని వెల్లడించారు. సకాలంలో ఎరువులు అందించేందుకు ప్రభుత్వం పూర్తి సన్నద్ధంగా ఉందని ఆయన స్పష్టం చేశారు. టెక్నాలజీని వాడుకుంటూ రైతులు సులభంగా ఎరువులు పొందేలా ప్రభుత్వం తీసుకొచ్చిన ఫర్టిలైజర్ యాప్‌కు కూడా మంచి స్పందన వస్తోందని మంత్రి తెలిపారు. ఇప్పటికే 4.06 లక్షల మంది రైతులు దీని ద్వారా 13.22 లక్షల బస్తాలను బుక్ చేసుకోగా, అందులో 11.18 లక్షల బస్తాలు ఇప్పటికే రైతులకు చేరిపోయాయని చెప్పారు. రైతుల ఫీడ్‌బ్యాక్ ప్రకారం ఈ యాప్‌లో నిరంతరం మార్పులు చేస్తున్నా మని, ఒకవేళ స్మార్ట్‌ఫోన్ లేని రైతులు ఉంటే వారి కోసం ప్రత్యేకంగా టోల్–ఫ్రీ నంబర్ ద్వారా బుకింగ్ చేసుకునే సదుపాయాన్ని కూడా కల్పించామని వెల్లడించారు.

# తెలంగాణలో సంక్షేమం లేదు

- ఎక్కడ చూసినా కూల్చివేతలే
- పాలేరు నియోజకవర్గం వెంకటగిరిలో సర్ పై కార్యకర్తల శిక్షణా కార్యక్రమంలో కేటీఆర్

**హైదరాబాద్, ఖమ్మం, నేటి శుభోదయ :**

ఖమ్మం జిల్లాలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పర్యటించారు. పాలేరు నియోజకవర్గం వెంకటగిరిలో సర్ పై కార్యకర్తల శిక్షణా కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ కేసీఆర్ ప్రాణాలకు తెగించి తెలంగాణ సాధించారని అన్నారు. కేసీఆర్ మళ్లీ రావాలని తెలంగాణ ప్రజలు కోరుతున్నారన్నారు. రాష్ట్రంలో సంక్షేమం లేదని, ఎక్కడ చూసినా కూల్చివేతలే అని చెప్పుకొచ్చారు. తెలంగాణలో రాక్షస పాలన సాగుతోందని విమర్శించారు. దండుపాళ్యం ముఠాకు అధ్యక్షుడు రేవంత్ రెడ్డి అయితే ఇక్కడ మంత్రులు ఆయనను మించిపోయారంటూ దుయ్యబట్టారు. రెవెన్యూ మంత్రి అవినీతికి హద్దు లేకుండా పోయిందని ఆరోపించారు.వ్యవసాయం సంక్షోభంలోకి పోతే పట్టించుకున్న దిక్కు లేదని కేటీఆర్ విమర్శించారు. ఆర్థిక మంత్రి కమీషన్లకు అక్రమాలకు అంతం లేదన్నారు. రాష్ట్రంలో రైతులు అష్టకష్టాలు పడుతున్నారని, వారికి కనీసం యూరియా ఇచ్చే పరిసితి లేదని మాజీ మంత్రి అన్నారు. కేసీఆర్ చేసిన అప్పు కాళేశ్వరం, భక్తరామదాసు, తెలంగాణ అభివృద్ధి, ప్రజల సంక్షేమం కోసమని స్పష్టం చేశారు. పేద విద్యార్థుల కోసం మెడికల్ కళాశాలలు, నర్సింగ్ కళాశాలలు ఏర్పాటు చేశామని చెప్పుకొచ్చారు.బూత్‌ల వారీగా బలమైన కార్యకర్తల నిర్మాణం జరగాలని కేటీఆర్ అన్నారు. సర్ అంటే స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ అని, దేశంలో ఇప్పటికి 13 సార్లు సర్ జరిగిందని, ఇప్పుడు 14వ సారి అని తెలిపారు. సర్ ను పట్టించుకోక పోతే నష్టం తప్పదన్నారు. ఈనెల 25 నుంచి వచ్చే నెల(జులై) 25 వరకూ ఈ కార్యక్రమం జరుగుతుందన్నారు. ప్రతి బూత్‌లో బీఆర్ఎస్ కార్యకర్తలు ప్రతి ఒక్క అంశాన్ని ప్రస్తావించాలని సూచించారు. ఇది చాలా కీలకమైన



సమయమని, ఒక్క ఓటు కూడా పోకుండా చూసుకోవాలన్నారు. 'నిజాయతీగా ఎన్నికలు జరిగితే కేసీఆర్ ఈరోజు 100 సీట్లతో గెలుస్తారు. నిజాయతీగా గెలవాలంటే మనం జాగ్రత్తగా ఉండాలి' అంటూ కార్యకర్తలకు కేటీఆర్ సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, ఖమ్మం జిల్లా బీఆర్ఎస్ నాయకులు తాతా మధు, పువ్వాడ అజయ్, కందాల ఉపేందర్ రెడ్డి పాల్గొన్నారు.

# మోతుగూడెం డ్యామ్ వద్ద యోగా సాధన కార్యక్రమం ఘనంగా నిర్వహించాం

- యోగా సాధన ప్రతిరోజూ అలవాటుగా మార్చుకోవాలి
- ఎమ్మెల్యే మిరియాల శిరీషా దేవి

**చింతూరు, నేటి శుభోదయ :**

అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పిలుపు మేరకు రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న 14 రోజుల యోగా సాధన కార్యక్రమంలో భాగంగా పోలవరం జిల్లా మోతుగూడెం డ్యామ్ వద్ద బుధవారం యోగా సాధన కార్యక్రమాన్ని అత్యంత ఘనంగా నిర్వహించినట్లు జిల్లా కలెక్టర్ కె. దినేష్ కుమార్, ఎమ్మెల్యే మిరియాల శిరీషా దేవి తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కె దినేష్ కుమార్ మాట్లాడుతూప్రపంచ వ్యాప్తంగా జూన్ 21న జరుపుకునే అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లాలో విస్తృత స్థాయిలో యోగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, ఇప్పటి వరకు జిల్లా వ్యాప్తంగా సుమారు 45 వేల మంది తమ పేర్లను నమోదు చేసుకున్నారని ఆయన వెల్లడించారు. ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండాలనే లక్ష్యంతో యోగాను దైనందిన జీవితంలో భాగంగా చేసుకోవాలని సూచించారు.పర్యాటక ప్రాంతాల ప్రాచుర్యానికి ప్రాధాన్యత ఇస్తూ జిల్లాలోని ప్రముఖ టూరిస్ట్ డెస్టినేషన్లలో యోగా సాధన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని కలెక్టర్ తెలిపారు. ఇందులో భాగంగా జూన్ 9న మారేడుమిల్లి వుడ్స్ రిసార్ట్స్‌లో యోగా కార్యక్రమాన్ని నిర్వహించగా, నేడు మోతుగూడెం డ్యామ్ వద్ద నిర్వహించడం జరిగిందన్నారు.పోలవరం జిల్లాలో అపారమైన పర్యాటక సామర్థ్యం ఉందని, పుష్ప, అఖండ తదితర పలు ప్రముఖ చిత్రాల చిత్రీకరణ ఈ ప్రాంతాల్లో జరిగిందని పేర్కొన్నారు. ఈ ప్రాంతాల ప్రకృతి సౌందర్యాన్ని ప్రపంచానికి పరిచయం చేయడం, పర్యాటకులను ఆకర్షించడం లక్ష్యంగా ఇటువంటి కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. చింతూరు, మారేడుమిల్లి, రంపచోడవరం తదితర ప్రాంతాలు కుటుంబ సభ్యులతో కలిసి ఆహ్లాదకరంగా గడిపేందుకు అనువైన ప్రదేశాలని పేర్కొన్నారు. పర్యాటకులందరూ పోలవరం జిల్లాను సందర్శించి ఇక్కడి ప్రకృతి అందాలను ఆస్వాదించాలని కోరారు.శాసన సభ్యురాలు మిరియాల శిరీషా దేవి మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం యోగా సాధన ను ప్రజా ఉద్యమంగా మార్చే లక్ష్యంతో 14 రోజుల పాటు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తోందన్నారు. జిల్లా, మండల, గ్రామ, సచివాలయ స్థాయిల్లో ఉపాధి హామీ కార్మికులు, విద్యార్థులు, గిరిజనులు, ప్రజల భాగస్వామ్యంతో విస్తృతంగా యోగా సాధన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ నెల 21న రంపచోడవరంలో అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని భారీ ఎత్తున నిర్వహించనున్నామని, ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలని ఆమె పిలుపునిచ్చారు. ప్రజలు ఆరోగ్యంగా ఉంటే సమాజం, రాష్ట్రం, దేశం అన్ని విధాలుగా అభివృద్ధి చెందుతాయని పేర్కొన్నారు.ఈ సందర్భంగా యోగా గురువు ఆధ్వర్యం లో యోగా ప్రోటోకాల్ అనుసరించి





45 నిమిషాలు యోగ సాధన చేయడం జరిగింది. తొలుత జ్యోతి ప్రజ్వలన తో కార్యక్రమం ప్రారంభించుకోవడం జరిగింది. ఈ యోగా సాధన కార్యక్రమంలో చింతూరు సబ్ కలెక్టర్ ఐ టీ డి ఎ చింతూరు పి వో శుభం నొక్వాల్, ఓ ఎస్ డి పంకజ్ కుమార్ మీనా, ఏ ఎస్ పి బి. హేమంత్,డీఎఫ్ఓ శివ కుమార్ గంగల్, రాష్ట్ర ఎస్టీ కమిషన్ నెంబర్ గొర్లె.సునీత, డి ఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ పి. సరిత, డి ఆర్ డి ఏ పి డి డాక్టర్ దాసరి రత్నాకర్ రావు, ఏపీవో జనరల్ రామ తులసి, డిడిఓ, వెంకటనారాయణ, ఐసిడిఎస్ పిడి కె. ఉమా, జిల్లా మత్స్యశాఖ అధికారిని దిల్షాద్, ఈ ఈ మురళి, ఎంపీడీవో శ్రీనివాసరావు, ఏవో రాజ్ కుమార్, అన్ని మండలాలకు సంబంధించిన ఎంపీడీవోలు, తాసిల్దార్లు, వివిధ శాఖలకు సంబంధించిన అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వికారాబాద్లో అభివృద్ధి హామీలు ఎక్కడ..? ప్రజల సమస్యలు పట్టించుకోరా..?

**- బిఆర్ఎస్ నాయకుడు నాగారం వినోద్ కుమార్**

- ★ బీజేఆర్ చౌరస్తాలో మొరిల వల్ల దుర్వాసన
- ★ ప్రధానరహదారి లో ఓపెన్ మోరీలు స్వాగతం
- ★ అద్వానంగా సిద్ధార్థ జూనియర్ కళాశాల రోడ్
- ★ గతంలో మున్సిపల్ కమిషనర్ కి పిర్యాదు

**వికారాబాద్ జూన్ 17నేటి శుభోదయ :**

వికారాబాద్ మున్సిపల్ ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలు ఇప్పుడు పూర్తిగా మరిచిపోయినట కనిపిస్తున్నాయని బీఆర్ఎస్ నాయకుడు నాగారం వినోద్ కుమార్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. పట్టణ అభివృద్ధి పేరుతో ప్రజలకు హామీలు ఇచ్చిన నాయకులు, ఇప్పుడు సమస్యలు పరిష్కరించడంలో పూర్తిగా విఫలమయ్యారని ఆయన విమర్శించారు.వికారాబాద్ పట్టణంలోని రామయ్యగూడ ప్రధాన రహదారిలో ఓపెన్ మోరీలు ప్రజలకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తున్నాయని ఆయన తెలిపారు. కొద్దిరోజుల క్రితం సమస్య పరిష్కారానికి కొంత ఉపశమన చర్యలు చేపట్టినా, అవి ప్రారంభ దశలోనే నిలిచిపోయాయని చెప్పారు. దీంతో మళ్లీ ప్రజలు అదే సమస్యతో ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చెందాల్సిన వికారాబాద్ పట్టణంలో ఇలాంటి ఓపెన్ మోరీలు ఉండటం సిగ్గుచేటని ఆయన అన్నారు. ఈ సమస్యపై మున్సిపల్ కమిషనర్‌కు వినతిపత్రం అందజేసినా ఇప్పటి వరకు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం బాధాకరమని తెలిపారు. ప్రజా సమస్యలపై నాయకులు, మున్సిపల్ సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు.ప్రస్తుతం వర్షాకాలం ప్రారంభమైన నేపథ్యంలో ఓపెన్ మోరీల వల్ల ప్రమాదాలు సంభవించే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని హెచ్చరించారు. చిన్నారులు, వృద్ధులు, వాహనదారులు ఈ మార్గంలో ప్రయాణించే సమయంలో అప్రమత్తంగా ఉండాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. అదేవిధంగా పట్టణంలోని ప్రధాన బీజేఆర్ చౌరస్తా వద్ద మురుగు నీరు నిల్వ ఉండటంతో తీవ్ర దుర్వాసన వ్యాపిస్తోందని తెలిపారు. దీనివల్ల స్థానిక వ్యాపారులు, ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. మరోవైపు సిద్ధార్థ జూనియర్ కళాశాల రహదారి పూర్తిగా అధ్వానంగా మారి ప్రయాణానికి అనుకూలంగా లేకుండా పోయిందని వివరించారు.ప్రజలు ఎన్నోసార్లు సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లినా స్పందన లేకపోవడం దురదృష్టకరమని నాగారం వినోద్ కుమార్ పేర్కొన్నారు. వెంటనే సంబంధిత అధికారులు స్పందించి ఓపెన్ మోరీలను మూసివేయడం, నిల్వ నీటిని తొలగించడం, దెబ్బతిన్న రహదారులను మరమ్మతు చేయడం వంటి చర్యలు











చేపట్టాలని డిమాండ్ చేశారు.ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకపోతే రానున్న రోజుల్లో ప్రజలతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. పట్టణ అభివృద్ధి అంటే కేవలం మాటల్లో కాకుండా కార్యరూపంలో చూపించాలని ఆయన స్పష్టం చేశారు.

# బస్ స్టాప్ వద్ద మహిళా ప్రయాణికుల కోసం నూతన మూత్రశాల ప్రారంభం




**నిజామాబాద్ రూరల్ సిరికొండ నేటి శుభోదయ :**
నిజామాబాద్ జిల్లా సిరికొండ మండల కేంద్రం లో మహిళా ప్రయాణికుల సౌకర్యార్థం సిరికొండ మండల కేంద్రంలోని కామారెడ్డి-నిజామాబాద్ ప్రధాన రహదారి చౌరస్తా వద్ద నూతనంగా నిర్మించిన మహిళా మూత్రశాలను బుధవారం నాడు గ్రామీణ అభివృద్ధి కమిటీ (VDC) ఆధ్వర్యంలో ఘనంగా ప్రారంభించారు.మహిళలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని, వారి సౌకర్యం కోసం రూ. 80 వేల వ్యయంతో ఈ నూతన మూత్రశాలను నిర్మించినట్లు వీడీసీ (VDC) అధ్యక్షుడు స్వామి, ఉపాధ్యక్షుడు రామస్వామి తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ మల్లెల సాయి చరణ్, ఉపసర్పంచ్ గ్యామా శోభన్ , వీడీసీ సభ్యులు మరియు గ్రామ పెద్దలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సిరికొండ మండలంలో జోరుగా వరి నాట్లు



**నిజామాబాద్ రూరల్ సిరికొండ నేటి శుభోదయ :**
సిరికొండ మండలంలోని కొండూరు గ్రామంలో రైతులు వరి నాట్ల పనులను ప్రారంభించారు. స్థానికంగా ఉన్న కూలీలు దొరకక వ్యవసాయ కూలీల కొరత కారణంగా చత్తీస్‌గఢ్ మరియు పశ్చిమ బెంగాల్ రాష్ట్రాలకు చెందిన వలస కూలీలను తీసుకువచ్చి నాట్ల పనులు చేపడుతున్నారు.వ్యవసాయ పనులు వేగంగా పూర్తి చేసేందుకు రైతులు ఇతర రాష్ట్రాల కూలీలపై ఆధారపడాల్సిన పరిస్థితి ఏర్పడిందని తెలిపారు. ప్రస్తుతం కూలీల కొరతతో పాటు కూలి రేట్లు కూడా పెరగడంతో రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు పేర్కొన్నారు.అయినప్పటికీ సాగు పనులు ఆలస్యం కాకుండా ఉండేందుకు వలస కూలీల సహాయంతో నాట్లు వేస్తున్నారు. కొండూరు గ్రామ పరిసర ప్రాంతాల్లో కూడా మరియు సిరికొండ మండలం లోని అన్ని గ్రామాల్లో ఇదే పరిస్థితి నెలకొన్నట్లు రైతులు తెలిపారు. ప్రస్తుతం గ్రామాల్లో వరి నాట్ల పనులు జోరుగా సాగుతున్నాయి.

# తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ చాంబర్ రాష్ట్ర సర్పంచుల సంఘం ఎన్నికలు

**- వికారాబాద్ జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షునిగా బోయిని రాములు**

**వికారాబాద్, జూన్ 17, నేటి శుభోదయ :**



తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ చాంబర్ రాష్ట్ర సర్పంచుల సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన సంఘ ఎన్నికల్లో వికారాబాద్ జిల్లా ప్రతినిధులుగా పలువురు నాయకులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గ్రామీణాభివృద్ధి, స్థానిక సంస్థల బలోపేతం, గ్రామ పంచాయతీల సమస్యల పరిష్కారం మరియు సర్పంచుల హక్కుల పరిరక్షణ లక్ష్యంగా పనిచేసే ఈ సంఘంలో వికారాబాద్ జిల్లా టీమ్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం పట్ల జిల్లా వ్యాప్తంగా సర్పంచులు, ప్రజాప్రతినిధులు హర్షం వ్యక్తం చేశారు.ఈ ఎన్నికల్లో అధ్యక్షుడిగా బోయిని రాములు, కార్యదర్శిగా నాగిరెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అలాగే ఉపాధ్యక్షులుగా ప్రమీల, ఎస్. యాదవరెడ్డి, దుబ్యా నాయక్, సంయుక్త కార్యదర్శులుగా కర్ణం రాధ, లక్ష్మణ్ గౌడ్, శ్రీకాంత్, కోశాధికారిగా రవీందర్ పవర్ ఎన్నికయ్యారు. సభ్యులుగా రవినాయక్, మానెమ్మ, కె. అశోక్ ఎంపికయ్యారు.నూతనంగా ఎన్నికైన నాయకులు మాట్లాడుతూ సర్పంచుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు కృషి చేస్తామని తెలిపారు. గ్రామ పంచాయతీలకు నిధులు, విధులు, అధికారాలు సమర్థవంతంగా అందేలా చర్యలు తీసుకోవడంతో పాటు గ్రామాభివృద్ధికి అంకితభావంతో పనిచేస్తామని పేర్కొన్నారు. గ్రామ స్థాయిలో ప్రజలకు మెరుగైన సేవలు అందేలా సర్పంచుల సంఘం తరపున ప్రత్యేక కార్యక్రమాలు చేపడతామని చెప్పారు.జిల్లా టీమ్ ఎన్నిక పట్ల పలువురు సర్పంచులు, ప్రజాప్రతినిధులు, సామాజిక సంఘాల నాయకులు అభినందనలు తెలియజేశారు. నూతన కమిటీ నాయకత్వంలో వికారాబాద్ జిల్లా సర్పంచుల సమస్యలకు పరిష్కారం లభించడంతో పాటు గ్రామీణాభివృద్ధికి మరింత ఊతం లభిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

## కార్పొరేట్ స్కూలు ఎక్కడో ఉన్నది, అంతకంటే మించిన హై స్కూలు మన పక్కనే ఉన్నది

- **జిల్లా ప్రథమ స్థానంలో ఫలితాల కొరకు జల్లేపల్లి పాఠశాలలో మీ పిల్లల్ని చేర్పించండి**
- **హెడ్మాస్టర్ దార రాజేష్**



**తిరుమలాయపాలెం, జూన్ 17, నేటి శుభోదయ :** తిరుమలాయపాలెం మండల పరిధిలో జల్లేపల్లి గ్రామంలోని పీఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పిల్లలని చేర్పించి మంచి విద్యను పొందాలని స్కూల్ హెడ్మాస్టర్ దారా రాజేష్ తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు. ఆయన మాట్లాడుతూ గత ఫలితాలను దృష్టిలో పెట్టుకోవాలని కార్పొరేట్ విద్యాసంస్థలను నమ్మి డబ్బులు వృధా చేసుకోవద్దని జల్లేపల్లి చుట్టుపక్కల ఉన్న గ్రామ పిల్లల తల్లిదండ్రులను విజ్ఞప్తి చేశారు. జల్లేపల్లి హైస్కూల్లో మీ పిల్లలను చేర్పించండి మీ పిల్లలకు నాణ్యమైన విద్యను అందిస్తూ మంచి క్రమశిక్షణతో పిల్లలను మంచి పౌరులుగా తీర్చిదిద్దే బాధ్యత మేము తీసుకుంటామని ఆయన ఈ సందర్భంగా తెలియజేశారు. గత పదవ తరగతి పరీక్షా ఫలితాలలో జిల్లాలో, మండలంలో ప్రభుత్వ పాఠశాలలో అన్నిటికన్నా మన పాఠశాల ప్రథమ స్థానంలో నిలిచిందని మన పాఠశాల నుండి త్రిబుల్ ఐటీ కి కూడ ఎంపికయ్యారని ఆయన గుర్తు చేశారు. పాఠశాలలోని వసతులను తెలియజేస్తూ విశాలమైన క్రీడా ప్రాంగణం పిల్లలందరికీ సరిపడా విశాలమైన గదులు, సైన్సు లేబరేటరీ, మంచినీటి సౌకర్యం, మరుగుదొడ్ల సౌకర్యం మంచి మెనూతో అందించే భోజన సదుపాయం అంతకంటే మించి కూడా మంచి అనుభవం గల తర్ఫీదు పొందిన ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు సమయపాలన పాటిస్తూ పరీక్షా సమయాలలో అదనపు తరగతులు బోధిస్తూ జిల్లాలో మండలంలో మిమ్ములను కార్పోరేట్ విద్యాసంస్థల కంటే కూడా అత్యధిక మార్కులతో ఉత్తమ క్రమశిక్షణతో తీర్చిదిద్దటమే మా లక్ష్యమని అందుకు మేము అందరం మీకు హామీ ఇవ్వగలుగుతామని ఆయన తెలియజేశారు. అడ్మిషన్లు జరుగుచున్నవి మంచి ఆలోచన చేసి మీ పిల్లలను మాపాఠశాలలో చేర్పించి మంచి నిర్ణయం తీసుకుంటారని మేము కోరుతున్నామని తెలియజేశారు.

## గాలి వాన బీభత్సం

### - విద్యుత్తు సరఫరాలో అంతరాయం





**చింతూరు, నేటి శుభోదయ :** బుధవారం సాయంత్రం చింతూరు మండలం లోని ఏజీ కోడేరు, మల్లె తోట, నరసింగ పేట, ఉలుమూరు తదితర గ్రామాల్లో గాలి బీభత్సం సృష్టించింది. నరసింగ పేటలో విప్పచెట్లు గాలికి కూలిపోయి విద్యుత్ తీగల పై పడింది. దీంతో సుమారుగా ఒక గంటన్నర పైగానే విద్యుత్తుకు అంతరాయం ఏర్పడింది. కొద్దిపాటి చిరుజల్లులు పై గ్రామాల్లో పడ్డాయి. అలాగే నరసింగ పేట వద్ద వీఆర్ పురం రహదారిపై తాడిచెట్టు రోడ్డుకు అడ్డంగా పడిపోవడంతో రాకపోకలు కొద్దిసేపు స్పందించిపోయాయి. గ్రామస్తులు చెట్టుని తీసివేసి రాకపోకలకు అంతరాయం లేకుండా చేశారు. ఈ రెండు సంఘటనలతో చింతూరులో విద్యుత్ సౌకర్యం నిలిచిపోయింది. మరమ్మత్తుల అనంతరం విద్యుత్తును పునరుద్ధరించారు.

## అంతర్జాతీయ యోగా డే సందర్బంగా ముస్తఫా నగర్ పిహెచ్ సి లో యోగా కార్యక్రమం నిర్వహణ







**ఖమ్మం, నేటి శుభోదయ :** అంతర్జాతీయ యోగా డే సందర్భంగా బుధవారం ఖమ్మం నగరం ముస్తఫా నగర్ యుపిహెచ్ సి నందు యుపిహెచ్ సి డాక్టర్. రమేష్ ఆధ్వర్యంలో యెగా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్టాఫ్, ఆశా వర్క్స హాస్పిటల్ కు వచ్చిన రోగులతో యోగా ప్రోగ్రాం నిర్వహించడం జరిగింది. ఆయుర్వేదిక్, యునాని, హోమియో, వైద్యాశాలాల యోగా శిక్షకులు శ్రీకాంత్, ప్రసన్న, ఝాన్సీ, లెనిన్, సంధ్యారాణి, లక్ష్మి , మూడు వైద్యాశాలల సంబంధించిన ఆశా వర్క్స, యు పిహెచ్ సి స్టాఫ్ పాల్గొని విజయవంతం చేశారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో మరమ్మత్తు పనులు త్వరితగతిన పూర్తి చేయాలి

### – జిల్లా కలెక్టర్ అంకిత్




**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, జూన్ 17, (నేటి శుభోదయ) :**

జిల్లాలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో చేపడుతున్న మరమ్మత్తు పనులను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అంకిత్ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఐడీఓసీ కార్యాలయం సమావేశ మందిరంలో జూనియర్ కళాశాలల ప్రిన్సిపాళ్లు, ఇంజినీరింగ్ అధికారులతో కళాశాలల్లో కొనసాగుతున్న పనులపై సమీక్షా సమావేశం నిర్వహించారు.జిల్లా వ్యాప్తంగా 14 ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో సుమారు రూ.3.31 కోట్ల వ్యయంతో అమ్మ ఆదర్శ కమిటీల ద్వారా చేపడుతున్న విద్యుదీకరణ, మరుగుదొడ్ల మరమ్మత్తులు, నూతన తరగతులు గదుల నిర్మాణం, భవనాల మరమ్మత్తులు, ఇతర మౌలిక సదుపాయాల అభివృద్ధి పనుల పురోగతిని కళాశాలల వారీగా సమీక్షించారు. పెండింగ్‌లో ఉన్న పనులను గుర్తించి నిర్ణీత గడువులో పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులకు మెరుగైన విద్యా వాతావరణం కల్పించేందుకు కళాశాలల్లో అవసరమైన సౌకర్యాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. మరమ్మత్తు పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ వేగంగా పూర్తి చేయాలని సూచించారు.అనంతరం కళాశాలో విద్యార్థుల చేరికలు, ఇంటర్మీడియట్ ఫలితాలు, ఉత్తీర్ణత శాతంపై ప్రిన్సిపాళ్లను అడిగి తెలుసుకున్నారు. ఉత్తీర్ణత శాతాన్ని మరింత పెంచేందుకు ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక రూపొందించి అమలు చేయాలని సూచించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో విద్యార్థుల చేరికలు పెంచేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని, ప్రభుత్వ విద్యా సంస్థల్లో అందుబాటులో ఉన్న సౌకర్యాలు, అవకాశాలపై విద్యార్థులు, తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా ఇంటర్మీడియట్ శాఖ అధికారి వెంకటేశ్వర్లు, పంచాయతీరాజ్ శాఖ ఈ ఈ శ్రీనివాస్, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ లు సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు క్యాన్సర్ వ్యాధి తప్పనిసరిగా నివేదించాల్సిన వ్యాధిగా ప్రకటింపు

### - జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ డి. రామారావు



**ఖమ్మం, నేటి శుభోదయ :**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆరోగ్య, వైద్య కుటుంబ సంక్షేమ శాఖ జి.ఓ. ఎం.ఎస్. నెం.17, తేదీ 06-04-2026 ద్వారా క్యాన్సర్ వ్యాధిని రాష్ట్రవ్యాప్తంగా తప్పనిసరిగా నివేదించాల్సిన వ్యాధిగా ప్రకటించినట్లు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ డి. రామారావు తెలిపారు.రాష్ట్రంలో క్యాన్సర్ కేసుల సంఖ్య క్రమంగా పెరుగుతున్న నేపథ్యంలో, క్యాన్సర్ వ్యాధి వ్యాప్తి, మరణాల రేటు, చికిత్స ఫలితాలు, భౌగోళిక వ్యత్యాసాలు, ప్రమాద కారకాలపై ఖచ్చితమైన సమాచారాన్ని సేకరించి ప్రజారోగ్య ప్రణాళికలను మరింత సమర్ధవంతంగా అమలు చేయడానికి ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ఈ ఉత్తర్వుల ప్రకారం ప్రభుత్వ, ప్రైవేట్, స్వయంప్రతిపత్తి సంస్థల ఆసుపత్రులు, మెడికల్ కాలేజీలు, ఈఎస్ఐ, రైల్వే, రక్షణ శాఖ ఆసుపత్రులు, నర్సింగ్ హోమ్స్, క్యాన్సర్ చికిత్స కేంద్రాలు, పాథాలజీ, రేడియాలజీ ల్యాబ్‌లు, డయాగ్నస్టిక్ సెంటర్లు, ఆరోగ్య బీమా సంస్థలు, జనన–మరణాల నమోదు కార్యాలయాలు, సంబంధిత ఇతర సంస్థలు తమ వద్ద నిర్ధారణ అయిన ప్రతి క్యాన్సర్ కేసును వ్యాధి నిర్ధారణ జరిగిన ఒక నెలలోపు రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన ఆన్‌లైన్ పోర్టల్ ద్వారా తప్పనిసరిగా నమోదు చేయాలని సూచించారు.క్యాన్సర్ రిజిస్ట్రేషన్ ద్వారా వ్యాధి నిర్ధారణ, చికిత్స, పాలియేటివ్ కేర్, పునరావాస సేవలు, దీర్ఘకాలిక పర్యవేక్షణ వంటి అంశాలపై సమగ్ర సమాచారం అందుబాటులోకి వచ్చి, రాష్ట్రంలో క్యాన్సర్ నియంత్రణ కార్యక్రమాలను మరింత బలోపేతం చేయడానికి దోహదపడుతుందని పేర్కొన్నారు. అలాగే జిల్లా పరిధిలోని ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రుల యాజమాన్యాలు, వైద్యులు, ల్యాబొరేటరీలు మరియు సంబంధిత సంస్థలన్నీ రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వులను తప్పనిసరిగా పాటించి, ప్రతి క్యాన్సర్ కేసును సకాలంలో నమోదు చేయాలని డా. డి. రామారావు కోరారు. క్యాన్సర్ కేసుల నివేదికలు పూర్తిస్థాయిలో అందినప్పుడే వ్యాధి భారాన్ని అంచనా వేసి, అవసరమైన చికిత్సా వసతులు, నివారణ చర్యలు, స్క్రీనింగ్ కార్యక్రమాలు, ప్రజారోగ్య విధానాలను మరింత సమర్ధవంతంగా రూపొందించవచ్చని ఆయన తెలిపారు.

## 20వ, 18వ రక్షణ త్రైపాక్షిక సమీక్షా సమావేశం

### - కొత్తగూడెం, ఇల్లందు ఏరియాలకు సంయుక్తంగా సమావేశం





**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, జూన్ 17, నేటి శుభోదయ :**

కొత్తగూడెం ఏరియాలోని రుద్రంపూర్ ఆర్.సి.ఓ.ఏ క్లబ్ నందు మంగళవారంన కొత్తగూడెం, ఇల్లందు ఏరియాలకు సంయుక్తంగా 20వ & 18వ రక్షణ త్రైపాక్షిక సమీక్షా సమావేశం నిర్వహించడం జరిగినది.ఈ సమావేశం కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం. షాలేం రాజు ఆధ్వర్యంలో ఈ సమావేశం నిర్వహించారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి, గని ప్రమాదాలలో మరణించిన వారికి మౌనం పాటించారు. రక్షణ గురించి ప్రతిజ్ఞ నిర్వహించారు. అనంతరం కొత్తగూడెం ఏరియా సేఫ్టీ అధికారి ఎం. వెంకటేశ్వర రావు గత 19వ రక్షణ సమావేశ మినిట్స్ పై ఏరియా లో రక్షణపై తీసుకుంటున్న చర్యల గురించి, ప్రమాదాల నియంత్రణకు తీసుకుంటున్న చర్యలు 19వ నేషనల్ సేఫ్టీ కాన్ఫరెన్స్ మినిట్స్ పై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించడం జరిగినది. రక్షణ అనేది ప్రతి ఒక్కరి బాధ్యత రక్షణతో కూడిన ఉత్పత్తిని సాధించాలని జీరో హాం ( ప్రమాద రహిత) తో పనిచేయాలని తెలియజేశారు. అనంతరం ఇల్లందు ఏరియా గత 17వ రక్షణ సమావేశ మినిట్స్ పై ఏరియాలో రక్షణపై తీసుకుంటున్న చర్యల గురించి, ప్రమాదాల నియంత్రణకు తీసుకుంటున్న చర్యల పై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించడం జరిగినది. అనంతరం యూనియన్ ప్రతినిధులు, వర్క్ మెన్ ఇన్స్పెక్టర్ లు, అన్ని గనుల మేనేజర్లు, రక్షణ అధికారులు రక్షణ పై చర్చించారు. అనంతరం డీజీఎంఎస్ అధికారులు, డీడీఎంఎస్ లు మాట్లాడుతూ గనుల్లో తీసుకుంటున్న రక్షణ చర్యలపై చర్చించి, గనుల్లో ప్రమాదాల నియంత్రణకు సింగరేణి యాజమాన్యం తగిన చర్యలు చేపట్టాలని తెలియజేశారు అలాగే ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఎటువంటి ప్రమాదాలు జరగకుండా బొగ్గు ఉత్పత్తి రవాణా చేసినందుకు కొత్తగూడెం ఇల్లందు ఏరియా వారిని అభినందించారు, ఇదే స్ఫూర్తితో రానున్న ఆర్థిక సంవత్సరంలో కూడా రక్షణను ఇంకా మెరుగు పరచుకొని రక్షణతో కూడిన ఉత్పతి చేయాలని తగు సూచనలు, సలహాలు ఇవ్వటం జరిగింది.కొత్తగూడెం & ఇల్లందు ఏరియాలలోని అన్ని యూనియన్ ప్రతినిధులు, అన్ని గనుల ఏజెంట్లు ప్రాజెక్టు ఆఫీసర్స్, శాఖధిపతులు, మేనేజర్లు, ప్రాజెక్ట్ ఇంజనీర్లు, గ్రూపు ఇంజనీర్స్, రక్షణ అధికారులు, పిట్ ఇంజనీర్స్, ఏరియా ఎలక్ట్రికల్ సేఫ్టీ అధికారులు వర్క్ మైన్ ఇన్స్పెక్టర్స్, అవుట్ సోర్సింగ్ కాంట్రాక్టు ప్రతినిధులు, యూనియన్ నాయకులు గనుల యొక్క పనితీరు రక్షణపై తీసుకుంటున్న జాగ్రత్తలపై వివరించారు.ఈ కార్యక్రమంలో సింగరేణి సంస్థ డైరెక్టర్ (ప్రాజెక్ట్స్ & ప్లానింగ్) కే. వెంకటేశ్వర్లు తో పాటు ఐ. సత్యనారాయణ, డీఎంఎస్ (మైనింగ్), హైదరాబాద్ రీజియన్ టి. హరి ప్రసాద్, డీడీఎం ఎస్ (మైనింగ్) ఎస్కే. నాగుల్ మీరా, డీ డి ఎం ఏస్ (ఎలక్ట్రికల్) సుధీర్ కుమార్ బొల్లా, డీ డి ఎం ఏస్ (మెకానికల్) వి. మల్లికార్జున్, బ్రాంచ్ సెక్రటరీ ఏఐటీయూసీ, కొత్తగూడెం ఏ ఎండి. రజాక్, ఐ ఎన్ టీ యూ సి వైస్ ప్రెసిడెంట్, కొత్తగూడెం ఏ ఎస్. వి. రమణ మూర్తి, బ్రాంచ్ సెక్రటరీ ఏఐటీయూసీ, కార్పొరేట్ ఎస్. పీతాంబరం, ఐ ఎన్ టి యు సి వైస్ ప్రెసిడెంట్, కార్పొరేట్రీ ఎస్. సుధాకర్, ఏఐటీయూసీ బ్రాంచ్ సెక్రటరీ, సత్తుపల్లి (ఎస్పీ ఎల్ ) కోటేశ్వర రావు, ఐ ఎన్ టి యు సి వైస్ ప్రెసిడెంట్, సత్తుపల్లి (ఎస్పీ ఎల్ఎండి. నజీర్ అహ్మద్, బ్రాంచ్ సెక్రటరీ ఏఐటీయూసీ, ఇల్లందు కె. వెంకటేశ్వర్లు, వైస్ ప్రెసిడెంట్, ఇల్లందు ఎస్. వెంకట చారి, సీఎంపై, కార్పొరేట్రీ ఎం.వి. నరసింహారావు, సీఎంఓఏ, కొత్తగూడెం శివ ప్రసాద్, సీఎం ఓ ఏ, ఇల్లందు కె. సాయి బాబు, జిఎం (సేఫ్టీ) కార్పొరేట్రీ సిహెచ్. శ్రీనివాస్, జిఎం సత్తుపల్లి ఎం. షాలెం రాజు, జిఎం కొత్తగూడెం వీసం కృష్ణయ్య, జిఎం, ఇల్లందు కృష్ణ గోపాల్ తివారీ, జిఎం (సేఫ్టీ), కొత్తగూడెం రీజియన్ఆర్. కిరణ్ రాజ్‌కుమార్, సిఎంఓ (సీఎంవో)శ్రీమతి ఎం. ఉష / జి. సునీల, ఎసిఎంఓ (ఏసీఎంవో), మెయిన్ హాస్పిటల్ (ఎం హెచ్), కొత్తగూడెం (కేజీఎంఎ), అన్ని గనుల వర్క్ మెన్ ఇన్స్పెక్టర్ కాంట్రాక్ట్ రిప్రజెంటేటివ్స్, అన్ని యూనియన్ ప్రతినిధులు, అన్ని గనుల ఏజెంట్లు మరియు ప్రాజెక్టు ఆఫీసర్స్, శాఖధిపతులు, మేనేజర్లు, ప్రాజెక్ట్ ఇంజనీర్లు, గ్రూపు ఇంజనీర్స్, రక్షణ అధికారులు, పిట్ ఇంజనీర్స్, ఏరియా స్టక్షర్ కమిటీ సభ్యులు, అవుట్ సోర్సింగ్ కాంట్రాక్టు ప్రతినిధులు, యూనియన్ నాయకులు ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మధ్యాహ్న భోజనం లో నాణ్యత లేకుంటే చర్యలు

## - జిల్లా ఇంటర్ విద్యాధికారి రవిబాబు



**నేలకొండపల్లి, నేటి శుభోదయ :** ప్రభుత్వ పాఠశాల లో మధ్యాహ్న భోజనం లో నాణ్యత ప్రమాణాలు పాటించకుంటే చర్యలు తీసుకుంటామని జిల్లా ఇంటర్ విద్యాశాఖాధికారి, మండల స్పెషల్ ఆఫీసర్ కె.రవిబాబు హెచ్చరించారు. మండలం లోని గువ్వలగూడెం ప్రభుత్వ పాఠశాలను బుధవారం ఆకస్మికంగా తనీఖీ చేశారు. రికార్డులను పరిశీలించారు. విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. విద్యార్థులను భోజనం గురించి అడిగి తెలుసుకున్నారు. ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. వంట గదులు, తరగతి గదులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు నాణ్యమైన బోజనం, ఆహారంను అందించాలని సూచించారు. మేనూ ప్రకారం భోజనాలు పెటకపోతే చర్యలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారుప్రభుత్వ పాఠశాలలను ప్రభుత్వం బలోపేతం చేస్తుందన్నారు. విద్యార్థుల ప్రభుత్వ బడులను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ యం.యర్రయ్య, మండల విద్యాశాఖాధికారి చలపతిరావు, సర్పంచ్ రావెళ్ల జ్యోతి పాల్గొన్నారు.

# కుష్ఠు వ్యాధి నిర్మూలన సమర్థవంతంగా అమలు చేయాలి

## - జిల్లా వైద్య, ఆరోగ్య అధికారి డా. తుకారాం రాథోడ్



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, జూన్ 17, (నేటి శుభోదయ) :**
జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ కార్యాలయం లో జిల్లా వైద్య, ఆరోగ్య అధికారి డా. తుకారాం రాథోడ్ అధ్యక్షతన జిల్లా కుష్ఠు నిర్మూలన కార్యక్రమాల పై డిపిఎంఓలు (లెప్రసీ) హెల్త్ ఎద్యుకేటర్ల తో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా డీఎంహెచ్ఓ మాట్లాడుతూ జిల్లాలో కుష్ఠు వ్యాధి నిర్మూలన కోసం చేపడుతున్న కార్యక్రమాలను మరింత సమర్థవంతంగా అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. కుష్ఠు వ్యాధి అనుమానితులను త్వరితగతిన గుర్తించి పరీక్షలు నిర్వహించి, నిర్ధారణ అయిన వారికి వెంటనే మల్టీ డ్రగ్ థెరపీ ఎండిటి చికిత్స ప్రారంభించి పూర్తిస్థాయిలో పూర్తి చేయించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.అదేవిధంగా ప్రతి ఆరోగ్య కేంద్ర పరిధిలో యాక్టివ్ కేస్ సెర్చ్, కాంటాక్ట్ సర్వేలు, ఫాలోఅప్ పర్యవేక్షణను క్రమం తప్పకుండా నిర్వహించాలని తెలిపారు. కుష్ఠు వ్యాధి పట్ల ప్రజల్లో ఉన్న అపోహలను తొలగిస్తూ అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, వ్యాధి లక్షణాలు కనిపించిన వెంటనే సమీప ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాన్ని సంప్రదించేలా ప్రజలను చైతన్యపరచాలని హెల్త్ ఎద్యుకేటర్లకు సూచించారు. ప్రభుత్వం అందిస్తున్న ఉచిత చికిత్స, వైకల్య నివారణ చర్యలు, స్వీయ సంరక్షణ పద్ధతులపై విస్తృత ప్రచారం నిర్వహించాలని తెలిపారు. పాఠశాలలు, గ్రామ సభలు, స్వయం సహాయక సంఘాలు, గ్రామ ఆరోగ్య పారిశుద్ధ్య పోషణ కమిటీ సమావేశాల ద్వారా ఆరోగ్య విద్యను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు.అంతేకాకుండా ఐఈసీ బీసీసీ కార్యక్రమాలను బలోపేతం చేయడం, క్షేత్రస్థాయిలో రికార్డులు, నివేదికలను సకాలంలో నవీకరించడం, నిర్దేశిత లక్ష్యాలను పూర్తిస్థాయిలో సాధించేందుకు సమన్వయంతో పనిచేయాలని అధికారులను ఆదేశించారు.గ్రామాలలో చేతబడి, బాణమతి క్షుద్ర పూజలు మూఢనమ్మకాలపై ప్రజల్లో విస్తృతంగా అవగాహన కల్పించి చైతన్యం తీసుకురావాలని ఆరోగ్య విద్యా బోధకులకు ఆదేశించారు ఈ సమావేశంలో డాక్టర్ ప్రతాప్ ప్రోగ్రాం ఆఫీసర్, భద్రూ పీజీయోతెరపిస్ట్ , మోహన్, శ్రీనివాస్, హెల్త్ ఎద్యుకేటర్లు జయలక్ష్మి , రమాదేవి ,బేబీ , వినయ్ కుమార్, బద్రు, ప్రతిభ,సంబంధిత జిల్లా ఆరోగ్య శాఖ అధికారులు పాల్గొన్నారు.

# మిషన్ భగీరథ పనుల జాప్యంపై ఎమ్మెల్యే కూనంనేని ఆగ్రహం

- రోడ్ల ధ్వంసం, పైప్ లైన్ల లీకేజీలపై అసహనం
- ప్రజలు అవస్థలు పడుతున్నా నిర్లక్ష్యం వీడరా
- సమస్య తీవ్రతను గుర్తించి స్పందించకపోవడం సరైందికాదు
- పనులు యుద్ధప్రాతిపదికన పూర్తిచేసి ప్రజల ఇబ్బందులు తొలగిచాలి
- లీకేజీలను అరికట్టి నీటి సరఫరాను పునరుద్ధరించండి
- కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు
- అధికారులతో కలిసి క్షేత్ర స్థాయిలో పర్యటించిన ఎమ్మెల్యే



**పాల్వంచ, నేటి శుభోదయ :**

మిషన్ భగీరథ పైపులైన్ పనుల జాప్యం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం పట్టణ పరిధిలో జరుగుతున్న మిషన్ భగీరథ పైపులైన్ పనులతో ధ్వంసం అయిన రోడ్లను అధికారులు, ప్రజాప్రతినిధులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కూనంనేని రోడ్ల ధ్వంసం, పైప్ లైన్ల లీకేజీలపై అసహనం వ్యక్తం చేసిన ఆయన ప్రజలు అవస్థలు పడుతున్నా నిర్లక్ష్యం వీడరా అని అధికారులును ప్రశ్నించారు. సమస్య తీవ్రతను గుర్తించి స్పందించకపోవడం సరైందికాదునీ, తక్షణమే పనులు యుద్ధప్రాతిపదికన పూర్తిచేసి ప్రజల ఇబ్బందులు తొలగించి లీకేజీలను అరికట్టి నీటి సరఫరాను చేయాలని ఆదేశించారు. వారం రోజుల్లో మళ్లీ క్షేత్ర స్థాయిలో పర్యటిస్తానని అధికారులు నిర్లక్ష్యం వహిస్తే సహించబోనని హెచ్చరించారు. అంబేద్కర్ సెంటర్ లో తక్షణమే సిమెంట్ రోడ్ నిర్మించాలని ప్రధాన జాతీయ రహదారి అయినందున ట్రాఫిక్ సమస్య రాకుండా అని శాఖల సమన్వయంతో రోడ్ నిర్మించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాషా, మేయర్ మూడ్ గణేష్, సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ముత్యాల విశ్వనాథం, డిప్యూటీ మేయర్ లలిత కుమారి, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అడుసుమిల్లి సాయిబాబా వీసంశెట్టి పూర్ణచంద్రరావు ఉప్పుశెట్టి రాహుల్, ఇంచార్జీ కమిషనర్ విజయానంద్ ఎలక్ట్రికల్ ఏడిఈ అబ్దుల్ రెహమాన్, కార్పొరేటర్లు వీసంశెట్టి విశ్వేశ్వరరావు గుర్రం వెంకటేశ్వర్లు నామ కీర్తి గొర్లె అన్నపూర్ణ, పైడిపల్లి జయలక్ష్మి , ఎస్ సుగుణ, మల్లెల స్వప్న కుమారి, దంతబోయిన నరేష్, నాయకులు వీ పద్మజ, డి సుధాకర్, అన్నారపు వెంకటేశ్వర్లు, నిమ్మల రాంబాబు, శెనగారపు శ్రీనివాసరావు, ఎస్ ఏ రెహమాన్, వైఎస్ గిరి, గొర్లె నరేష్, నామ పండు, ఆలపాటి ప్రసాద్, అల్లి వెంకటేశ్వర్లు వివిధ శాఖల డి ఈ లు ఏఈలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సుడా చైర్మన్ ను సన్మానించిన మండల నాయకులు




**ఏన్కూర్, నేటి శుభోదయ :** ఖమ్మం జిల్లా సుడా చైర్మన్ పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ ను ఏన్కూర్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు సన్మానించారు. వైరా కమ్మవారి కళ్యాణ మండపంలో బుధవారం జరిగిన సుడా చైర్మన్ గా నియమితులైన పువాళ్ల దుర్గ ప్రసాద్ అభినందన సభ ఘనంగా నిర్వహించారు. మండల కాంగ్రెస్ నాయకులు అయ్యప్ప స్వామి టెంపుల్ నుండి ర్యాలీలో పాల్గొన్నారు. అనంతరం జరిగిన సభలో వైరా ఎమ్మెల్యే మలోత్ రాందాస్ నాయక్ తో కలిసి కాంగ్రెస్ నాయకులు శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ సెక్రటరీలు కొప్పుల ప్రభావతి రెడ్డి, తంబళ్ల సామేలు, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గుగులోత్ లచ్చిరామ్ నాయక్, మండలం అధ్యక్షుడు స్వర్ణ నరేంద్ర కుమార్, మాజీ ఎంపిటిసి మేడా ధర్మారావు, చందమామ నరసింహారావు, షేక్ నన్నేఖాన్, వర్ధబోయిన నరసింహారావు,నరసింహారావు పాల్గొన్నారు.

# కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న ఎంపీ వద్దిరాజు, మాజీ మంత్రులు కేటీఆర్, పువ్వాడ








**ఖమ్మం, నేటి శుభోదయ :** బీఆర్ఎస్ పాలేరు అసెంబ్లీ నియోజకవర్గ కార్యకర్తల సమావేశం ఖమ్మం వెంకటగిరి క్రాస్ రోడ్స్ వద్ద ఉన్న హర్ష కన్వెన్షన్ హాలులో బుధవారం జరిగింది.ఈ కార్యక్రమానికి రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర హాజరయ్యేందుకు గాను బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే.టీ.రామారావు, మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ లతో కలిసి హెలికాప్టరులో ఖమ్మం బయలుదేరి వెళ్లి సమావేశం అనంతరం తిరిగి హైదరాబాద్ చేరుకున్నారు. ప్రత్యేక ఓటర్ల సవరణ (సర్) సందర్భంగా బూత్ లెవల్ ఏజెంట్లు, నాయకులు నాయకులు, కార్యకర్తలు అనుసరించవలసిన చర్యలు, తీసుకోవలసిన ముందస్తు జాగ్రత్తల గురించి కేటీఆర్ దిశానిర్దేశం చేశారు.ఈ సమావేశంలో ఎంపీ రవిచంద్ర, మాజీ మంత్రి అజయ్ కుమార్, ఎమ్మెల్సీ తక్కళ్లపల్లి రవీందర్ రావు,మాజీ మంత్రి రెడ్యానాయక్, మాజీ ఎమ్మెల్యేలు కందాళ ఉపేందర్ రెడ్డి, మెచ్చా నాగేశ్వరరావు, జేడ్పీ మాజీ ఛైర్మన్ లింగాల కమల్ రాజ్, పార్టీ నాయకులు దిండిగల రాజేందర్, బొమ్మెర రాంమూర్తి, ఏనుగుల రాకేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో హాజరైన గులాబీ సైనికులు "జై తెలంగాణ జైజై తెలంగాణ","వర్ధిల్లాలి వర్ధిల్లాలి కేసీఆర్ నాయకత్వం వర్ధిల్లాలి", "జిందాబాద్ జిందాబాద్ బీఆర్ఎస్ జిందాబాద్", "రేవంత్ రెడ్డి పోవాలి – కేసీఆర్ రావాలి"అంటూ నినాదాలిచ్చారు.

# పూర్తయిన ఇందిరమ్మ గృహాలకు వెంటనే బిల్లులు ఇవ్వాలి

- ఉమ్మడి కుటుంబాల పెండింగ్ బిల్లులను వెంటనే క్లియర్ చేయాలి
- జీవనోపాధి వాహనం ఉందనే నెపంతో దరఖాస్తులు తిరస్కరించొద్దు
- ఇళ్లు ప్రారంభించని వారి నుండి 'నాట్ విల్లింగ్' పత్రాలు తీసుకోవాలి
- మొదటి విడతలోని మిగిలిన 199 మందికి ఇళ్లు మంజూరు చేయాలి
- అధికారుల సమీక్షాసమావేశంలో ఎమ్మెల్యే కూనంనేని



**కొత్తగూడెం, నేటి శుభోదయ :**
ఉమ్మడి కుటుంబాల పెండింగ్ ఇందిరమ్మ ఇండ్ల బిల్లుల, నిర్మాణం పూర్తిచేసుకున్న ఇండ్ల లబ్ధిదారులకు పెండింగ్ బిల్లులు తక్షణమే క్లియర్ చేసి పేద లబ్ధిదారులకు న్యాయం చేయాలని ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. బుధవారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గృహనిర్మాణ శాఖా అధికారులతో ఆయన ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి కుటుంబాలలో నివసిస్తూ, సొంత ఇల్లు లేని లబ్ధిదారుల పేమెంట్లను సాంకేతిక కారణాలతో నిలిపివేయడం సరికాదన్నారు. గతంలో ఇల్లు ఉండి ప్రస్తుతం అవి శిథిలావస్థకు చేరిన వారిని కూడా ఆదుకోవాలని, 600 చదరపు అడుగుల నిబంధనతో సమ్మతి పత్రాల పేరిట బిల్లులు ఆపవద్దని ఆదేశించారు. జీవనోపాధి కోసం నాలుగు చక్రాల వాహనాలు ఉన్నాయనే కారణంతో దరఖాస్తులను తిరస్కరించడం తగదని, క్షేత్రస్థాయి పరిశీలన నివేదికలు స్పష్టంగా ఉండాలన్నారు. మున్సిపాలిటీ పరిధిలో బేస్, రూఫ్, స్లాబ్ లెవల్ వరకు ఇళ్లు నిర్మించుకుని బిల్లులు రాక ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న వారికి వెంటనే నిధులు విడుదల చేయాలని స్పష్టం చేశారు. ఇల్లు మంజూరై ఇప్పటివరకు పనులు ప్రారంభించని వారి నుంచి నాట్ విల్లింగ్ లెటర్లు తీసుకోవాలని, మొదటి విడతలో మిగిలిపోయిన 199 మంది పేర్లను త్వరగా మంజూరు చేయాలని అధికారులకు సూచించారు. రెండో విడతకు సంబందించిన ఇందిరమ్మ ఇండ్ల వివరాల సేకరణ, మంజూరు ప్రక్రియ వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, కాంగ్రెస్ నాయకులు నాగా సీతారాములు, మేయర్ మూడ్ గణేష్, హోసింగ్ ఇంచార్జి పిడి సవే రామ్, డీఈ ఖలీల్, తహసీల్దార్ పుల్లయ్య, ఎంపిడివోలు సుభాషిణి, సుస్మిత, భారతి, ఏఈలు రమేష్ బాబు, డేవిడ్, నసీరుద్దీన్, పుష్ప, లాల్ సాహెబ్, హసిత, బాధిత లబ్ధిదారులు పాల్గొన్నారు.

# ఏన్కూర్ డిప్యూటీ తహసీల్దారుగా సులోచన



**ఏన్కూరు, నేటి శుభోదయ:**
ఏన్కూరు డిప్యూటీ తహసిల్దార్ గా ఎం సులోచన బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఎస్ ఆర్ ఎల్ ఐ పి కాంతనపల్లి ప్రాజెక్టు పాల్వంచ నుండి ఇటీవల పెనుబల్లి కి బదిలీ అయ్యారు .అక్కడనుండి ఏన్కూరు కు డిప్యూటేషన్ పై బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ...... పెండింగ్ భూసమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. రైతులకు తమ వంతు సహాయ సహకారాలు అందిస్తానని అన్నారు.

# పారిశుధ్యం పట్ల అప్రమతంగా ఉండాలి

- సీజనల్ వ్యాధులు రాకుండా ముందుస్తు చర్యలు
- ఖమ్మం డీఎల్పీవో విజయలక్ష్మి



**నేలకొండపల్లి, నేటి శుభోదయ :**
పారిశుధ్యం పట్ల అప్రమతంగా ఉండాలని ఖమ్మం డివిజనల్ పంచాయతీ అధికారి(డీఎల్పీవో) విజయలక్ష్మి సూచించారు. మండలం లోని చెరువుమాధారం, భైరవునిపల్లి గ్రామాలలో బుధవారం ఆకస్మికంగా తనీఖీ చేశారు. పంచాయతీ కార్యాలయాలలో పలు రికార్డులను పరిశీలించారు. నర్సరీ లు, పల్లె ప్రకృతి వనాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు...రానున్న వర్షాకాలం లో సీజనల్ వ్యాధులు రాకుండా పారిశుద్ధ్యం' పై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. నీటి నిల్వలు లేకుండా ప్రజలను చైనత్యం చేయాలని అన్నారు. తాగునీరు కలుషితం కాకుండా తగిన చర్యలు తీసుకోవాలన్నారు. పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకునేలా అవగాహన కల్పించాలని సూచించారు. నర్సీరీలలో ప్రతీ మొక్క లెక్క ఉండాలన్నారు. సర్ కార్యక్రమం లో నిర్లక్ష్యం చేయవద్దన్నారు. కార్యదర్శులు అందుబాటులో ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల పంచాయతీ అధికారి యం.శ్రీనివాసరావు, ఆయా పంచాయతీ కార్యదర్శులు జీ.రవి, బీ. బాషా తదితరులు పాల్గొన్నారు.

# యూరియా బుకింగ్ పై అవగాహన కలిగి ఉండాలి

**- కూసుమంచి వ్యవసాయ సహాయ సంచాలకులు సతీష్**



**నేలకొండపల్లి, నేటి శుభోదయ :**
యూరియా యాప్ బుకింగ్ పై రైతులకు అవగాహన కలిగి ఉండాలని కూసుమంచి వ్యవసాయ సహాయ సంచాలకులు సతీష్ పేర్కొన్నారు. మండలం లోని రాజేశ్వరపురం, నాచేపల్లి, మంగాపురంతండా తదితర గ్రామాలలో బుధవారం అవగాహన సదస్సు లను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. రైతుల సౌకర్యార్ధం ఇంటి నుంచే యూరియా ను బుకింగ్ చేసుకునేందుకు ప్రభుత్వం యాప్ ను ఏర్పాటు చేసిందన్నారు. బుకింగ్ చాలా సులభతరం అన్నారు. యూరియా పంపిణీ పారదర్శకంగా ఉండేందుకు చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. రైతులు విత్తనాలు కొనుగోలు సమయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ప్రతీ కొనుగోలు కు సంబంధించి రశీదు లను తప్పకుండా తీసుకోవాలన్నారు. ఎలినో తుఫాన్ ప్రభావం వలన కాలం ను బట్టి పంటలను ఎంచుకోవాలన్నారు. పంట మార్పిడి చాలా అవసరం. అన్నారు. రైతులు గ్రహించి తగిన నిర్ణయం తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి యం.రాధ, చెరువుమాదారం మత్స్యపారిశ్రామిక సహకార సంఘం ఉపాధ్యాక్షుడు ధీరావత్ రాధాకృష్ణమూర్తి, సొసైటీ చైర్మన్ బాలాజీ, రైతు ప్రతినిధులు గోబ్రియా నాయక్, ఆయా ఏఈవో లు తదితరులు పాల్గొన్నారు.

# పాత లింగాల చెరువు కట్టను పరిశీలించిన కోరం కనకయ్య,ఇరిగేషన్ ఎస్ఇ శ్రీనివాసరెడ్డి

- రూ 2.16 కోట్ల రూపాయల తో శాశ్వత మరమ్మతులకు అధికారులకు ఆదేశం



**ఖమ్మం, కామేపల్లి, నేటి శుభోదయ :**
కామేపల్లి మండలం పాత లింగాల చెరువు కట్ట గత సంవత్సరపు తుఫాన్ ప్రభావం వలన చెరువు కట్టకు గండ్లు పడి తెగిపోవడం వలన గత సంవత్సరం దానికి తాత్కాలిక మరమ్మతులు మాత్రమే చేపట్టడం జరిగింది. ఈ దశలో రాబోయే వానాకాలం సీజన్లో మళ్లీ చెరువు కట్ట తెగకుండా పూర్తిస్థాయిలో, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, ఇరిగేషన్ శాఖ మాత్యులుఉత్తమ్ కుమార్ రెడ్డి, రాష్ట్ర రెవెన్యూ శాఖ మాత్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి రాష్ట్ర వ్యవసాయ శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వరరావు ల సహకారంతో రూ 2.16 కోట్లతో శాశ్వత మరమ్మతులు చేపట్టడం జరుగుతుందని ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, ఇరిగేషన్ ఇరిగేషన్ చీఫ్ ఇంజనీర్ శ్రీనివాసరెడ్డి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వెంకట్ రామ్, డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లి బాబు యాదవ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గుజ్జర్లపూడి రాంబాబు, జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి షేక్ పతే మహమ్మద్, టిపిసిసి మెంబర్ పుచ్చకాయల వీరభద్రం, జిల్లా కాంగ్రెస్ నాయకులు ఏపూరి మహేందర్, తోటకూరి శివయ్య లతో చెరువు కట్టను పరిశీలించి వెంటనే మరమ్మతులు చేపట్టాలని, అధికారులను ఆదేశించారు. తెలంగాణ రైతాంగాన్ని వ్యవసాయాన్ని అభివృద్ధి దిశగా నడిపించాలని రేవంత్ రెడ్డి ప్రభుత్వం రైతు సంక్షేమ పథకాలతో పాటు సాగునీటి సౌకర్యం కల్పించాలని అనేక అభివృద్ధి పథకాలను ప్రోత్సహిస్తున్నారని, దానిలో భాగంగా పాత లింగాల చెరువు కట్ట శాశ్వత పరిష్కారం కొరకు 8 మీటర్లు వెడల్పు 15 మీటర్లు లోతుతో పూర్తి కాంక్రీట్ నిర్మాణంతో మరమ్మతులు చేపట్టడం జరగనున్నదని, నాలుగైదు రోజుల్లో ఫైళ్ల క్లియరెన్స్ జరుగుతుందని, ఈ సందర్భంగా వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుకుంటున్నానని ఎమ్మెల్యే కోరం కనకయ్య అన్నారు. పాత లింగాల చెరువు కట్టకు శాశ్వత మరమ్మతులు చేపడుతున్నందుకు రైతులు హర్షం ప్రకటించి ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్యకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సై శ్రీకాంత్,డి ఈ భానుమూర్తి, ఏ ఈ శ్యాం కుమార్, సర్పంచ్ ఇట్ట శ్రీను, కిన్నెర సుజాత యడ్లపల్లి బాబు, పండగ కోటి బుచ్చయ్య, జూపూడి గోపాలరావు బైరెడ్డి యుగంధర్ రెడ్డి, లక్ష్మయ్య రమేష్ శ్రీను, రాయల లక్ష్మయ్య రాయల పెద్ద వెంకన్న, గింజల నర్సిరెడ్డి, జగన్నాథ రెడ్డి, భావ్ సింగ్, మరియు రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించాలి

**- ఖమ్మం జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్**





**ఖమ్మం, నేటి శుభోదయ :**
అర్హులైన ప్రతిఒక్కరికి ఓటు హక్కు కల్పించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ అన్నారు. బుధవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో రాజకీయ పార్టీల ప్రతినిధులతో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ పై సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, క్షేత్ర స్థాయిలో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమం ఈ నెల 25 నుండి ప్రారంభం కానుందని తెలిపారు. రాజకీయ పార్టీలు ప్రతి పోలింగ్ కేంద్రానికి బూత్ స్థాయి ఏజెంట్ ల నియామకం చేయాలని, ఇంకనూ నియామకం చేయని రాజకీయ పార్టీలు వెంటనే ప్రక్రియ పూర్తి చేసి, జాబితా సమర్పించాలని అన్నారు. బూత్ స్థాయి అధికారులతో, బూత్ స్థాయి ఏజెంట్ లు ఇంటింటి ఎన్యుమరేషన్ లో పాల్గొనాలన్నారు. ఇంకనూ మ్యాపింగ్ కాని వారి నుండి 11 రకాల ధృవీకరణలో ఏది ఉన్న సేకరించి బూత్ స్థాయి అధికారికి అందజేయాలన్నారు. 1987 కంటే ముందు పుట్టిన వారు స్వంతంగా, 1987 నుండి 2004 మధ్యలో పుట్టిన వారు స్వంతం తో పాటు తల్లిదండ్రుల్లో ఒకరి, 2004 తర్వాత పుట్టిన వారు స్వంతంతో పాటు తల్లిదండ్రులు, తల్లిదండ్రులు లేకపోతే తాత, నానమ్మ ల దృవీకరణలు ఆధార్ తో పాటు సమర్పించాల్సి ఉంటుందన్నారు. బూత్ స్థాయి అధికారులు, బూత్ స్థాయి ఏజెంట్ లు జూన్ 25 నుండి ఇంటింటికి తిరిగి ఎన్యుమరేషన్ ఫారాలు రెండు కాపీలు నింపి, ఒకటి ఓటరుకు, ఒకటి బూత్ స్థాయి అధికారుల వద్ద ఉంచుకోవాలన్నారు. మ్యాపింగ్ అయిన వారు ఎటువంటి డాక్యుమెంట్స్ సమర్పించాల్సిన అవసరం లేదని, మ్యాపింగ్ కానివారు 11 రకాల ధృవీకరణలలో ఏదో ఒకటి సమర్పించాలని కలెక్టర్ తెలిపారు. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ లో ప్రజలు భాగస్వామ్యం అవ్వాలని, ఇందుకై విస్తృత ప్రచారం కల్పించాలని కలెక్టర్ అన్నారు. ఈ సమావేశంలో ఖమ్మం మునిసిపల్ కార్పొరేషన్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, ట్రైనీ కలెక్టర్ పారస్ కుమార్, ఖమ్మం ఆర్డీవో శ్రీనివాస్, ఎస్డీసి సదానందం, కలెక్టరేట్ ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ ఎంఏ. రాజు, డిటి అన్సారీ, బిజెపి పార్టీ ప్రతినిధులు వి. రాజేష్, బి. శ్యామ్ సుందర్, బిఆర్ఎస్ పార్టీ ప్రతినిధులు లింగనబోయిన సతీష్ బాబు, బి. జసవంత్, ఆమ్ ఆద్మీ పార్టీ ప్రతినిధి పి. నరేందర్ రావు, టిడిపి పార్టీ ప్రతినిధి పాలడుగు టిఆర్ కృష్ణ ప్రసాద్, సిపిఐ ఎం పార్టీ ప్రతినిధులు నెల్లూరి వీరబాబు, వై. రవి కుమార్, ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి ఏ. గోపాల్ రావు, బీఎస్పీ పార్టీ ప్రతినిధి చెరుకుపల్లి నాగేశ్వరరావు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పదో తరగతి ప్రతిభావంతులకు నగదు బహుమతి

- మండల స్థాయిలో ప్రథమ స్థానం సాధిస్తే రూ.25,116 లు బహుమతి
- గ్రామ స్థాయిలో ప్రథమ స్థానం సాధిస్తే రూ.10,116 లు బహుమతి
- విద్యే జీవితానికి వెలుగుబాట



**బోనకల్, నేటి శుభోదయ :**
విద్యార్థులు ఉన్నత లక్ష్యాలతో చదువుకుని గ్రామానికి, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని బోనకల్ సర్పంచ్ బానోతు జ్యోతి, ఉపసర్పంచ్ బానోతు కొండ అన్నారు. బోనకల్ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు పుస్తకాల పంపిణీ కార్యక్రమం నిర్వహించి వారు మాట్లాడారు.ఈ సందర్భంగా పదో తరగతిలో ఉత్తీర్ణులై మండల స్థాయిలో మొదటి స్థానం సాధించిన విద్యార్థికి రూ.25,116 నగదు బహుమతి అందజేస్తామని, అలాగే గ్రామస్థాయిలో మొదటి స్థానం సాధిస్తే రూ.10,116 నగదు బహుమతి ప్రకటించారు. విద్యార్థుల్లో పోటీతత్వం పెంపొందించి, ఉన్నత ఫలితాలు సాధించేలా ప్రోత్సహించడమే ఈ నిర్ణయం లక్ష్యమని తెలిపారు.నేటి సమాజంలో విద్య ఎంతో విలువైన ఆస్తి అని, చదువుతోనే జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని పేర్కొన్నారు. పేదరికాన్ని జయించడానికి, మంచి భవిష్యత్తును నిర్మించుకోవడానికి విద్యే ప్రధాన ఆయుధమని అన్నారు. విద్యార్థులు సమయాన్ని సద్వినియోగం చేసుకుని క్రమశిక్షణతో చదివి ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని సూచించారు. తల్లిదండ్రులు కూడా తమ పిల్లల విద్యపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని, పాఠశాలకు క్రమం తప్పకుండా పంపిస్తూ చదువులో ప్రోత్సహించాలని కోరారు. గ్రామం నుంచి మరింత మంది ప్రతిభావంతులు తయారై ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు.పాఠశాలల అభివృద్ధి, విద్యార్థుల ప్రోత్సాహానికి గ్రామ పంచాయతీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు. విద్యార్థుల విజయం గ్రామాభివృద్ధికి పునాది అని పేర్కొంటూ, ప్రతి విద్యార్థి లక్ష్యసాధన దిశగా కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సహకార సంఘం మాజీ అధ్యక్షులు గుండపనేని సుధాకర్ రావు, గ్రామ పంచాయతీ వార్డు సభ్యులు పోటువెంకటేశ్వర్లు, మరిదు శేషు, మరియు ప్రధాన ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## తిర్లాపురం గ్రామంలో ఉచిత కంటి వైద్య శిబిరం విజయవంతం

- ఉచిత కంటి వైద్య శిబిరంలో పాల్గొన్న చింతకాని ఎస్ఐ జి.నరేష్
- వాసన్ ఐ కేర్ కంటి ఆసుపత్రి ఖమ్మం యాజమాన్యం, గ్రామ సర్పంచ్ చాపలమడుగు వీరబాబు ఆధ్వర్యంలో







**ఖమ్మం, చింతకాని, నేటి శుభోదయ :** చింతకాని మండల పరిధిలోని తిర్లాపురం గ్రామంలోని బుధవారం గ్రామ పంచాయతీ కార్యాలయంలోని వాసన్ ఐ కేర్ కంటి ఆసుపత్రి ఖమ్మం వారి ఉచిత కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా చింతకాని ఎస్ఐ జి. నరేష్, తిర్లాపురం గ్రామ సర్పంచ్ చాపలమడుగు వీరబాబు హాజరై రిబ్బన్ కట్ చేసి ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ వీరబాబు మాట్లాడుతూ పేద, మధ్యతరగతి ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించేందుకు ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేయడం అభినందనీయమని తిర్లాపురం గ్రామ సర్పంచ్ చాపలమడుగు వీరబాబు అన్నారు. ఈ సందర్భంగా చింతకాని ఎస్ఐ జి నరేష్ మాట్లాడుతూ ఈ శిబిరాల ద్వారా ప్రజలకు ఆరోగ్య పరీక్షలు, వైద్యుల సలహాలు, అవసరమైన మందులు ఉచితంగా అందడం వల్ల ఆరోగ్య సమస్యలను ముందుగానే గుర్తించి నివారించుకునే అవకాశం కలుగుతుందని తెలిపారు. ప్రజల ఆరోగ్య పరిరక్షణకు ఇటువంటి కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయని, భవిష్యత్తులో కూడా మరిన్ని వైద్య శిబిరాలు నిర్వహించాలని సూచించారు. కంటి సంబంధిత సమస్యలతో బాధపడుతున్న ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. సమాజ సేవా దృక్పథంతో ఈ క్యాంప్ ఏర్పాటు చేసిన తిర్లాపురం సర్పంచ్ చాపలమడుగు వీరబాబు ప్రత్యేకంగా అభినందించారు. వాసన్ ఐ కేర్ కంటి ఆసుపత్రి ఖమ్మం క్యాంప్ నిర్వాహకులు పి.వెంకటేష్ మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యం కోసం నిర్వహిస్తున్న ఉచిత వైద్య శిబిరాలు సమాజ అభివృద్ధికి ఎంతో దోహద పడతాయన్నారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో కంటి వ్యాధుల నివారణకు, ముందస్తు గుర్తింపునకు ఇటువంటి శిబిరాలు ఎంతో ఉపయోగకరమని తెలిపారు. ఈ ఉచిత వైద్య శిబిరాల్లో తిర్లాపురం గ్రామస్తులు 165 మంది పరీక్షలు చేయించుకున్నారు వారిలో 13 మంది డాక్టర్ గారు సలహాలు ఇవ్వడం జరిగింది. 34 మందికి ముందుచూపు తగ్గింది వారికి కళ్ళజోడు అవసరాన్ని డాక్టర్ కి తెలియజేశారు. 18 మందికి మెడిసిన్ ద్వారా నియంత్రించుకోవచ్చని తెలియపరిచారు. మా క్యాంపు ఇంతగా సక్సెస్ గా పూర్తి సహకారాలు అందించిన గ్రామ సర్పంచ్ చాపలమడుగు వీరబాబు కి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియపరిచారు. ఈ సందర్భంగా అంగన్వాడీ టీచర్ నాగ సీతారత్నం మాట్లాడుతూ ఇటువంటి సేవా కార్యక్రమాలకు మా సర్పంచ్ ప్రత్యేక శ్రద్ధ చూపిస్తున్నారని, ఇటువంటి కార్యక్రమాలు ప్రజలందరూ వినియోగించుకోవాలని కోరారు. ఇటువంటి ఉచిత కంటి వైద్య శిబిరాలు ప్రతి మూడు నెలలకు ఒకసారి గ్రామంలో నిర్వహించినందుకు మా గ్రామ సర్పంచ్ చాపలు మడుగు వీరబాబు కి హృదయపూర్వక అభినందనలు తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో చింతకాని ఎస్ఐ జి.నరేష్, తిర్లాపురం గ్రామ సర్పంచ్ చాపలమడుగు వీరబాబు, గ్రామ సెక్రెటరీ ఉమారాణి, వార్డ్ సభ్యులు చాపలమడుగు మధు, అయితం విజయ, ఆశ వర్కర్ చాపలమడుగు రాణి, అంగన్వాడి టీచర్ నాగ సీతారత్నం, గ్రామ దీపిక బెజవాడ సావిత్రి, గోగుల నరసింహారావు, బండి సైదులు, రేషన్ డీలర్ బండి యాకోబు, గోదాప్రసాద్, సువర్ణ కంటి నాగేశ్వరావు, గోదా వెంకన్న, మరీదు మధు, మరీదుశీను, మరీదు రామ్ లక్ష్మణ్, ఐతం రమేష్ , గోదరాధమ్మ, సుష్మ, శైలజ, శిరీష, గోదా రామారావు, బల్లి చిన్న వీరయ్య, వాసన్ ఐ కేర్ కంటి ఆసుపత్రి ఖమ్మం నిర్వాకులు వెంకటేష్, రామకృష్ణ ఈశ్వర్, గ్రామ పెద్దలు, యువతి యువకులు, గ్రామ ప్రజలు గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులతో కళకళలాడుతున్న త్రివేణి విద్యాలయ ప్రాంగణాలు



**ఖమ్మం, నేటి శుభోదయ :** త్రివేణి ఉన్నత పాఠశాల లో బుధవారం విశేష తిది కావటం వల్ల పాత కొత్త విద్యార్థులందరూ కూడా తిరిగి పాఠశాలకు రావడం వలన పాఠశాలలో సందడి వాతావరణం నెలకొన్నది. ఈ సందర్భంగా పాఠశాలలో పిల్లలతో ప్రత్యేక పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖద్వారాన్ని బెలూన్లతో అలంకరించి ప్రతి విద్యార్థిని విద్యార్థులను మన సంస్కృతి సాంప్రదాయాలు ఉట్టిపడేవిధంగా పాఠశాల ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు అక్షింతలతో ఆశీర్వదిస్తూ ఆహ్వానం పలికారు.ఈ సంవత్సరం చదువుతోపాటు ఆటపాటలలో కూడా ముందుండేలాగా ఈ సంవత్సరం కరికులం రూపొందించామని పాఠశాల ప్రిన్సిపాల్ రాజేంద్రప్రసాద్ తెలియజేశారు. పాఠశాలలో ఏర్పాటుచేసిన సెల్ఫీ పాయింట్లు పిల్లలను వారి తల్లిదండ్రులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ప్రీ ప్రైమరీ పిల్లలకి ప్రత్యేక క్లాస్ రూమ్ లని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిఆర్ఓ కాట్రగడ్డ మురళీకృష్ణ, వైస్ ప్రిన్సిపాల్ స్వప్న, ముస్తఫా, క్యాంపస్ ఇంచార్జ్ విక్టర్ చార్లెస్, ట్రాన్స్పోర్ట్ ఇంచార్జ్ సందీప్, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## కొండూరు హైస్కూల్లో పాఠ్యపుస్తకాల పంపిణీ



**నిజామాబాద్ రూరల్, సిరికొండ నేటి శుభోదయ :** నూతన విద్యా సంవత్సరాన్ని పురస్కరించుకుని సిరికొండ మండలం కొండూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు పాఠ్యపుస్తకాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమం గ్రామ సర్పంచ్ లతా భాస్కర్ గారి ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. విద్యార్థులందరూ క్రమశిక్షణతో, కష్టపడి చదివి ఉన్నత లక్ష్యాలను సాధించాలని ఆకాంక్షించారు. ప్రభుత్వం అందిస్తున్న ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పరిశుభ్రతే ప్రగతికి పునాది

### - బోనకల్ గ్రామ సర్పంచ్ జ్యోతి, ఉపసర్పంచ్ బానోత్ కొండ

**బోనకల్, నేటి శుభోదయ, జూన్ 17 :**

రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల ప్రగతి కార్యాచరణలో భాగంగా గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు గ్రామ పంచాయతీ యుద్ధప్రాతిపదికన చర్యలు చేపడుతోందని బోనకల్ సర్పంచ్ జ్యోతి, ఉప సర్పంచ్ బానోతు కొండ తెలిపారు. రానున్న వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని గ్రామంలో పరిశుభ్రత, ఆరోగ్య పరిరక్షణ, ప్రజా బాధ్యతలపై కొండ కీలక సూచనలు చేశారు.గ్రామంలో అంటువ్యాధులు ప్రబలకుండా ప్రతి కుటుంబం పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. ముఖ్యంగా కాలువల్లో చెత్తాచెదారం, వ్యర్థ పదార్థాలు వేయకుండా ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. కాలువల్లో చెత్త పేరుకుపోవడం వల్ల మురుగునీటి ప్రవాహానికి ఆటంకం ఏర్పడి, నీరు రోడ్లపైకి చేరి దోమలు, వ్యాధులు వ్యాప్తి చెందే ప్రమాదం ఉందన్నారు.నిబంధనలను ఉల్లంఘించి బహిరంగ ప్రదేశాల్లో లేదా కాలువల్లో చెత్త వేస్తే గ్రామ పంచాయతీ చట్టాల ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు జరిమానాలు విధిస్తామని హెచ్చరించారు. పరిశుభ్రమైన గ్రామ నిర్మాణం ప్రతి పౌరుడి బాధ్యత అని పేర్కొన్నారు.అదేవిధంగా ప్రభుత్వం ప్రజల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన సామూహిక మరుగుదొడ్లను ప్రతి ఒక్కరూ వినియోగించాలని కోరారు. బహిరంగ మలమూత్ర విసర్జన పూర్తిగా మానుకోవాలని, గ్రామాన్ని బహిరంగ మల విసర్జన రహిత గ్రామంగా నిలబెట్టడంలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఆరోగ్యకరమైన జీవన విధానానికి పరిశుభ్రతే ప్రధాన ఆధారం అని ఆయన పేర్కొన్నారు.గ్రామ పరిధిలోని వ్యాపారులు తమ వ్యాపార అనుమతి పత్రాలను వెంటనే గ్రామ పంచాయతీ కార్యాలయంలో పునరుద్ధరించుకోవాలని సూచించారు. అనుమతులు లేకుండా వ్యాపార కార్యకలాపాలు నిర్వహించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. గ్రామంలో అన్ని వ్యాపార సంస్థలు నిబంధనలకు లోబడి పనిచేయాలని కోరారు.గ్రామాభివృద్ధి అనేది కేవలం అధికారుల బాధ్యత కాదని, ప్రజల భాగస్వామ్యంతోనే సాధ్యమవుతుందని బానోతు కొండ అన్నారు. ప్రతి కుటుంబం సామాజిక బాధ్యతతో ముందుకు వచ్చి గ్రామ పంచాయతీకి సహకరిస్తే పరిశుభ్రమైన, ఆరోగ్యవంతమైన, ఆదర్శవంతమైన గ్రామంగా బోనకల్ నిలుస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. “ ప రిశుభ్రమైన గ్రామం – ఆరోగ్యవంతమైన సమాజం” అనే లక్ష్యంతో ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యత నిర్వర్తించాలని వారు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో... మండల ఇరిగేషన్ అధికారి కొండలరావు, పంచాయతీ కార్యదర్శి కోలా రాజేశ్వరి, మండల అధికారులు, సహకార సంఘం మాజీ అధ్యక్షులు గుండపనేని సుధాకర్ రావు, గ్రామ పెద్దలు తెల్లాకుల శ్రీనివాసరావు, బిళ్ళ విశ్వనాథం, మండల పరిషత్ మాజీ ఉప అధ్యక్షులు గుగులోతు రమేష్, టేకులపల్లి సాంబయ్య, గ్రామపంచాయతీ పాలకవర్గం యార్లగడ్డ కుమారి, మరిదు శేషు, అంతోటి శ్రీను, పోటు వెంకటేశ్వర్లు, అంతోటి సునీత, షేక్ మేర సాహెబ్, జరుపల లావణ్య, తాలూరి జ్యోతి, ఉప్పర శ్రీను, షేక్ నౌషిన్, మరియు బదావత్ హుస్సేన్ నిమ్మల రాజశేఖర్, కలవల బాబు, సెల్ పాయింట్ సాయి కృష్ణ, వేమా లలిత, టైగర్ విజయ్, జిడుగు వెంకటేశ్వర్లు, బోడ అంజి, యోగి శ్రీనివాస్, జర్పుల శివకృష్ణ, జూపల్లి వెంకటేశ్వర్లు, ధారావతు సాధు, మరియు వ్యాపారస్తు స్థానిక ప్రజలు గ్రామ పెద్దలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.






## మహిళా కాంగ్రెస్ ఆధ్వర్యంలో జరిగే నారీ భేటీని జయప్రదం చేయండి

### - జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్



**ఖమ్మం, నేటి శుభోదయ :** ఈనెల 21 న ఖమ్మం లో జరిగే నారీ భేటిని జయప్రదం చేయాలని కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు నేతి సత్యనారాయణ గౌడ్ పేర్కొన్నారు. బుధవారం జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య, మహిళా కాంగ్రెస్ నాయకులతో కలిసి జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవన్ లో మహిళా కాంగ్రెస్ నారీ భేటీ పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 21 న మధ్యాహ్నం 02.00 గంటలకు ఖమ్మం నగరంలో గల సప్తపది ఫంక్షన్ హాల్ నందు జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య అధ్యక్షతన నారీ భేటీ సమావేశం కలదు.ఈ సమావేశానికి ముఖ్య అతిథిలుగా రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు, రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మరియు పార్లమెంట్ సభ్యులు శాసనసభ సభ్యులు పాల్గొంటారు అని తెలిపారు. జిల్లాలోని మహిళా కాంగ్రెస్ నాయకులు,కాంగ్రెస్ పార్టీ మహిళా ప్రజాప్రతినిధులు, గ్రామ స్థాయి నుండి జిల్లా స్థాయిలో ఉన్న మహిళలు అందరూ అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని నూతి సత్యనారాయణ గౌడ్, జిల్లా మహిళా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య తెలిపారు. ఈకార్యక్రమంలో వీరితో పాటు జిల్లా కాంగ్రెస్ కమిటీ సభ్యులు దామా స్వరూప, మహిళా కాంగ్రెస్ నాయకులు బలుసు లక్ష్మీ,ఊరుకొండ చంద్రిక , రేఖా భార్గవి,గోవిందమ్మ,మంగ, బొడ్డు బొందయ్య, కిలారు అనిల్ కుమార్ , కొట్టే రాజశేఖర్,మద్దినేని రమేష్ తదితర నాయకులు పాల్గొన్నారు.

## కేపిహెచ్బి పోలీసుల చాకచక్యంతో ఏటీఎం మోసగాళ్ల అరెస్టు

**కూకట్పల్లి , జూన్ 17(నేటిశుభోదయ) :** కూకట్పల్లి నియోజకవర్గం,కేపిహెచ్బి పోలీసుల వేగవంతమైన చర్యతో ఏటీఎంలలో వినూత్న పద్ధతిలో మోసాలకు పాల్పడుతున్న ఇద్దరు నిందితులు అరెస్టయ్యారు. కస్టమర్లు నగదు డ్రా చేసుకునే సమయంలో ఏటీఎం నగదు స్లాట్కు ప్లాస్టిక్ షీట్ అమర్చి, డబ్బు బయటకు రాకుండా చేసి అనంతరం ఆ నగదును అపహరిస్తున్నట్లు పోలీసులు గుర్తించారు.పోలీసుల వివరాల ప్రకారం, బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ఘటనకు సంబంధించిన సీసీటీవీ ఫుటేజీలను పరిశీలించడంతో పాటు సాంకేతిక ఆధారాలను సేకరించిన కేపిహెచ్బి క్రైమ్ టీం కేవలం 24 గంటల్లోనే నిందితులను గుర్తించి అదుపులోకి తీసుకుంది.అరెస్టు చేసిన నిందితులను న్యాయస్థానం ముందు హాజరుపరచగా, కోర్టు వారికి జ్యుడీషియల్ రిమాండ్ విధించింది. ఈ సందర్భంగా పోలీసులు ప్రజలను అప్రమత్తంగా ఉండాలని సూచించారు.పోలీసులు తెలిపిన జాగ్రత్తలు:ఏటీఎంలో డబ్బు డెబిట్ అయినప్పటికీ నగదు బయటకు రాకపోతే వెంటనే సంబంధిత బ్యాంకు అధికారులకు సమాచారం ఇవ్వాలి.సమీప పోలీస్ స్టేషన్కు లేదా పోలీస్ హెల్ప్లైన్కు ఫిర్యాదు చేయాలి.ఏటీఎం కేంద్రాల్లో అనుమానాస్పద వ్యక్తులు, వస్తువులు లేదా పరికరాలు కనిపిస్తే వెంటనే పోలీసులకు తెలియజేయాలి.నగదు ఉపసంహరణ సమయంలో ఏటీఎం యంత్రాన్ని జాగ్రత్తగా పరిశీలించి, ఏవైనా అసాధారణ మార్పులు గమనిస్తే అప్రమత్తంగా ఉండాలి.ప్రజల ఆస్తులను రక్షించడంలో భాగంగా కేపిహెచ్బి పోలీసులు చూపిన చాకచక్యాన్ని స్థానికులు అభినందిస్తున్నారు. ఇలాంటి మోసాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పోలీసులు మరోసారి హెచ్చరించారు.



# బీఆర్ఎస్ పార్టీ లో చేరికలు



**మంథని, జూన్ -17,నేటి శుభోదయ :** మంథని నియోజకవర్గం లోని రామగిరి మండలం సుందిల్ల గ్రామానికి చెందిన యువకులు గడ్డం సంతోష్, గడ్డం వెంకటేష్ లు వారితో పాటు పలువురు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. బుధవారం రామగిరి మండలం సుందిల్ల గ్రామంలో మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ సమక్షంలో బిఆర్ఎస్ పార్టీ లో చేరారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ వారికి బిఆర్ఎస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

# జాతీయ లోక్ అదాలత్ ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోండి

## - పోలీస్ కమిషనర్ సునీల్ దత్

**ఖమ్మం, నేటి శుభోదయ :** జూన్ 20 వ తేదీన జరగనున్న జాతీయ లోక్ అదాలత్ ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ విజ్ఞప్తి చేశారు. చిన్న చిన్న కక్షలు పెంచుకుని ఆర్థిక భారంతో పాటు సమయాన్ని వృథా చేసుకోవద్దని సూచించారు. జాతీయ లోక్ అదాలత్ ద్వారా ఇరువైపుల సమ్మతితో సమస్యలను త్వరితగతిన పరిష్కరించుకునే అవకాశం అందుబాటులో ఉందని తెలిపారు. రాజీ చేసుకునే అవకాశమున్న వివిధ రకాల కేసులు క్రిమినల్ కంపౌండబుల్ కేసులు, సివిల్ తగాదాలు, ఆస్తి విభజన కేసులు, వైవాహిక జీవితం అండ్ కుటుంబ సమస్యలకు సంబంధించిన కేసులు, డ్రంకన్ డ్రైవ్, మోటారు వాహన చట్ట ఉల్లంఘనలు, చెక్ బౌన్స్ కేసులు, బ్యాంకు రికవరీ కేసులు, విద్యుత్ చౌర్యం తదితర కేసులు పరిష్కరించుకోవచ్చు అని వివరించారు. న్యాయశాఖ అందిస్తున్న ఈ అవకాశాన్ని కక్షిదారులు వినియోగించుకోవాలని సూచించారు.

# బోర్గం పాంగ్రా పాఠశాలను సందర్శించిన కలెక్టర్



**నిజామాబాద్ రూరల్, నేటి శుభోదయ :** నిజామాబాద్ జిల్లా బోర్గం పాంగ్రా జిల్లా పరిషత్ పాఠశాలను బుధవారం జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి గారు సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ తరగతి గదులను పరిశీలించి, విద్యార్థులతో కాసేపు ముచ్చటించారు.అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ.. విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకొని ఉన్నత లక్ష్యాలను సాధించాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం కల్పిస్తున్న విద్యా సదుపాయాలను విద్యార్థులందరూ సద్వినియోగం చేసుకొని, అన్ని రంగాల్లో రాణించాలని ఆమె ఆకాంక్షించారు.

# మండలం ఆరోగ్యంలో ఆదర్శంగా ఉండేలా కృషి



**నేలకొండపల్లి, నేటి శుభోదయ :** జిల్లాలోనే నేలకొండపల్లి మండలం సంపూర్ణ ఆరోగ్య మండలం గా ఆదర్శంగా నిలిచేలా ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని ఎంపీడీఓ యం.యర్రయ్య సూచించారు. మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం బోదుల బండ, చెరువుమాధారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల స్థాయి మండల టాస్క్ ఫోర్స్ సమావేశం ను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. రానున్న వర్షాకాలంలో వ్యాధులు ప్రబలకుండా తగిన జాగ్రత్తలు ముందస్తుగా తీసుకోవాలని సూచించారు. ముందుగా గుర్తించిన గ్రామాలలో ఆరోగ్య క్యాంపులు ఏర్పాటు చేయాలని సూచించారు. ఆరోగ్య కార్యక్రమాల పై అవగాహన . కల్పించాలని సూచించారు. ఈ నెల 28 న జరిగే పల్స్ పోలియో కార్యక్రమం ను విజయవంతం చేయాలని సూచించారు. జిల్లాలోనే ' ఆదర్శంగా ఉండేలా అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు. డెంగీ, మలేరియా, ఇతర అంటు వ్యాధులను తరిమికొట్టాలని సూచించారు. దోమ పుట్టకుండా, కుట్టకుండా, మురుగు కాల్వలలో ఆయిల్ బాల్స్ వేయించాలని సూచించారు. ఈ సమావేశంలో తహశీల్దార్ పి.రాంప్రసాద్, మండల విద్యాశాఖాధికారి బీ.చలపతిరావు. వైద్యాధికారులు డాక్టర్.రచ్చా శ్రావణకుమార్, ఎస్.గీతా, ఐసీడీఎస్ సీడీపీవో కవిత, సూపర్వైజర్ నాగమణి తదితరులు పాల్గొన్నారు.

# భారీ వర్షాల వల్ల ఏ ఒక్కరికి ఇబ్బందులు తలెత్తకుండా పోలీస్ యంత్రాంగం ముందస్తు అప్రమత్తం

- **నకిలీ విత్తనాలు అంటగట్టి రైతులను మోసం చేయాలని చూస్తే ఉపేక్షించేది లేదు**
- **వీడియో కాన్ఫిరెన్స్ లో పోలీస్ కమిషనర్ సునీల్ దత్**



**ఖమ్మం, నేటి శుభోదయ :** జిల్లాలో రానున్న రోజుల్లో భారీ వర్షాల వల్ల ఏ ఒక్కరికి ఇబ్బందులు తలెత్తకుండా పోలీస్ యంత్రాంగం ముందస్తు అప్రమత్తంగా ఉండాలని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ పోలీస్ అధికారులకు ఆదేశించారు. రానున్న వర్షాలు, నకిలీ విత్తనాల విక్రయాలపై తీసుకోవాల్సిన ముందస్తు చర్యలపై జిల్లా పోలీస్ అధికారులతో నిర్వహించిన వీడియో కాన్ఫిరెన్స్ లో పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ...గత అనుభవాలను దృష్టిలో పెట్టుకొని గతంలో పడిన భారీ వర్షాలతో చెరువులు, కుంటల వద్ద నీటి ఉధృతి ప్రవహించడం ద్వారా దెబ్బ తిన్న వంతెనలు, చప్టలను సందర్శించడం, వరద ప్రభావం ఎంతవరకు వచ్చిందో పరిశీలించి స్థానిక ప్రజలతో మాట్లాడి ప్రమాదాల భారీన పడకుండా చర్యలు తీసుకోవాలన్నారు.ముంపు ప్రాంతాలు, లోతట్టు ప్రాంతాల ప్రజలకు తక్షణ సహాయం అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు.అదేవిధంగా వర్షాల వల్ల ఎక్కడా ట్రాఫిక్ జామ్ కాకుండా, నీరు నిల్వ ఉండకుండా మున్సిపల్, ఇతర విభాగాలతో సమన్వయం చేసుకుంటూ రోడ్లను క్లియర్ చేయాలని స్పష్టం చేశారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు రైతులకు నాణ్యమైన విత్తనాలు అందేలా పకడ్బంది చర్యలు తీసుకోవాలని, ఎవరైనా ప్రముఖ బ్రాండెడ్ కంపెనీల విత్తనాల పేరుతో నాసి రకం, నకిలీ విత్తనాలు అంటగట్టి రైతులను మోసం చేయాలని చూస్తే ఉపేక్షించేది లేదని అన్నారు. ముఖ్యంగారైతులు సైతం విత్తనాలు కొనుగోలు సమయంలో అప్రమత్తత పాటించాలన్నారు. తక్కువ ధరలకు తెలియని వ్యక్తుల నుండి కొనుగోలు చేసి మోసపోవద్దని అన్నారు. కొంతమంది దళారులు ముఠాలుగా ఏర్పడి, తక్కువ డబ్బుకు విత్తనాలు ఇస్తామని ఆశ చూపి రైతులను మోసం చేస్తారని, ఇటువంటి వారిపై గ్రామాల్లో సైతం నిఘా పెట్టామని తెలిపారు. నకిలీ విత్తనాలు అమ్మినట్లు తెలిస్తే వెంటనే మండల వ్యవసాయ శాఖ అధికారికి గాని స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. మార్కెట్ లో నకిలీ విత్తనాల విక్రయం జరుగకుండా టాస్క్ ఫోర్స్ బృందాల నిరంతరం పర్యవేక్షణ వుంటుందని తెలిపారు.

# విద్యా, గృహ రుణాలకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలి..

- **జిల్లా వార్షిక రుణ ప్రణాళిక ఖరారు.**
- **జిల్లా అదనపు కలెక్టర్ జితేందర్ రెడ్డి.**



**నేటి శుభోదయ-హైదరాబాద్ :** జిల్లాలో విద్యా గృహ రుణాలకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని అదనపు కలెక్టర్ జితేందర్ రెడ్డి బ్యాంక్ అధికారులకు సూచించారు.బుధవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో నిర్వహించిన డిసిసి, డి ఎల్ ఆర్ సి సమావేశానికి ఎల్ డి ఎం నరసింహ మూర్తి తో కలసి ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా వార్షిక ఋణ ప్రణాళిక 2026-27 ను అదనపు కలెక్టర్ జితేందర్ రెడ్డి సంబంధిత అధికారులతో కలిసి విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాబార్డ్ బ్యాంకు నిర్దేశించిన రుణ లక్షాలకు అనుగుణంగా, లీడ్ బ్యాంకు ఆఫీస్ జిల్లాలోని బ్యాంకులకి వివిధ రంగాలకు కేటాయించిన వార్షిక రుణ లక్ష్యాలు రూ: 4,81,936.64 కోట్లు . అందులో ప్రాధాన్యత రంగాలకు లక్ష్యాలు రూ:1,41,208.93 కోట్లు కేటాయించటం జరిగిందని అన్నారు. గత ఏడాది (2025-26) బ్యాంకులు అందించిన రుణాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలోని బ్యాంకులు గత ఏడాది నిర్దేశించిన లక్ష్యాలను చేరుకున్నందుకు బ్యాంకులను ఈ సందర్భంగా అభినందించారు. ఈ కార్యక్రమం లో డీజీఎం ఆర్.బి.ఐ దేవ్ ప్రియ, ఏజీఎం ఆర్బిఐ హేమలత, నాబార్డ్ డీడీఎం హర్ష రఘురాం, ఎల్ డి యం - నరసింహ మూర్తి, వివిధ వాణిజ్య, సహకార , RRB బ్యాంకుల కంట్రోలర్స్, ఇతర సీనియర్ జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ముగ్గురు మంత్రులు ఉన్న ఖమ్మం జిల్లాలో ఇలానా...?

- **గతి తప్పుతున్న ఖమ్మం పెద్దాసుపత్రి నిర్వహణ**
- **కలెక్టర్ ఆదేశాలను సైతం బేఖాతర్ ...!**







**ఖమ్మం, నేటి శుభోదయ :** ముగ్గురు మంత్రులు ఉన్న ఖమ్మం జిల్లాలో గల ఖమ్మం కేంద్రంలో ఉన్న ప్రభుత్వ పెద్ద ఆసుపత్రి నిర్వహణ విషయంలో గతి తప్పుతున్న విధానం చూస్తే ముచ్చట వేస్తోంది. ప్రధానంగా అక్కడ పని చేసే వైద్యులు, సిబ్బంది తీరు పై అడుగు అడుగున ఆరోపణలు సర్వత వినిపిస్తున్నాయి. కనీసం రోగుల పట్ల మానవతా దృక్పథంతో చూడరా అంటూ అనేక మంది రోగులు, వారి బంధువులు పెదవి విరుస్తున్నారు. మరోవైపు జిల్లా కలెక్టర్ ఆదేశాలను సైతం బేఖాతర్ చేస్తున్నారు అనే అభివాదం కలుగుతుంది. వివరాల్లోకి వెళితే... పేరుకే పెద్దాసుపత్రి, సమస్యలు ఫుల్, సదుపాయాలు నిల్ అనే అనుమానం కలగమానదు. తిరగని ఫ్యాన్లు, తాగునీటి కోసం రోగులు పడుతున్న అవస్థలు అంతా ఇంతా కాదు మరి. ఇబ్బందులు పడుతున్న రోగులు, బంధువులు పట్టించుకొని సంబంధిత అధికారులపై చర్యలు శూన్యం అని చెప్పక తప్పదు. జిల్లాలోని ప్రధాన ఆస్పత్రిగా పేరుగాంచిన ఖమ్మం ప్రధాన ఆస్పత్రిలో కనీస సదుపాయాల లేమి రోగులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తోంది. వార్డుల్లో ఫ్యాన్లు పనిచేయక పోవడంతో రోగులు, వారి సహాయకులు ఉక్కపోతతో అవస్థలు పడుతున్నారు. మరోవైపు తాగునీటి సరఫరా కూడా సక్రమంగా లేకపోవడంతో రోగులు బయట నుంచి నీరు కొనుగోలు చేయాల్సిన పరిస్థితి నెలకొంది. రోజూ వందలాది మంది రోగులు వైద్యసేవల కోసం అనేక దూర ప్రాంతాల నుంచి రావడం చోటు చేసుకుంది. ఇంతా మంది రోగులు ఆస్పతికి వస్తుండగా, వారికి అవసరమైన ప్రాథమిక సదుపాయాలు కూడా అందుబాటులో లేకపోవడంపై ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఆస్పత్రి నిర్వహణ, సంబంధిత అధికారులు వెంటనే స్పందించి ఫ్యాన్ల మరమ్మత్తులు చేపట్టడంతో పాటు తాగునీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరించాలని రోగులు, ప్రజాసంఘాల ప్రతినిధులు డిమాండ్ చేస్తున్నారు. లేని పక్షంలో స్వయంగా తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి కి సైతం ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు.

Printed , Published and owned by Dr.B.ANIL KUMAR ,@ 407 tharnaka, Hyderabad, Telangana state.Published at DAIWIK PUBLICATIONS Pvt.Ltd.printed at SNEHITHA PRINTERS H.NO : 2-6 , warangal dist.telangana state , Editor Dr.B.ANILKUMAR ,RNI TELTEL/2021/81079,cell : 7702866885 , vijethatelugudaily@gmail.com.

## చైతన్యవంతమైన ఖమ్మం ప్రజలు కేటీఆర్ అబద్ధపు మాటలు నమ్మే పరిస్థితిలో లేరు - కొప్పుల అశోక్

**తిరుమలాయపాలెం జూన్ 17 నేటి శుభోదయ :**

పాలేరు అభివృద్ధి ప్రదాత పేదల పెన్నిధి పేద ప్రజల కష్టం తన సొంత కష్టంలా భావించే మా నాయకుడు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పై అసత్య ప్రచారాలు అబద్ధపు మాటలు విషపూరిత మైన మాయ మాటలు మాట్లాడడం కేటీఆర్ నీ కు సరి కాదని మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొప్పుల అశోక్ ఒక ప్రకటనలో ఖండించారు. అశోక్ మాట్లాడుతూ మా పాలేరు ప్రజలు మీ మాయ మాటలు నమ్మే స్థితిలో లేరు పాలేరు నియోజకవర్గ అభివృద్ధి కోసం గత రెండున్నర సంవత్సరముల నుండి మా నాయకుడు రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ సమాచార శాఖ మాత్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి చేస్తున్న అభివృద్ధి జీర్ణించుకోలేక మీరు మాట్లాడుతున్నారు గత



పది సంవత్సరాల మీ ప్రభుత్వంలో పాలేరు అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్నది దమ్ముంటే పాలేరు నియోజకవర్గంలో అన్ని గ్రామాలను సందర్శించు మాట్లాడు నీ డ్రామాలు మా నియోజకవర్గంలో చెల్లవు ఖబర్దార్ ఖబడ్దార్ కేటీఆర్ నీవు మాట్లాడే ముందు గురివింద సామెతను గుర్తు తెచ్చుకో కళ్ళు లేని గుడ్డివాడిగా మాట్లాడకు అభివృద్ధిని చూసి మాట్లాడు జాగ్రత్త కేటీఆర్ అని కొప్పుల అశోక్ హెచ్చరించారు.

## ఎంఎంసీ ముంపు ముప్పున్న ప్రాంతాల్లో ఉన్నతాధికారుల పర్యటన..

- ప్రభుత్వ సలహాదారు సుదర్శన్‌రెడ్డి నేతృత్వంలో పరిశీలన..

**నేటి శుభోదయ-హైదరాబాద్ :**
మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్( ఎంఎంసీ) పరిధిలోని ముంపు ముప్పున్న ప్రాంతాల్లో ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి నేతృత్వంలో ఉన్నతాధికారుల బృందం పర్యటించింది. డీజీపీ సీవీ ఆనంద్ , హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్, జలమండలి ఎండీ శ్రీ అశోక్‌రెడ్డి, ఎంఎంసీ కమిషనర్ వినయ్ కృష్ణారెడ్డి, మల్కాజిగిరి పోలీస్ కమిషనర్ సుమతి, హైడ్రా అదనపు డైరెక్టర్ వర్ల పాపయ్యతో పాటు.. హైడ్రా, మున్సిపల్, ఇరిగేషన్, పోలీసు శాఖలకు చెందిన అధికారులు ఈ పర్యటనలో ఉన్నారు. వరద ముప్పునకు గల కారణాలను పరిశీలించారు. అక్కడికక్కడే పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలను చర్చించారు. గత వర్షాకాలంలో వరద ముంచెత్తిన ప్రాంతాలలో నేడున్న పరిస్థితులను గమనించారు. ఇంకా అక్కడ ఏం చర్యలు తీసుకోవాలో అధ్యయనం చేశారు. ముందుగా ప్రకాష్‌నగర్ మెట్రో స్టేషన్ వద్ద ప్రధాన రహదారితో పాటు.. చికోటీ గార్డెన్స్‌లో వరద ముంచెత్తే పరిస్థితులను పరిశీలించారు. గతంలో ఏమాత్రం వర్షం పడినా ప్రకాష్‌నగర్ మెట్రో స్టేషన్ పరిసరాలు జలమయమయ్యేవని.. గతేడాది పెద్దమొత్తంలో హైడ్రా అక్కడి భూగర్భ డ్రైనేజీలో పూడికను తొలగించడంతో పరిస్థితులు చాలా మెరుగయ్యావని హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ వివరించారు. బేగంపేట విమానాశ్రయం నుంచి పెద్దమొత్తంలో వచ్చే వరదను కట్టడి చేయడానికి అక్కడ 40 లక్షల లీటర్ల సామర్థ్యం ఉన్న చెరువును నిర్మించడంతో కూడా మంచి ఫలితాలొచ్చాయన్నారు. హుస్సేన్‌సాగర్‌లో నీటి మట్టాన్ని తగ్గిస్తే చాలా వరకు ఇక్కడ సమస్య పరిష్కారమౌతుందని పేర్కొన్నారు.





**ఉప్పల్, ఎల్‌బీనగర్ ప్రాంతాల సందర్శన..**
ఉప్పల్ క్రాస్‌రోడ్స్‌లోని 5 లక్షల లీటర్ల సామర్థ్యమున్న సంపును సుదర్శన్ రెడ్డి నేతృత్వంలోని ఉన్నతాధికారుల బృందం పరిశీలించింది. ప్రాథమికంగా చౌరస్తాలో వరద నీరు రహదారులను ముంచెత్తకుండా ఇది చాలా వరకు ఉపయోగపడిందని జల మండలి అధికారులు తెలిపారు. ఉప్పల్ నల్లచెరువు పునరుద్ధరణతో చాలా వరకు ఆ ప్రాంతాల్లో వరద ముప్పు తప్పిందని అధికారులు పేర్కొన్నారు. ఆ తర్వాత ఎల్‌బీనగర్ క్రాస్‌రోడ్స్‌లోని బస్సు స్టాపు వద్ద బైరాముల్‌గూడ చెరువుకు వెళ్లే వరద కాలువల పరిస్థితిని పరిశీలించారు. చంద్రపురి కాలనీ - గుంటి జంగయ్య కాలనీలను కలుపుతూ ప్రధాన రోడ్డులో నిర్మించ తలపెట్టిన 900 ఎంఎం వరద కాలువతో ఈ సమస్య పరిష్కరించవచ్చునని అభిప్రాయపడ్డారు. ఈ పనులు త్వరగా జరిగేలా చూడాలని సుదర్శన్‌రెడ్డి సూచించారు. వనస్థలిపురంలోని కేఎల్ ఎం షాపింగ్ మాల్‌కు ఎదురుగా జాతీయ రహదారి నిర్మాణం చేపట్టిన వారు ఏర్పాటు చేసిన కాలువలతో వరద కాలువల అనుసంధానమైన తీరును పరిశీలించారు. విజయవాడ హైవేకు అడ్డంగా టన్నెల్ మాదిరి తవ్వకాలు చేపట్టి గతేడాది ఏర్పాటు చేసిన పైపు లైన్లను తనిఖీ చేశారు. ఎఫ్‌సీఐ కాలనీ, ప్రశాంత్‌నగర్, అభ్యుదయ నగర్, చింతలకుంట విలేజ్‌ల నుంచి పెద్దమొత్తంలో వచ్చిన వరద జాతీయ రహదారి దాటి మన్సూరాబాద్ పెద్ద చెరువుకు చేరేలా 1000 ఎంఎం పైపులైను మరొకటి నిర్మించి అనుసంధానించాల్సినవసరం ఉందని అధికారులు పేర్కొన్నారు. గతేడాది సమస్య తీవ్రంగా ఉండేదని.. ఇప్పటికే 1.10 మీటర్ల పైపు లైను వేయడంతో చాలావరకు తగ్గిందని.. అదనంగా మరో లైను వస్తే పూర్తిగా సమస్య పరిష్కారమౌతుందన్నారు.

## మాంట్ ఫోర్ట్ పూర్వ విద్యార్థుల సంఘం సభ్యులు మృతి

### - నివాళులు అర్పించిన సంఘం అధ్యక్షులు గుండాల కృష్ణ

**ఖమ్మం, నేటి శుభోదయ :**

నగరంలోని మాంట్ ఫోర్ట్ పాఠశాల పూర్వ విద్యార్థుల సం ఘం సభ్యులు బాలశౌరి హఠాత్తుగా గుండె పోటుతో మరణించారు. విషయం తెలుసుకున్న సంఘం జిల్లా అధ్యక్షులు,ఎస్.బి. ఐ.టి., ఆర్జే సి విద్యా సంస్థల అధినేత గుండాల కృష్ణ భౌతకకాయాన్ని సందర్శించి నివాళులర్పించారు. అ న oత ర o ఆయన మాట్లాడుతూ మంచి మిత్రుడిని ల్పోయానన్నారు.1982 10వతరగతి బ్యాచ్ కి చెందిన బాలశౌరి అందరి తలల్లో నాలుకలా మేదిలేవాడని కొనియాడారు. ఏదైనా కార్యక్రమం జరిగితే తన భుజాలపై వేసుకుని దాని విజయవంతానికి కృషి చేసేవాడని తెలిపారు.అటువంటి బాలశౌరి మరణం సంఘానికి తీరనీ లోటని అన్నారు.ఈ సందర్భంగా ఆయన చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు.





## నిర్దేశిత సమయంలో టిజి ఐపాస్ దరఖాస్తుల పరిష్కార ప్రక్రియ పూర్తి చేయాలి

### - ఖమ్మం జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్

**ఖమ్మం, నేటి శుభోదయ :** జిల్లాలో పరిశ్రమలు స్థాపించి యువతకు ఉపాధి కల్పించేందుకు టీజి-ఐపాస్ క్రింద వచ్చిన దరఖాస్తులను నిర్దేశిత సమయంలో పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ సంబంధిత అధికారులను ఆదేశించారు.బుధవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా కలెక్టర్ అధికారులతో టిజి-ఐ-పాస్ కమిటీ సమావేశం నిర్వహించి పరిశ్రమల స్థాపన, టిజి ఐపాస్ అనుమతులు, టి - ప్రైడ్ పై పథకం అమలుపై అధికారులతో సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో టీజి ఐపాస్ విధానం అమలవుతున్న తీరును ఆరా తీశారు. జిల్లాలో పరిశ్రమల అనుమతుల దరఖాస్తులను సకాలంలో జారీ చేయాలని కలెక్టర్ అధికారులకు స్పష్టం చేశారు. జిల్లాలో నూతన పరిశ్రమల స్థాపనకు సంబంధించి వివిధ శాఖల అనుమతులకు వేచియున్న ప్రతిపాదనల సమస్యలపై సమీక్షించారు. పెండింగ్ లో ఉన్న ప్రతిపాదనలు సైతం తక్షణమే సమీక్షించి నిర్ణయం తీసుకోవాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో టీ - ప్రైడ్ పథకం క్రింద నూతనంగా ఏర్పాటు చేసిన 12 ఎస్సీ, 13ఎస్టీ యూనిట్లకు ఒక కోటి 35 లక్షల 31 వేల 146 రూపాయల పెట్టుబడి సబ్సిడీని మంజూరు చేయడం జరిగిందన్నారు. పావలా వడ్డీ క్రింద ఒక ఎస్టీ యూనిట్ కు 46 వేల 374 రూపాయల సబ్సిడీ అందించామన్నారు. పరిశ్రమల శాఖ సంక్షేమ శాఖల సమన్వయంతో పథకాలు అమలు చేయాలని కలెక్టర్ తెలిపారు.ఈ సమావేశంలో జి.ఎం. పరిశ్రమల శాఖ ప్రవీణ్ కుమార్ , లీడ్ బ్యాంకు మేనేజర్ రవి ప్రసాద్, ఆర్డీవో శ్రీనివాస రావు, ఇడి ఎస్సి కార్పొరేషన్ ముజాహిద్, డిడి గిరిజన శాఖ విజయలక్ష్మి , విద్యుత్ శాఖ ఎస్ఇ శ్రీనివాస చారి, జిల్లా ఉపాధి కల్పన అధికారిణి మాధవి, పరిశ్రమల శాఖ ఏడి నకుల్ రెడ్డి, అధికారులు పాల్గొన్నారు.



## భూతల్లి ఫార్మర్ ప్రొడ్యూసర్ కంపెనీ 2వ వార్షిక సర్వసభ్య సమావేశం

### - నూతన డైరెక్టర్ల బృందాన్ని ఎన్నుకున్న సభ్యులు



**కేశంపేట, నేటి శుభోదయ :** కేశంపేట మండల మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో భూతల్లి ఫార్మర్ ప్రొడ్యూసర్ కంపెనీ లిమిటెడ్ 2వ వార్షిక సర్వసభ్య సమావేశం బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశంలో 663 మంది వాటాదారులైన సభ్యులు పాల్గొన్నారు.సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎస్ఇఆర్ పి రాష్ట్రస్థాయి అధికారి, ఫారమ్ డైరెక్టర్ రవీందర్ మాట్లాడుతూ గ్రామాల్లో మహిళా రైతు సంఘాలను మరింత బలోపేతం చేయాలని సూచించారు. చిన్న, సన్నకారు రైతులు సేంద్రియ వ్యవసాయం, విలువ ఆధారిత ఉత్పత్తులు, వ్యాపార కార్యక్రమాలు మరియు మార్కెటింగ్ అవకాశాలను సద్వినియోగం చేసుకుని ఆదాయాన్ని పెంచుకోవాలని మహిళా రైతులకు సూచించారు.భూతల్లి ఫార్మర్ ప్రొడ్యూసర్ కంపెనీ చైర్మన్ కడారి విజయ గత ఆర్థిక సంవత్సరంలో చేపట్టిన కార్యక్రమాల నివేదికను సభ్యులకు వివరించారు. అలాగే రానున్న ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన కార్యాచరణ ప్రణాళికలను చదివి వినిపించారు.ఏపీఎం కవిత మాట్లాడుతూ కొత్త ఎఫ్‌పీవో, ఎఫ్‌పీజీ గ్రూపుల ఏర్పాటు, సభ్యత్వాల పెంపు, వాటాదారుల సంఖ్యను విస్తరించడం ద్వారా సంస్థను మరింత బలోపేతం చేయాలని సూచించారు. ఈ సందర్భంగా కె. విజయను చైర్మన్‌గా, ఎ. లక్ష్మి ని వైస్ చైర్మన్‌గా సభ్యులు ఎన్నుకున్నారు. కార్యక్రమంలో డీపీఎం నర్సింహులు, ఏపీఎం అనిల్‌కుమార్, సీసీలు, మహిళా రైతులు మరియు ఇతర అధికారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆరోహి ఇంటర్నేషనల్ స్కూల్ ను ప్రారంభించిన బిజెపిరాష్ట్ర అధికార ప్రతినిధి రవికుమార్ యాదవ్..



**శేరిలింగంపల్లి నేటి శుభోదయ :** బుధవారం రోజు కొండాపూర్ డివిజన్ ప్రేమ్ నగర్ లో ఆరోహి ఇంటర్నేషనల్ స్కూల్ ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా శేరిలింగంపల్లి కంటెస్టెడ్ ఎమ్మెల్యే రవికుమార్ యాదవ్ చేతుల మీదుగా స్కూల్ ప్రారంభోత్సవం చేయడం జరిగింది.ఈ సందర్భంగా రవి కుమార్ యాదవ్ మాట్లాడుతూ చిన్నపిల్లలకు అందుబాటులో అన్ని సౌకర్యాలతో చక్కటి భవనాన్ని నిర్మించి విద్యార్థులకు తల్లిదండ్రులకు ఫీజుల భారం పడకుండా తక్కువ ఫీజులతో చక్కటి ఇంటర్నేషనల్ స్కూల్ ను ప్రారంభించడం సంతోషంగా ఉంది అన్నారు.స్కూల్ యాజమాన్యం కూడా పిల్లలకు మంచి విద్యను అందిస్తూ తక్కువ ఫీజులు వసూలు చేస్తూ మంచి పేరు ప్రతిష్టలు పొందాలని నిర్వాహకులకు సూచించారు.ఈ కార్యక్రమంలో స్కూల్ యజమాన్యం కు శుభా కాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్కూల్ యాజమాన్యం డా.. దినేష్ భరత్,రేఖ,విజయలక్ష్మి , అమీర్ భాష తదితరులు పాల్గొన్నారు.

## పాల్వంచ మండల సర్ ( స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) ప్రత్యేక సమగ్ర సర్వే సదస్సు

### - పాల్గొన్న డిసిఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల



**పాల్వంచ, నేటి శుభోదయ :** పాల్వంచ మండలంలోని బూత్ లెవల్ ఏజెంట్స్( బిఎల్ఏ) లకు సర్ స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రత్యేక సమగ్ర సర్వే సదస్సు కార్యక్రమంలో పాల్వంచ సొసైటీ అధ్యక్షులు, డిసిఎంఎస్ మాజీ చైర్మన్, రాష్ట్ర మార్క్ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాసరావు పాల్గొన్నారు. పాల్వంచ పాత ఆర్.డి.ఓ. సమావేశ మందిరంలో పాల్వంచ తహసిల్దార్ దారా ప్రసాద్ అధ్యక్షతన జరిగిన సదస్సులో అన్ని పార్టీల బిఎల్ఏ లు, బిఎల్ఓ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటును నమోదు చేయించు కోవాలన్నారు. 2002 సంవత్సరంలో ఎస్. ఐ. ఆర్. ప్రక్రియ జరిగిందని ఆ జాబితా ప్రకారం మ్యాపింగ్ చేపట్టి అనర్హులను తొలగిస్తారన్నారు.ప్రతి బిఎల్ఏ కూడా బిఎల్ఓ లతో పాటు ఇంటింటికి తిరిగి ఓటర్ల జాబితాలో ఎలాంటి తప్పులు జరగకుండా అర్హులైన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించేలా చూడాలని కొత్వాల అన్నారు.ఈ కార్యక్రమంలో అధికారులు, బిఎల్ఓ లు అన్ని పార్టీల బిఎల్ఏ లు, కాంగ్రెస్ నాయకులు ఎర్రంశెట్టి ముత్తయ్య, కొండం వెంకన్న గౌడ్, గంగిరెడ్డి భువన సురేందర్ రెడ్డి, వై వెంకటేశ్వరరావు,(వైవి) బూసి శ్రీను, గంధం నరసింహారావు, ఆదెపు వెంకటరామయ్య, అజ్మీర రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మం లో నిత్యం ట్రాఫిక్ సమస్యే

### - పరిష్కారం చూపని పోలీసు యంత్రాంగం

**ఖమ్మం, నేటి శుభోదయ :** ఖమ్మం నగరంలో నిత్యం రద్దీగా ఉండే ప్రధాన కూడలిలలో ట్రాఫిక్ సమస్యే ప్రధాన కారణం అని చెప్పక తప్పదు. పోలీసుల ఏర్పాటు చేయాలని ప్రజల నుండి అభ్యర్థనలు వెలువెత్తుతున్నాయి. ముఖ్యంగా ఇరుకుగా ఉండే ప్రధాన కూడలునైన కస్బా బజార్, కమాన్ బజార్, జీవి మాల్, పెద్ద రైల్వే గేట్ వద్ద, బైపాస్ రోడ్డు తదితర ప్రాంతాల్లో ప్రత్యేకించి రద్దీగా ఉండే సమయాలలో ట్రాఫిక్ పోలీసుల ఏర్పాటు తప్పనిసరిగా ఉండాలి. వెహికల్ ఇస్తానుసారంగా రావడం వల్ల కొన్ని సమయాలలో ట్రాఫిక్ జామై కదిలే పరిస్థితి లేకుండా ఉంది. కొన్ని భారీ వాహనాలు సైతం ఈ చిన్న సందుల్లో రావటం వల్ల ఇబ్బందికరంగా ఉంది. గతంలో వన్వే పెట్టడంతో ట్రాఫిక్ సమస్య కొంతవరకు నివారించగలిగారు. స్టేషన్ రోడ్డు రిపేర్ ల వల్ల కూడా ఈ సమస్య ఏర్పడుతుంది. ఈ సమస్యకు పరిష్కారం ట్రాఫిక్ పోలీసులు ఏర్పాటు చేయడమేనని ప్రజలు కోరుతున్నారు. అదేవిధంగా తప్పనిసరిగా వైరా రోడ్ లోని మోర్ సెంటర్ వద్ద కూడా, ఓల్డ్ ఎల్ఐసి ఆఫీస్ వద్ద నిత్యం ట్రాఫిక్ పోలీసులను ఏర్పాటు చేయవలసిన ఆవశ్యకత దాని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

## నేషనల్ అప్రెంటీస్ షిప్ ట్రైనింగ్ స్కీం ను సద్వినియోగం చేసుకోవాలి

### - యువతకు విస్తృత అవగాహన కల్పించాలి - ఖమ్మం జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్



**ఖమ్మం, నేటి శుభోదయ :**
నేషనల్ అప్రెంటిస్షిప్ ట్రైనింగ్ స్కీమ్ (ఎన్ ఏటిఎస్ 2.0) ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ అన్నారు. బుధవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో అధికారులు, సంస్థలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూనేషనల్ అప్రెంటిస్షిప్ ట్రైనింగ్ స్కీమ్ లో పాలిటెక్నిక్, డిగ్రీ విద్యార్థులు, సంస్థలు భాగస్వాములు కావాలని అన్నారు. నేషనల్ అప్రెంటిస్షిప్ ట్రైనింగ్ స్కీమ్ (ఎన్ ఏటిఎస్ 2.0)' ద్వారా తెలంగాణలోని యువతకు నైపుణ్య శిక్షణ, ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. ఇంజనీరింగ్, డిప్లొమా, ఆర్ట్స్, సైన్స్, కామర్స్ అభ్యసించిన యువతకు పరిశ్రమలలో నైపుణ్య శిక్షణ (అన్ దా జాబ్ ట్రైనింగ్) అందించడానికి ఈ కార్యక్రమం ఎంతో దోహదపడుతుందని కలెక్టర్ అన్నారు.ఈ పథకం ద్వారా పరిశ్రమలు తమకు అవసరమైన నైపుణ్యం కలిగిన మానవ వనరులను సులభంగా ఎంపిక చేసుకోవచ్చని, శిక్షణ పొందుతున్న అప్రెంటిస్లకు ఇచ్చే స్టైఫండ్లో ప్రభుత్వ వాటా నేరుగా డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్ఫర్ ద్వారా అభ్యర్థుల ఖాతాలకు జమ చేయబడుతుందని తెలిపారు. అప్రెంటిస్షిప్ పూర్తయిన తర్వాత సంస్థలకు నేరుగా పరిశ్రమ ప్రమాణాలకు తగ్గట్టుగా తయారైన ఉద్యోగులు లభిస్తారని కలెక్టర్ అన్నారు. నేషనల్ అప్రెంటిస్షిప్ ట్రైనింగ్ స్కీమ్ (ఎన్ ఏటిఎస్ 2.0) పోర్టల్ ద్వారా సంస్థలు అప్రెంటిస్ ఖాళీలను ప్రకటించడం, దరఖాస్తులను పరిశీలించడం, కాంట్రాక్టులను సృష్టించడం వంటివి పూర్తిగా డిజిటల్ విధానంలో చేసుకోవచ్చని కలెక్టర్ అన్నారు. తెలంగాణలో ఉన్న ప్రభుత్వ, ప్రైవేట్, ఎంఎస్ఎంఈ సంస్థలు అప్రెంటిస్లను నియమించుకోవడానికి నేషనల్ అప్రెంటిస్షిప్ ట్రైనింగ్ స్కీమ్ అధికారిక పోర్టల్లో తమ సంస్థను నమోదు చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు.ఈ సమావేశంలో జి.ఎం. పరిశ్రమల శాఖ ప్రవీణ్ కుమార్ , లీడ్ బ్యాంకు మేనేజర్ రవి ప్రసాద్, ఆర్డీవో శ్రీనివాస రావు, ఇడి ఎస్సి కార్పొరేషన్ ముజాహిద్, డిడి గిరిజన శాఖ విజయలక్ష్మి , విద్యుత్ శాఖ ఎస్ఇ శ్రీనివాస చారి, జిల్లా ఉపాధికల్పన అధికారిణి మాధవి, పరిశ్రమల శాఖ ఏడి నకుల్ రెడ్డి, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## మియాపూర్ లో సమ్మక్క సారలమ్మ పూజా మహోత్సవ కార్యక్రమం

### పాల్గొన్న ప్రముఖులు





**మియాపూర్ నేటి శుభోదయ :** మియాపూర్లో నిర్వహించిన శ్రీ సమ్మక్క సారలమ్మ అమ్మవార్ల పూజా మహోత్సవ కార్యక్రమానికి రాచమల్ల కృష్ణ పటేల్ వారి కుటుంబ సభ్యుల ఆహ్వానం మేరకు శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జగదీశ్వర్ గౌడ్ , కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్, తెలంగాణ కమ్మ కార్పొరేషన్ చైర్మన్ బండి రమేష్ లతో పాటు యలమంచి ఉదయ్ కిరణ్ పాల్గొని అమ్మవార్ల దివ్య ఆశీర్వాదాలు పొందారు.ఈ సందర్భంగా అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించి, రాష్ట్ర ప్రజలందరూ సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, ఐశ్వర్యాలతో అభివృద్ధి చెందాలని ప్రార్థించారు.ఈ కార్యక్రమంలో రాచమల్ల ఓం ప్రకాష్ గౌడ్ ,టీపీసీసీ లేబర్ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు నల్ల సంజీవ రెడ్డి , బండారు రామచందర్ , బాలింగ్ యాదగిరి గౌడ్ , వీరేందర్ గౌడ్ , కరుణాకర్ గౌడ్ , ప్రవీణ్ గౌడ్ , భాస్కర్ గౌడ్ , ముద్దంగుల తిరుపతి , రాంచందర్ గౌడ్ , మహేందర్ ముది రాజ్ , రవికుమార్ గౌడ్ , వాసు , దినేష్ గౌడ్ , గిరి , మహేందర్ పాల్గొన్నారు.

## ధ్వజస్థంభ ప్రతిష్టాపన మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి బండోనిగూడలో గూటి మల్లన్న విగ్రహ ధ్వజస్తంభ ప్రతిష్టాపన



**షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి జూన్ 17 :**
నందిగామ మండల పరిధిలోని బండోనీగూడ గ్రామంలో భక్తుల ఆరాధ్య దైవమైన గుంటి మల్లన్న విగ్రహ,ధ్వజ స్థంభ ప్రతిష్టాపన కార్యక్రమంలో ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి పాల్గొన్నారు.గ్రామ అభివృద్ధి,ఆధ్యాత్మిక పరిరక్షణకు తన వంతు సహకారంగా గుంటి మల్లన్న విగ్రహం ఏర్పాటుకు రూ.3.50 లక్షల ఆర్థిక సహాయాన్ని అందించిన ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డికి గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ఆధ్యాత్మిక కేంద్రాల అభివృద్ధికి తన సహకారం ఎల్లప్పుడూ కొనసాగుతుందని తెలిపారు.గ్రామ ప్రజల ఐక్యత,భక్తి భావానికి ఈ విగ్రహం ప్రతీకగానిలుస్తుందన్నారు.కార్యక్రమంలో పూజారులు శివానందం,కర్ణాకర్ చేగుర్ సింగిల్ విండో డైరెక్టర్ జాలగూడెం అనిత సాములయ్య,మాజీ సింగిల్ విండో డైరెక్టర్ బండ మల్లేష్, మాజీ వార్డు నెంబర్ బండ నరసింహ,నర్సప్ప గూడ బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు జంగిల్ కుమార్, బండ శ్రీశైలం,బండ అశోక్,బండ కుమార్, జెట్ట మహేందర్,చేగుర్ పబ్బే నరేందర్,జాల గూడెం శ్రీశైలం,నర్సిమ మరియు ప్రజాప్రతినిధులు గ్రామ పెద్దలు,యువకులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## శివాయిగూడెం గ్రామంలో విద్యార్థులకు పుస్తకాల పంపిణీ

**రఘునాధపాలెం, నేటి శుభోదయ :**
రఘునాధపాలెం మండలం శివాయిగూడెం గ్రామంలో విద్యార్థుల విద్యాభివృద్ధి లక్ష్యంగా పుస్తకాల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. గ్రామ సర్పంచ్ సునీత, ఉప సర్పంచ్ శారద రత్నకుమారి, కొమ్ము ఉమా స్కూల్ చైర్మన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులకు అవసరమైన పుస్తకాలను అందజేశారు.ఈ సందర్భం గా మాట్లాడిన ప్రజా ప్రతినిధులు విద్యే సమాజ ప్రగతికి మూలాధారమని, విద్యార్థులు పుస్తకాలను సద్వినియోగం చేసుకొని ఉన్నత లక్ష్యా లను సాధించాలని సూచించారు. పుస్తక పఠనం ద్వారా విజ్ఞానం పెంపొందించుకోవడంతో పాటు క్రమశిక్షణ, విలువలు అలవర్చుకోవాలని పేర్కొన్నారు.కార్యక్రమంలో గ్రామ పెద్దలు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యా ర్థులు పాల్గొన్నారు. పుస్తకాలను అందుకున్న విద్యార్థులు ఆనందం వ్యక్తం చేస్తూ నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు.గ్రామంలో విద్యా ప్రోత్సాహానికి చేపట్టిన ఈ కార్యక్రమం ఆదర్శప్రాయంగా నిలిచిందని పలువురు అభిప్రాయపడ్డారు. "చదువే భవిష్యత్తుకు బాట విద్యార్థుల ప్రగతే గ్రామ ప్రగతి" అని నిర్వాహకులు పేర్కొన్నారు.







## నకిలీ విత్తనాలు అమ్మితే చర్యలు తప్పవు






**ఏన్కూర్, నేటి శుభోదయ :** నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని ఏన్కూర్ ఎస్సై సంధ్య, ఏవో నరసింహారావు హెచ్చరించారు. టాస్క్ ఫోర్స్ టీం తో కలిసి ఆకస్మికంగా వివిధ ఫెర్టిలైజర్ దుకాణాల్లో తనిఖీలు చేపట్టారు. నకిలీ విత్తనాలు అమ్మే డీలర్ల పై కఠిన చర్యలు తప్పవని, విత్తన దుకాణాల లో నకిలీ విత్తనాలు అమ్మవద్దని అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని , గ్రామాల్లో లేదా ఇంటిలో విత్తనాలు పెట్టి నకిలీ విత్తనాలు అమ్మితే పీడీ యాక్ట్ నమోదు చేస్తామని హెచ్చరించారు .గత సంవత్సరం లో పట్టుబడిన నకిలీ విత్తనాలు ఇండ్లను, ఇతర ప్రాంతాలను తనిఖీ చేశారు .ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ శ్రీహరి, వ్యవసాయ విస్తరణ అధికారి సైదులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వంతోపాటు స్వచ్ఛంద సంస్థలు వైద్య సేవలు అందించాలి





**చింతూరు, నేటి శుభోదయ :**

పోలవరం జిల్లాలోని గిరిజన ప్రాంతంలో ప్రజలకు వైద్య సేవలు అందించే విధంగా ప్రభుత్వంతోపాటు స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాలని పోలవరం జిల్లా కలెక్టర్ కె.దినేష్ కుమార్ పిలుపునిచ్చారు. బుధవారం చింతూరు కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ప్రాంగణంలో సుశ్రుత ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక మెడికల్ క్యాంప్ ప్రారంభోత్సవానికి పోలవరం జిల్లా కలెక్టర్ కె.దినేష్ కుమార్, ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి శుభం నొక్వాల్ ముఖ్య అతిథులుగా హాజరై రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా పోలవరం జిల్లా కలెక్టర్ కె.దినేష్ కుమార్ మాట్లాడుతూ ఈ ప్రాంతంలోని మారుమూల గ్రామాలలోని ప్రజలకు ప్రభుత్వంతోపాటు వివిధ రకాలైన స్వచ్ఛంద సంస్థలు ముందుకు వచ్చి ఈ ప్రాంత ప్రజలకు వైద్య సేవలు అందించాలని ఆయన అన్నారు.సుశృత ఫౌండేషన్, ఏషియన్ వాక్యులర్ హాస్పటల్ వారిచే ఉచిత వెరికోస్ విన్స్ వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం చాలా సంతోషకరమైన విషయమని ఆయన అన్నారు. ఈ ఉచిత వైద్య శిబిరంలో వెరికోస్ విన్స్ (బుడిపెలుగా ఉండే నరాలు), వాచిన నరాలు, కాళ్ల పాదాలపై పుండ్లు వాపు, కాళ్ళ వేళ్లకు గ్యాంగ్రిన్,సన్నని నరాలు తదితర సమస్యలతో బాధపడుతున్న వారికి ఈ ఉచిత వైద్య శిబిరం ఎంతగానో ఉపయోగపడుతుందని ఆయన అన్నారు. ఈ ఉచిత వైద్య శిబిరం ద్వారా 5వేల రూపాయలు విలువగల వాక్కులర్, సర్జన్, కన్సల్టేషన్, కలర్ డోప్లర్ స్క్రీనింగ్ టెస్ట్ ఉచితముగా రోగులకు ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో సామాజిక ఆరోగ్య కేంద్రం ఇంచార్జి సూపర్డెంట్ డాక్టర్ దివ్య, వైద్యాధికారులు శివకుమార్, స్పందన, చలపతి, రమణారావు, శశికళ తదితరులు పాల్గొన్నారు.

# బి ఆర్ ఎస్ పార్టీ డిజిటల్ సభ్యత్వ నమోద కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి

- సకాంగ్రెస్ హామీలు అమలు కాలేదు
- మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి విమర్శ
- షాద్‌నగర్‌లో బీఆర్ఎస్ డిజిటల్ సభ్యత్వ నమోదు, ఓటరు సమగ్ర సర్వే అవగాహన శిబిరం
- కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్సీ సురభి వాణిదేవి
- షాద్‌నగర్ మాజీ ఎమ్మెల్యే వై అంజయ్య యాదవ్ ఆధ్వర్యంలో కార్యక్రమం



**షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి జూన్ 17 :** రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ పట్టణంలోని కుంట్ల రాంరెడ్డి గార్డెన్‌లో స్థానిక మాజీ ఎమ్మెల్యే వై. అంజయ్య యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన బీఆర్ఎస్ డిజిటల్ సభ్యత్వ నమోదు కార్యక్రమం, ఓటరు సమగ్ర సర్వే (ఎస్ఐఆర్) అవగాహన శిబిరం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, పాలమూరు ఎమ్మెల్సీ సురభి వాణిదేవి, పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ, ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిందని, అయితే అధికారంలోకి వచ్చిన తర్వాత వాటి అమలులో విఫలమైందని విమర్శించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా సమస్యలను నిర్లక్ష్యం చేస్తున్నారని ఆరోపించారు. వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ తిరిగి అధికారంలోకి వచ్చే అవకాశాలు ఉన్నాయని ఆమె ధీమా వ్యక్తం చేశారు. ఓటరు సమగ్ర సర్వే ప్రక్రియపై మాట్లాడుతూ, పార్టీ అభిమానులు, శ్రేయోభిలాషులు, కార్యకర్తల ఓట్లు జాబితాలో సక్రమంగా ఉండేలా బూత్ స్థాయి ఏజెంట్లు అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. ఈ అంశంపై పార్టీ తరఫున ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలు కూడా నిర్వహించనున్నట్లు తెలిపారు. పాలమూరు – రంగారెడ్డి ఎత్తిపోతల పథకం అంశంపై స్పందిస్తూ, ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీ ఒత్తిడి తెచ్చిన తర్వాతే ప్రభుత్వం పనులను వేగవంతం చేసిందని పేర్కొన్నారు. పాలమూరు ఎమ్మెల్సీ సురభి వాణిదేవి మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుతో ప్రజల ఆకాంక్షలు నెరవేరాయని అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో విద్య, వైద్యం, వ్యవసాయం, సంక్షేమ రంగాల్లో గణనీయమైన అభివృద్ధి జరిగిందని తెలిపారు. ప్రజల సంక్షేమం కోసం మళ్లీ బీఆర్ఎస్ ప్రభుత్వం రావాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. మాజీ ఎమ్మెల్యే వై. అంజయ్య యాదవ్ మాట్లాడుతూ, షాద్‌నగర్ నియోజకవర్గ అభివృద్ధికి బీఆర్ఎస్ ప్రభుత్వం విశేష కృషి చేసిందన్నారు. లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్ ఆలోచన మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌దేనని, ఆ ప్రాజెక్టు పనులు నిలిచిపోవడానికి కాంగ్రెస్ నాయకుల వైఖరే కారణమని ఆరోపించారు. పార్టీ ఇన్‌చార్జి బైకాని శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ, డిజిటల్ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఉద్యమంలా ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. ఓటరు సమగ్ర సర్వే కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు, పోలింగ్ బూత్ ఏజెంట్లు అత్యంత బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు వంకాయల నారాయణరెడ్డి, వై. రవీందర్ యాదవ్, రాజా వరప్రసాద్, నరేందర్, ఎంఎస్ నటరాజ్, కడంపల్లి శ్రీనివాస్ గౌడ్, రాంబల్ నాయక్, లక్ష్మీనరసింహారెడ్డి, మిట్టు నాయక్, ఈట గణేష్, లక్ష్మణ్ నాయక్, వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు..

# ఎస్ఐఆర్‌పై కాంగ్రెస్, బీఆర్ఎస్ చేస్తున్న దుష్ప్రచారాన్ని ప్రజలు నమ్మవద్దు

- ప్రతి భారతీయుడు ఓటు నమోదు చేసుకోవాలి
- బీజేపీ రాష్ట్ర నాయకులు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి



**షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి జూన్ 17 :** షాద్‌నగర్ నియోజకవర్గంలోని ఉమ్మడి కొత్తూరు మండలం, కొత్తూరు మున్సిపాలిటీ, నందిగామ మండలాలకు చెందిన బీఎల్ఏ-2లు, ముఖ్య నాయకుల సమావేశం నియోజకవర్గ బీజేపీ ఇన్‌చార్జి అందె బాబయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా బీజేపీ రాష్ట్ర నాయకులు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి హాజరయ్యారు. కార్యక్రమంలో అశోక్ గౌడ్, ఐటీ సెల్ నాయకుడు వెంకటరమణ, నరసింహ గౌడ్, ఎస్ఐఆర్ కో-కన్వీనర్ వెంకటేష్ యాదవ్, మండల అధ్యక్షులు మహేందర్ రెడ్డి, రణధీర్ గౌడ్, అరవింద్ చారి, రమేష్, నాగరాజు, మాణిక్యం, సుధాకర్ అప్పా, మోహన్ సింగ్ తదితర నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ ఎస్ఐఆర్ ప్రక్రియపై కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని తీవ్రంగా ఖండించారు. ఎస్ఐఆర్ అనేది భారత ఎన్నికల వ్యవస్థలో ఎన్నో సంవత్సరాలుగా కొనసాగుతున్న సాధారణ ఎన్నికల ప్రక్రియలో భాగమని, ఇది కొత్తగా మోదీ ప్రభుత్వం తీసుకొచ్చిన విధానం కాదని స్పష్టం చేశారు. భారత ఎన్నికల సంఘం ఇప్పటి వరకు దేశవ్యాప్తంగా 11 సార్లు ఎస్ఐఆర్ ప్రక్రియను నిర్వహించిందని తెలిపారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వాల హయాంలో కూడా కేంద్ర ఎన్నికల సంఘం అనేకసార్లు ఎస్ఐఆర్ నిర్వహించిందని గుర్తు చేశారు. అర్హులైన ప్రతి భారతీయ పౌరుడు ఓటరు జాబితాలో నమోదు కావడం, మరణించిన ఓటర్ల పేర్ల తొలగింపు, ఒక ప్రాంతం నుంచి మరొక ప్రాంతానికి మారిన వారి వివరాల సవరణ, ఒక వ్యక్తి పేరు ఒకే చోట మాత్రమే నమోదు అయ్యేలా చూడడం వంటి అంశాల కోసం ఈ ప్రక్రియ నిర్వహించబడుతుందని వివరించారు. ఎన్నికల సంఘం అధికారులు, బీఎల్ఏలు ఇంటింటికీ వచ్చినప్పుడు ఓటర్లు అవసరమైన ఫారాలను పూరించి సమర్పించాలని కోరారు. కులం, మతం, ప్రాంతం అనే భేదం లేకుండా 18 సంవత్సరాలు నిండిన ప్రతి అర్హుడైన భారతీయ పౌరుడికి ఓటు హక్కు కల్పించడమే ఎస్ఐఆర్ లక్ష్యమని పేర్కొన్నారు. అక్రమంగా ఓటరు జాబితాల్లో పేర్లు నమోదు చేసుకునే ప్రయత్నాలు జరిగితే వాటికి సంబంధించిన ఆధారాలను ఎన్నికల సంఘం పరిశీలించడం సహజ ప్రక్రియేనని తెలిపారు.ముఖ్యంగా బీహార్, ఉత్తరప్రదేశ్, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాల్లో ఇప్పటికే ఎస్ఐఆర్ ప్రక్రియ నిర్వహించబడిందని తెలిపారు. సరిహద్దు ప్రాంతాల నుంచి, ముఖ్యంగా బంగ్లాదేశ్ నుండి అక్రమంగా వచ్చిన వ్యక్తులు ఓటరు జాబితాల్లో పేర్లు నమోదు చేసుకునే ప్రయత్నాలు జరుగుతున్నాయనే నేపథ్యంలో ఎన్నికల సంఘం ఓటరు జాబితాల పరిశీలనను మరింత పకడ్బందీగా చేపడుతోందని చెప్పారు. అర్హులైన భారతీయ పౌరుల ఓటు హక్కును కాపాడుతూ, అనర్హులు జాబితాలో చేరకుండా చూడటమే ఈ ప్రక్రియ ప్రధాన ఉద్దేశమని స్పష్టం చేశారు.ప్రజల విశ్వాసాన్ని కోల్పోయిన కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు ఓటమి భయంతోనే ఎస్ఐఆర్‌పై నిరాధార ఆరోపణలు చేస్తున్నాయని విమర్శించారు. గతంలో ఈవీఎంలపై తప్పుడు ప్రచారం చేసినా ప్రజలు నమ్మలేదని, ఇప్పుడు ఎస్ఐఆర్ పేరుతో ఓటు చోరీ జరుగుతోందంటూ మరోసారి ప్రజలను భయభ్రాంతులకు గురిచేయాలని ప్రయత్నిస్తున్నారని అన్నారు. దేశంలోని అనేక రాష్ట్రాల్లో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన సందర్భాలు ఉన్నాయని, అనేక చోట్ల బీజేపీ అభ్యర్థులు కూడా ఓడిపోయారని, కాబట్టి ఎన్నికల ఫలితాలకు ఎస్ఐఆర్‌కు ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఏఐసీసీ తెలంగాణ ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్, పీసీసీ నాయకులు, బీఆర్ఎస్ నాయకులు కేటీఆర్ తదితరులు ఎస్ఐఆర్‌పై ప్రజలను తప్పుదోవ పట్టించేలా వ్యాఖ్యలు చేస్తున్నారని ఆయన విమర్శించారు. ప్రజల మనసులు గెలుచుకునే రాజకీయాలు చేయాలని, బీజేపీపై నిరాధార ఆరోపణలు చేయడం వల్ల ఎలాంటి ప్రయోజనం ఉండదని అన్నారు. ఈ సందర్భంగా నియోజకవర్గ బీజేపీ ఇన్‌చార్జి అందె బాబయ్య మాట్లాడుతూ, షాద్‌నగర్ నియోజకవర్గం హైదరాబాద్‌కు సమీపంలో ఉండటంతో ఓటరు జాబితాల్లో ఎలాంటి దొంగ ఓట్లు, డబుల్ ఓట్లు నమోదు కాకుండా ప్రత్యేకంగా అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు. అర్హులైన ఒక్క ఓటరు కూడా జాబితా నుంచి తొలగిపోకుండా, ప్రతి నిజమైన ఓటరు పేరు నమోదు అయ్యేలా పార్టీ శ్రేణులు కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఐటీ సెల్ నాయకుడు వెంకటరమణ ఎస్ఐఆర్ ప్రక్రియ, ఫారాల సమర్పణ విధానం, బీఎల్ఏల బాధ్యతలు, ఓటరు నమోదు, సవరణలు మరియు ఎన్నికల సంఘం మార్గదర్శకాలపై నాయకులకు సమగ్ర అవగాహన కల్పించారు.అర్హులైన ప్రతి ఒక్కరి ఓటు నమోదు కోసం భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు కృషి చేయాలని నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో శివలింగం కుమార్,కుమార్ నాయక్, హేమంత్ నరసింహా,మోహన్ ఉమ్మడి కొత్తూరు, నందిగామ మండలాలకు చెందిన పార్టీ నాయకులు, బీఎల్ఏలు, శక్తి కేంద్ర ఇన్‌చార్జీలు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ పార్టీ శిక్షణ కార్యక్రమంలో మర్యాదపూర్వక భేటీ - తిరుమలాయపాలెం మండల పార్టీ అధ్యక్షులు



**తిరుమలాయపాలెం జూన్ 17 నేటి శుభోదయ :** పాలేరు నియోజకవర్గంలో బుధవారం నిర్వహించిన SIR శిక్షణ కార్యక్రమానికి హాజరైన పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు (కేటీ ఆర్) ని, పాలేరు నియోజకవర్గ ఇంచార్జి, మాజీ ఎమ్మెల్యే కందాల ఉపేందర్ రెడ్డి తో మరియు రాష్ట్ర పార్టీ కార్యదర్శి, ఉమ్మడి ఖమ్మం జిల్లా ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ తో కేటీఆర్ కి మర్యాదపూర్వకంగా కలిసిన తిరుమలాయపాలెం మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు భాషబోయిన వీరన్న.పార్టీ బలోపేతం, కార్యకర్తల సంక్షేమం, ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా బీఆర్ఎస్ పార్టీ ముందుకు సాగుతోంది అని వీరన్న తెలియజేశారు.

# 5 మండలాలకు 5 కోట్ల 25 లక్షల నిధులు మంజూరు

## - మంత్రి శ్రీధర్ బాబు



**మంథని,జూన్ -17, నేటి శుభోదయ:** మంథని నియోజకవర్గం లోని 5 మండలాలకు 5 కోట్ల 25 లక్షలు ఎం జీ ఎన్ ఆర్ ఈ జీ ఎస్ క్రింద నూతన గ్రామ పంచాయతీ బిల్డింగ్, సీసీ రోడ్లు, డ్రైనేజ్ ఇతర అభీవృద్ధి పనులకు నిధులు మంజూరు అయినట్లు మంత్రి క్యాంప్ కార్యాలయం నుండి ఒక ప్రకటన లో తెలిపారు.మంజూరు ఐనా నిధులు ఈ విదంగా ఉన్నాయి. పాలకుర్తి మండలం కు 20 లక్షలు, కమాన్ పూర్ మండలం కు 50 లక్షలు, రామగిరి మండలం కు 90 లక్షలు, ముత్తారం మండలం కు 80 లక్షలు, మంథని మండలం కు 255 లక్షలు ఈ నిధులను మంజూరు చేసిన మంత్రి శ్రీధర్ బాబు కు 5 మండల్లాలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, సర్పంచ్ లు, పాలక వర్గం సభ్యులు మంత్రి కీ ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు.

# వీహెచ్, సర్ధార్ పుటంలను ఘనంగా సత్కరించిన మున్నూరుకాపు సంఘం ఖమ్మం ప్రముఖులు



**ఖమ్మం, నేటి శుభోదయ :** బీసీ సంక్షేమ శాఖ ప్రభుత్వ సలహాదారు, రాజ్యసభ మాజీ సభ్యులు ఉత్పల హనుమంతరావు (వీహెచ్),మున్నూరుకాపు ఆర్థిక సహకార సంస్థ ఛైర్మన్ బొమ్మా శ్రీరామ్ చక్రవర్తి, వైఎస్ ఛైర్మన్ అల్లం భాస్కర్ నియమితులైన సందర్భంగా హైదరాబాద్ రవీంద్రభారతిలో బుధవారం సన్మానసభ జరిగింది. మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యాన ఏర్పాటైన ఈ సభకు తెలంగాణ నలుమూలల నుంచి ఆకుపచ్చ కండువాలు ధరించి పెద్ద సంఖ్యలో తరలి వచ్చారు. ఈ సందర్భంగా సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆకుల గాంధీ, ఖమ్మం జిల్లా అధ్యక్షులు శీలంశెట్టి వీరభద్రం, సీనియర్ న్యాయవాది చెరుకూరి శేషగిరిరావు లు, వీహెచ్,శ్రీరామ్ చక్రవర్తి, సంఘం రాష్ట్ర అధ్యక్షులు సర్ధార్ పుటం పురుషోత్తమ రావులను శాలువాలతో ఘనంగా సత్కరించారు.

# చింతూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో డిగ్రీ ప్రథమ సంవత్సర ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం



**చింతూరు, నేటి శుభోదయ :** చింతూరు లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో డిగ్రీ ప్రథమ సంవత్సర ప్రవేశాల కోసం(2026-27) విద్యార్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె.రత్న మాణిక్యం బుధవారం తెలిపారు. ఇంటర్మీడియట్ లేదా తత్సమాన విద్యార్హతలు గలవారు నేరుగా కళాశాలకు విచ్చేసి అడ్మిషన్ విభాగాన్ని సంప్రదించి ఆన్లైన్ లో ఉచితంగా దరఖాస్తు చేసుకోవచ్చు అన్నారు. కళాశాలలో బి.ఏ – రాజనీతి శాస్త్రం, అర్థశాస్త్రం; బీ.కాం-జనరల్, కంప్యూటర్ అప్లికేషన్స్; బి.ఎస్.సి – రసాయన శాస్త్రం, గణిత శాస్త్రం, కంప్యూటర్ సైన్స్, జంతుశాస్త్రం సింగిల్ మేజర్ ప్రోగ్రామ్ లు అందుబాటులో ఉన్నాయన్నారు. కళాశాలలో నిష్ణాతులైన, అదనపు అర్హతలు గల అధ్యాపకులచే విద్యా బోధన జరుగుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వంచే పూర్తి ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్ సదుపాయం ఉంటుందని, ఈ అవకాశాన్ని విద్యార్థినీ విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. మరిన్ని వివరాలకు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు 9949229236, 9704762438, 8106872474.

# నూతన పంచాయతీ సెక్రెటరీ లావణ్య కు, బదిలీపై వెళ్తున్న రవణీలను సన్మానము

- మక్తగూడ సర్పంచ్ బోకుల శ్రీరాములు
- చిన్నారులకు పాలకవర్గంతో కలిసి అక్షరాభ్యాసం చేయించిన సర్పంచ్ శ్రీరాములు





**షాద్నగర్ నియోజకవర్గం, నేటి శుభోదయ ప్రతినిధి , జూన్ 17 :** షాద్నగర్ నియోజకవర్గం పరిధిలో కొత్తూరు మండలం లోని మక్తగూడ గ్రామంలో నూతన పంచాయతీ సెక్రటరీగా లావణ్య బుధవారం బాధ్యతలు చేపట్టారు.అలాగే బదిలీపై వెళ్తున్న పంచాయతీ సెక్రెటరీ రవణీలను,నూతన పంచాయతీ సెక్రెటరీ లావణ్యను పాలకవర్గంతో కలిసి శాలువాతో సర్పంచ్ బోకుల శ్రీరాములు సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామాభివృద్ధికి అధికారులు సమన్వయంతో పనిచేయాలని సర్పంచ్ శ్రీరాములు ఆకాంక్షించారు.ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని నూతన కార్యదర్శిని కోరారు.అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారులతో కలిసి అక్షరాభ్యాస కార్యక్రమంలో పాల్గొన్న సర్పంచ్ శ్రీరాములు వారిని ఆప్యాయంగా పలకరిస్తూ అభ్యాసన పుస్తకాలు,ఆటవస్తువులను అందించారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రాములు గౌడ్, వార్డు సభ్యులు బోకుల రాజు,దయ్యాల రజిత శ్రీను,ఎం.చందర్ నాయక్,కృష్ణ,శివ లింగం, ఉపాధ్యాయులు సత్యం,అంగన్‌వాడీ టీచర్ రేణుక, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలకు పిల్లలను పంపించండి

- సర్పంచుల సంఘం మండల అధ్యక్షుడు ఎర్రోళ్ల జగన్
- పెంజర్లలో ప్రీ ప్రైమరీ స్కూల్ ప్రారంభించిన ఎర్రోళ్ల జగన్




**షాద్నగర్ నియోజకవర్గం, నేటి శుభోదయ ప్రతినిధి , జూన్ 17 :** ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలకు నాణ్యమైన విద్యను అందిస్తున్నారని సర్పంచుల సంఘం మండల అధ్యక్షుడు ఎర్రోళ్ల జగన్ అన్నారు. బుధవారం కొత్తూరు మండలంలో పెంజర్ల గ్రామంలో ప్రీ ప్రైమరీ స్కూల్ ను సర్పంచ్ల సంఘం మండల అధ్యక్షుడు ఎర్రోళ్ల జగన్ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన ప్రీ ప్రైమరీ పాఠశాలలలో పిల్లలను చేర్పించాలని సర్పంచ్ ఎర్రోళ్ల జగన్ అన్నారు.ఈ పిల్లలకు కావలసిన యూనిఫామ్, పుస్తకాలు,క్రీడా పరికరాలు, అందించనున్నామని, పాఠశాలను రంగులతో ఆకర్షణీయంగా తయారు చేసి పిల్లలను ఆకర్షించాలని అన్నారు.ఈ పిల్లలకు మధ్యాహ్న భోజనం అదేవిధంగా అల్పాహారం కూడా అందించనున్నామని సర్పంచు ఎర్రోళ్ల జగన్ తెలిపారు.ఈ కార్యక్రమంలో సెక్రెటరీ గౌస్, ఉపాధ్యాయులు,రఘుపతి రెడ్డి, ప్రేమరి స్కూల్ ఇన్చార్జి శ్రీదేవి, వసంత కుమారి,ప్రేమ్ సాగర్, అంగన్వాడి టీచర్స్,ఇంద్రమ్మ, ప్రైమరీ స్కూల్ టీచర్స్ పుష్పమాల,రేణుక,జ్యోతి, తదితరులు పాల్గొన్నారు.

# రేపు కొత్తూరు మున్సిపాలిటీ, మండలంలో పలుచోట్ల విద్యుత్ సరఫరా నిలిపివేత

**- కొత్తూరు మండల్ విద్యుత్ శాఖ ఏఈ రమేష్ గౌడ్**



**షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి జూన్ 17 :** కొత్తూరు మున్సిపాలిటీ, మండలంలో పలు చోట్ల గురువారం విద్యుత్ సరఫరా నిలిచిపోనున్నట్లు విద్యుత్ ఏఈ రమేష్ గౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు.మున్సిపాలిటీ లోని కుమ్మరిగూడ,అక్కివేనిగూడ, మండలంలోని తీగపూర్, మ ల్లాపూర్, మ ల్లాపూర్ తాండ, గూడూరు,మక్తగూడ గ్రామాలలో విద్యుత్ సరఫరాకు ఉదయం10:00 గంటల నుండి సాయంత్రం 4.00 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందని ఏఈ రమేష్ గౌడ్ తెలిపారు.ఈ సందర్భంగా ఏఈ రమేష్ గౌడ్ మాట్లాడుతూ.. చెట్ల కొమ్మల తొలగింపు, మరమ్మతుల కారణంగా 11 కెవి లీడర్ విద్యుత్ సరఫరా తాత్కాలికంగా నిలిపివేయబడుతుందని ఏఈ రమేష్ అన్నారు.విద్యుత్ అంతరాయానికి వినియోగదారులు సహకరించాలని విద్యుత్ శాఖ ఏఈ రమేష్ గౌడ్ కోరారు.

# పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ నడుంబిగించాలి

- కేంద్రం నిధులతోనే కళ్లెదుటే ప్రగతి
- 'కాంగ్రెస్ ఖాతాలో కల్లబొల్లి కబుర్లు
- వంద శాతం కేంద్రం చొరవతోనే గ్రీన్‌ఫీల్డ్ హైవే
- క్రెడిట్ కోసం రాష్ట్ర సర్కారు ఆరాటం
- సత్తుపల్లిలో మొక్కలు నాటిన బీజేపీ జాతీయ నేత పొంగులేటి సుధాకర్ రెడ్డి



**ఖమ్మం, సత్తుపల్లి, నేటి శుభోదయ :** పెరుగుతున్న కాలుష్యాన్ని అరికట్టి, పర్యావరణాన్ని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పైనా ఉందని, పచ్చదనం పెంపు కోసం యావత్ సమాజం నడుంబిగించాలని బీజేపీ జాతీయ నాయకులు, కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాల కో-ఇన్‌ఛార్జి, మాజీ ఎమ్మెల్సీ పొంగులేటి సుధాకర్ రెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం ఖమ్మం జిల్లా పర్యటనలో భాగంగా ఆయన సత్తుపల్లి మండల కేంద్రం సమీపంలోని గ్రీన్‌ఫీల్డ్ హైవే వద్ద పార్టీ శ్రేణులతో కలిసి పెద్ద ఎత్తున మొక్కలు నాటారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఇచ్చిన ఏక్ పేడ్ మా కే నామ్'(తల్లి పేరు మీద ఒక మొక్క) పిలుపులో భాగంగా దేశవ్యాప్తంగా బీజేపీ శ్రేణులు ఈ కార్యక్రమాన్ని ఒక మహోద్యమంలా ముందుకు తీసుకెళ్తున్నాయని ఈ సందర్భంగా ఆయన గుర్తుచేశారు. కేంద్ర ప్రభుత్వ పాలన విజయవంతంగా పూర్తయిన నేపథ్యంలో జూన్ 2 నుంచి 21 వరకు చేపట్టిన ప్రత్యేక డ్రైవ్ ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా పచ్చదనం పెంపొందించే కార్యక్రమాలను నిరవధికంగా నిర్వహిస్తున్నామని వెల్లడించారు.

**చెట్లతోనే జీవకోటి మనుగడ.. భావితరాలకు ప్రాణవాయువు**

అభివృద్ధి అంటే కేవలం కాంక్రీట్ నిర్మాణాలు మాత్రమే కాదని, రాబోయే తరాలకు స్వచ్ఛమైన గాలిని, ఆరోగ్యకరమైన పర్యావరణాన్ని అందించడమే మోదీ సర్కారు అంతిమ లక్ష్యమని ఆయన ఉద్ఘాటించారు. చెట్లు లేనిదే జీవకోటి మనుగడ సాధ్యం కాదని, మొక్కలు నాటడం కేవలం ఒక ఈవెంట్‌గా కాకుండా ప్రతి ఒక్కరి దైనందిన జీవితంలో బాధ్యతగా మారాలని ఆయన ఆకాంక్షించారు. విపరీతంగా పెరుగుతున్న ఉష్ణోగ్రతలు, గ్లోబల్ వార్మింగ్ ముప్పు నుంచి రాబోయే తరాలను కాపాడుకోవాలంటే ప్రతి ఒక్కరూ విధిగా మొక్కలు నాటి, వాటిని కంటికి రెప్పలా సంరక్షించాలన్నారు. వృక్షాలు ప్రాణవాయువును అందించడంతో పాటు పర్యావరణ సమతుల్యతను కాపాడటంలో, సకాలంలో వర్షాలు కురవడంలో కీలక పాత్ర పోషిస్తాయని గుర్తుచేశారు. కాలుష్యరహిత సమాజ నిర్మాణం కోసం పౌరులంతా తమ వంతు కర్తవ్యంగా కనీసం ఒక్క మొక్కనైనా నాటాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

**నూటికి నూరు శాతం కేంద్రం నిధులతోనే హైవే నిర్మాణం**

అనంతరం ప్రతిష్టాత్మక గ్రీన్‌ఫీల్డ్ హైవే నిర్మాణ పనులను పరిశీలించిన పొంగులేటి, ఈ కారిడార్ ప్రాముఖ్యతను వివరించారు. ఖమ్మం జిల్లా రూపురేఖలను సమూలంగా మార్చివేసే ఈ గ్రీన్‌ఫీల్డ్ హైవే కేవలం కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిన నిధులతో మాత్రమే నిర్మించబడుతోందని ఆయన కుండబద్దలు కొట్టారు. దీని కోసం కేంద్రం ఏకంగా 4,609 కోట్ల రూపాయల భారీ నిధులను ఖర్చు చేసిందని , ఇది నూటికి నూరు శాతం ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని బీజేపీ ప్రభుత్వ చిత్తశుద్ధి వల్లే సాధ్యమైందని ఆయన స్పష్టం చేశారు. ఆధునిక సాంకేతికతతో నిర్మితమవుతున్న ఈ జాతీయ రహదారితో ప్రయాణ సమయం ఆదా కావడమే కాకుండా, స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు మెండుగా లభిస్తాయన్నారు. ఇంతటి బృహత్తర ప్రాజెక్టును కేంద్రం కళ్లెదుటే నిర్మిస్తుంటే.. స్థానిక కాంగ్రెస్ నాయకులు మాత్రం సిగ్గులేకుండా ఈ రహదారిని తామే మంజూరు చేయించామని ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. ఈ ప్రాజెక్టులో కాంగ్రెస్ పాత్ర శూన్యమని, ప్రజలందరినీ తప్పుదోవ పట్టించేలా అబద్ధాలు ప్రచారం చేయడం వారి దిగజారుడు రాజకీయాలకు నిదర్శనమని ధ్వజమెత్తారు.

**కాంగ్రెస్‌ది మాయమాటల ప్రభుత్వం**

రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వ తీరుపై పొంగులేటి సుధాకర్ రెడ్డి తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. ప్రస్తుతం రాష్ట్రంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం కేవలం "మాటల ప్రభుత్వం మాత్రమేనని, ఏమాత్రం "చేతల ప్రభుత్వం" కాదని ఆయన ఎద్దేవా చేశారు. ఎన్నికల ముందు ప్రజలకు తీయటి మాయమాటలు చెప్పి, కల్లబొల్లి కబుర్లతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ నేతలు.. ఇప్పుడు హామీలను గాలికొదిలేసి ప్రజల చెవిలో పూలు పెడుతున్నారని దుయ్యబట్టారు. సొంతంగా ఏ ఒక్క అభివృద్ధి పనినీ చేపట్టలేని అసమర్థ స్థితిలో ఉన్న రాష్ట్ర ప్రభుత్వం, కేంద్రం ఇస్తున్న నిధులతో జరుగుతున్న పనులకు తమ స్టిక్కర్లు వేసుకునే పాడు బుద్ధిని ప్రదర్శిస్తోందని విమర్శించారు. దశాబ్దాల పాటు రాష్ట్రాన్ని, దేశాన్ని పాలించిన కాంగ్రెస్ పార్టీకి మౌలిక సదుపాయాల కల్పనపై ఏనాడూ చిత్తశుద్ధి లేదని ఆయన ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం శరవేగంగా అభివృద్ధి పనులు చేస్తుంటే.. ఆ ప్రగతిని చూసి ఓర్వలేక కాంగ్రెస్ నాయకులు అసూయతో బురదజల్లే విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు. పదే పదే ప్రజలను మోసం చేస్తున్న కాంగ్రెస్ పార్టీకి భవిష్యత్తులో తెలంగాణ సమాజం తగిన గుణపాఠం చెప్పడం ఖాయమని పొంగులేటి సుధాకర్ రెడ్డి హెచ్చరించారు. బిజెపి జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి నంబూరి రామలింగేశ్వరరావు, భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రుద్ర ప్రదీప్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు జొన్నలగడ్డ నరేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి నాయుడు రాఘవరావు,జిల్లా కార్యదర్శి వీరంరాజు, సత్తుపల్లి మండల, పట్టణ అధ్యక్షులు బానోతు విజయ్, శాలి శివకృష్ణ, వేంసూర్ మండల అధ్యక్షులు గొర్ల ప్రభాకర్ రెడ్డి, మాజీ మండల అధ్యక్షుడు పరస రాంబాబు, రఘునాథరెడ్డి, భీమిరెడ్డి బాలకృష్ణారెడ్డి, బండి వెంకటరెడ్డి, నల్లమోతు నాని బాబు, కొప్పుల మధుసూదన్ రెడ్డి , వేముల లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# సత్తుపల్లి ఫుడ్ పార్క్‌లో భారీ కుంభకోణం

- శ్వేతపత్రం విడుదల చేయాల్సిందే
- రైతుల నోట్లో మట్టి కొట్టి కార్పొరేట్లకు కట్టబెట్టారా?
- రూ.109 కోట్ల ఫుడ్ పార్క్ అక్రమాలపై సీబీఐ, సీవీసీ దర్యాప్తు జరగాలి
- కేబినెట్ అనుమతి లేకుండానే భూకేటాయింపులా?
- ఆంధ్రా కంపెనీకి, 'దీపక్ నెక్స్ జెన్'కు సగం ధరకే భూములా?
- సత్తుపల్లి ఫుడ్ పార్క్ వెనుక స్థానిక ముఖ్య నేతల హస్తం
- సత్తుపల్లి ఫుడ్ పార్క్ క్షేత్రస్థాయి పరిశీలనలో భారతీయ జనతా పార్టీ జాతీయ నాయకులు, కర్ణాటక-తమిళనాడు రాష్ట్రాల కో-ఇన్‌చార్జ్, మాజీ ఎమ్మెల్సీ పొంగులేటి సుధాకర్ రెడ్డి ఆగ్రహం






**ఖమ్మం, సత్తుపల్లి (ఖమ్మం జిల్లా), నేటి శుభోదయ :** వ్యవసాయ ఆధారిత ఉత్పత్తుల అభివృద్ధి కోసం, స్థానిక రైతులకు అండగా నిలుస్తుందనే ఆశతో ఏర్పాటు చేసిన సత్తుపల్లి మెగా ఫుడ్ పార్క్ చివరకు పెద్ద కుంభకోణానికి వేదికగా మారిందని భారతీయ జనతా పార్టీ జాతీయ నాయకులు, కర్ణాటక-తమిళనాడు రాష్ట్రాల కో-ఇన్‌చార్జ్, మాజీ ఎమ్మెల్సీ పొంగులేటి సుధాకర్ రెడ్డి తీవ్ర ఆరోపణలు చేశారు. బుధవారం ఖమ్మం జిల్లా సత్తుపల్లి నియోజకవర్గ పరిధిలోని ఫుడ్ పార్క్‌ను బీజేపీ ఖమ్మం జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావుతో కలిసి ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అక్కడ జరుగుతున్న వ్యవహారాలను, నిర్మాణాలను పరిశీలించిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. ఫుడ్ పార్క్ వ్యవహారంలో పారదర్శకత పూర్తిగా లోపించిందని, ఈ భారీ అక్రమాల వెనుక ఈ ప్రాంతానికి చెందిన ముఖ్య నాయకుల ప్రమేయం స్పష్టంగా కనిపిస్తోందని ఆయన ధ్వజమెత్తారు.మెగా ఫుడ్ పార్క్ స్కీమ్ కింద కోల్డ్ స్టోరేజీతో కూడిన ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్టును వ్యవసాయ ఆధారిత ప్రొడక్ట్ ల కోసం, రైతులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందనే ఉద్దేశంతో రూ.109.50 కోట్ల అంచనా వ్యయంతో రూపకల్పన చేశారని పొంగులేటి గుర్తు చేశారు. ఇందులో కేంద్ర ప్రభుత్వం రైతు సంక్షేమాన్ని కాంక్షించి తన వంతుగా ఏకంగా రూ.49.70 కోట్ల భారీ నిధులను కేటాయించిందని స్పష్టం చేశారు. ఈ ప్రాజెక్టులో రాష్ట్ర ప్రభుత్వ పాత్ర కేవలం భూములను సేకరించి ఇవ్వడం మాత్రమేనని, కానీ ఆ ప్రక్రియలోనే పాలకులు అత్యంత దారుణమైన అక్రమాలకు తెరలేపారని ఆరోపించారు. స్థానిక రైతుల నుంచి కేవలం లక్ష, రెండు లక్షల రూపాయల చొప్పున అత్యంత తక్కువ ధరకే భూములను గుంజుకుని, ఈ రోజు వాటిని కార్పొరేట్ శక్తులకు యథేచ్ఛగా ధారాదత్తం చేయడం వెనుక పెద్ద కుట్ర దాగి ఉందన్నారు.తమకు సరైన పరిహారం రాకపోయినా, భవిష్యత్తులో ఈ పార్క్ ద్వారా తమ పిల్లలకు ఉద్యోగాలు, ఉపాధి అవకాశాలు లభిస్తాయనే పవిత్ర ఆశయంతోనే రైతులు తమ ప్రాణప్రదమైన భూములను ప్రభుత్వానికి అప్పగించారని పొంగులేటి ఆవేదన వ్యక్తం చేశారు. కానీ చివరకు ఆ నిరుపేద రైతుల ఆశలను అడియాశలు చేస్తూ, పారదర్శకతకు పూర్తిగా పాతరవేశారని మండిపడ్డారు. అసలు ఎలాంటి నియమ నిబంధనలు పాటించకుండా, ఆంధ్రాకు చెందిన ఒక ప్రైవేట్ కంపెనీకి ఏకంగా 84 ఎకరాల భూమిని కేటాయించడం వెనుక ఉన్న అసలు ఆంతర్యం ఏమిటని ఆయన నిలదీశారు. దీనితో పాటు దీపక్ నెక్స్ జెన్ కంపెనీకి మార్కెట్ ధరలో సగానికంటే తక్కువ ధరకే భూములను అప్పగించడం వెనుక ఎవరి హస్తం ఉందో, ఎవరికి ఎంత ముడుపులు ముట్టాయో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. నిబంధనల ప్రకారం కేబినెట్ అప్రూవల్ (మంత్రిమండలి ఆమోదం) పొందిన తర్వాతే జరగాల్సిన ఇటువంటి కీలకమైన భూకేటాయింపులు, ఎవరి ప్రమేయంతో, ఎవరి ఒత్తిళ్లతో చట్టవిరుద్ధంగా జరిగిపోయాయో ప్రజలకు వివరించాల్సిన బాధ్యత పాలకులపై ఉందన్నారు.ఈ ఫుడ్ పార్క్ ఉదంతంలో జరిగిన ప్రతి ఒక్క అక్రమాన్ని బయటకు తీయాల్సిందేనని, ప్రభుత్వానికి నిజంగా చిత్తశుద్ధి ఉంటే తక్షణమే దీనిపై పూర్తి వివరాలతో కూడిన శ్వేతపత్రాన్ని విడుదల చేయాలని పొంగులేటి సుధాకర్ రెడ్డి గట్టిగా డిమాండ్ చేశారు. ఈ కుంభకోణం వెనుక ఉన్న అసలు సూత్రధారులు, పాత్రధారుల ముసుగులు తొలగించి, వారిని సమాజం ముందు నిలబెట్టే వరకు బీజేపీ విశ్రమించబోదని హెచ్చరించారు. ఈ వ్యవహారంపై కేంద్ర విజిలెన్స్ కమిషన్ (సీవీసీ) ద్వారా సమగ్ర దర్యాప్తు చేయిస్తామని, అవసరమైతే కేంద్ర దర్యాప్తు సంస్థ (సీబీఐ) చేత కూడా దర్యాప్తు జరిపించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరతామనీ స్పష్టం చేశారు. తాను ఈ జిల్లా వాసిగా ఇక్కడి రైతులకు జరిగిన అన్యాయాన్ని, దోపిడీని చూస్తూ ఊరుకునే ప్రసక్తే లేదని, బాధితులకు న్యాయం జరిగే వరకు క్షేత్రస్థాయి నుండి ఢిల్లీ స్థాయి వరకు పోరాటం కొనసాగిస్తామని ఆయన పునరుద్ఘాటించారు. అంతకుముందు సత్తుపల్లి సమీపంలోని గ్రీన్ ఫీల్డ్ హైవేపై మొక్కలు నాటారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావుతో పాటు రాష్ట్ర అధికార ప్రతినిధి నంబూరి రామలింగేశ్వరరావు, భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రుద్ర ప్రదీప్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు జొన్నలగడ్డ నరేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి నాయుడు రాఘవరావు,జిల్లా కార్యదర్శి వీరంరాజు, సత్తుపల్లి మండల, పట్టణ అధ్యక్షులు బానోతు విజయ్, శాలి శివకృష్ణ, వేంసూర్ మండల అధ్యక్షులు గొర్ల ప్రభాకర్ రెడ్డి, మాజీ మండల అధ్యక్షుడు పరస రాంబాబు, రఘునాథరెడ్డి, భీమిరెడ్డి బాలకృష్ణారెడ్డి, బండి వెంకటరెడ్డి, నల్లమోతు నాని బాబు, కొప్పుల మధుసూదన్ రెడ్డి , వేముల లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# మోదీ పాలన ప్రగతికి సోపానం

- వికసిత తెలంగాణే భాజపా లక్ష్యం
- అభివృద్ధిలో దేశం ఆత్మనిర్భరతలో ఖమ్మం
- కాంగ్రెస్, భారాసలది మోసపూరిత పాలన
- భాజపా జాతీయ నాయకులు, కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాల కో-ఇన్‌ఛార్జ్, మాజీ ఎమ్మెల్సీ పొంగులేటి సుధాకర్ రెడ్డి
- ఖమ్మం రైల్వే స్టేషన్లో ఫోటో ఎగ్జిబిషన్ పరిశీలన



**ఖమ్మం, నేటి శుభోదయ :** ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సారథ్యంలో గడిచిన పన్నెండేళ్లలో దేశం మున్నెన్నడూ చూడని రీతిలో అభివృద్ధి పథంలో దూసుకుపోతోందని భాజపా జాతీయ నాయకులు, కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాల కో-ఇన్‌ఛార్జ్, మాజీ ఎమ్మెల్సీ పొంగులేటి సుధాకర్ రెడ్డి ఉద్ఘాటించారు. బుధవారం ఖమ్మం రైల్వే స్టేషన్లో ఏర్పాటు చేసిన మోదీ 12 ఏళ్ల సుపరిపాలన ఫోటో ఎగ్జిబిషన్‌ను బిజెపి జిల్లా అధ్యక్షులు నెల్లూరు కోటేశ్వరరావు తో కలిసి ఆయన పరిశీలించి మీడియాతో మాట్లాడారు. తెలంగాణ అభివృద్ధికి కేంద్రం లక్షల కోట్లు కేటాయించిందని, అయితే రాష్ట్రంలోని కాంగ్రెస్, గత భారాస ప్రభుత్వాలు ప్రజలను మాయమాటలతో మోసం చేశాయని ఆయన తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు.--- పన్నెండేళ్ల ప్రగతి ప్రస్థానం భాజపా జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా ఆదేశాల మేరకు ఈ నెల 5 నుంచి 21వ తేదీ వరకు మోదీ 12 ఏళ్ల సుపరి పాలన, అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరిస్తూ దేశవ్యాప్తంగా ప్రదర్శనలు నిర్వహిస్తున్నట్లు పొంగులేటి తెలిపారు. కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు కేంద్రం సాధించిన అభివృద్ధిని ప్రజలకు వివరించడమే ఈ ఎగ్జిబిషన్ ప్రధాన ఉద్దేశమన్నారు. ఎన్డీయే ప్రభుత్వ పాలన "విశ్వాసం, అభివృద్ధి, ప్రజా సంక్షేమం" అనే మూడు మూలస్తంభాలపై నిలబడి ఉందని స్పష్టం చేశారు. రైతులు, పేదలు, యువత, మహిళల సాధికారత కొరకు నాలుగు ప్రాధాన్యతా రంగాలుగా విభజించి పని చేస్తున్నామని చెప్పారు. మోదీ నాయకత్వంలో నేడు భారతదేశం ప్రపంచంలోనే 3వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరిస్తోందని, పదేళ్లలో 25 కోట్ల మందిని పేదరికం నుంచి బయటకు తీసుకువచ్చిన ఘనత ఎన్డీయే ప్రభుత్వానిదేనని కొనియాడారు. ఉజ్వల యోజన ద్వారా 12 కోట్ల మందికి ఉచిత గ్యాస్ కనెక్షన్లు, పీఎం కిసాన్ సమ్మాన్ నిధి ద్వారా 12 కోట్ల మంది రైతులకు ఆర్థిక సాయం అందించామని గుర్తు చేశారు. కరోనా విపత్కర సమయంలో స్వదేశీ వ్యాక్సిన్లు తయారు చేసి ప్రపంచానికి ఎగుమతి చేసిన ఆత్మ నిర్భర్ భారత్ మనదని గర్వంగా చెప్పారు.

**- తెలంగాణ అభివృద్ధికి కేంద్రం దన్ను**

రాష్ట్ర సమగ్రాభివృద్ధికి గత 12 ఏళ్లలో కేంద్ర ప్రభుత్వం సుమారు రూ 3 లక్షల కోట్లకు పైగా నిధులను మంజూరు చేసిందని సుధాకర్ రెడ్డి వెల్లడించారు. రాష్ట్ర జీఎస్‌డీపీ 2013-14లో రూ 4.3 లక్షల కోట్లు ఉండగా, 2024-25 నాటికి అది రూ 11.1 లక్షల కోట్లకు పెరిగిందని వివరించారు. 2014లో 2,135 కిలోమీటర్లుగా ఉన్న జాతీయ రహదారుల విస్తీర్ణాన్ని నేడు 3,700 కిలోమీటర్లకు పైగా పెంచామని తెలిపారు. రైల్వే ప్రాజెక్టుల కోసం కేంద్రం రూ 47,984 కోట్లు పెట్టుబడులు పెడుతోందని స్పష్టం చేశారు. అమృత్ భారత్ స్టేషన్ల పథకం కింద రాష్ట్రంలో 40 రైల్వే స్టేషన్లను ఆధునికీకరిస్తున్నామని, అందులో భాగంగా ఖమ్మం రైల్వే స్టేషన్ అభివృద్ధికి సుమారు రూ 50 కోట్లు వెచ్చిస్తున్నట్లు తెలిపారు. బీబీనగర్ ఎయిమ్స్, రామగుండం ఎరువుల కర్మాగారం పునరుద్ధరణ, వరంగల్‌లో పీఎం మిత్ర మెగా టెక్స్ టైల్ పార్క్ ఏర్పాటు లాంటివి కేంద్రం సాధించిన విజయాలని పేర్కొన్నారు. హైదరాబాద్‌కు రూ 11,300 కోట్లు, ఆదిలాబాద్‌కు రూ 56,000 కోట్లు, మహబూబ్ నగర్‌కు రూ 13,500 కోట్లు, వరంగల్‌కు రూ 6,100 కోట్లు ప్రత్యేక ప్యాకేజీల కింద కేటాయించామని వివరించారు. భద్రాచలం, రామప్ప లాంటి చారిత్రక ప్రాంతాల అభివృద్ధికి కూడా కేంద్రం నిధులు ఖర్చు చేస్తోందని తెలిపారు.

**- కాంగ్రెస్, భారాసలపై ధ్వజం**

గత పదేళ్ల రాష్ట్రాన్ని పాలించిన బీఆర్ఎస్ ప్రభుత్వం.. కుటుంబ పాలన, అవినీతి, అహంకారంతో తెలంగాణను భ్రష్టు పట్టించిందని పొంగులేటి విమర్శించారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం మాయ మాటలు, ఆచరణ సాధ్యం కాని హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చి ప్రజలను నిలువునా మోసం చేస్తోందని మండిపడ్డారు. నేటికీ రైతు రుణమాఫీ పూర్తిస్థాయిలో అమలు కాలేదని, విద్యార్థులకు ఫీజు రీయింబర్స్మెంట్ ఇవ్వలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడానికి రాష్ట్ర ప్రభుత్వాలు అనవసరంగా కేంద్రంపై నెపం నెట్టే ప్రయత్నం చేస్తున్నాయని ఎద్దేవా చేశారు. ఖమ్మం జిల్లాలో ముగ్గురు మంత్రులు ఉన్నప్పటికీ, ఖమ్మం కార్పొరేషన్‌లో కనీస డ్రైనేజీ వ్యవస్థ లేదని, త్రాగునీటి సదుపాయాలు సరిగా లేవని స్థానిక సమస్యలను ఎత్తిచూపారు. "వికసిత్ భారత్ – వికసిత్ తెలంగాణ – వికసిత్ ఖమ్మం" అనే లక్ష్యంతో రాష్ట్రాన్ని, దేశాన్ని ముందుకు తీసుకువెళ్లేందుకు భారతీయ జనతా పార్టీ నిరంతరం కృషి చేస్తోందని ఉద్ఘాటించారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు వాస్తవాలు గ్రహించి, అభివృద్ధి ప్రదాత మోదీ గారికి అండగా నిలవాలని ఆయన పిలుపునిచ్చారు.

ఈసందర్భంగా ఉజ్వల గ్యాస్, గరీబ్ కళ్యాణ్ తదితర లబ్ధిదారులతో పొంగులేటి సుధాకర్ రెడ్డి నాయకులు కేంద్ర ప్రభుత్వం అందజేస్తున్న పథకాల గురించి తెలియజేశారు.ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గోంగూర వెంకటేశ్వరరావు, రుద్ర ప్రదీప్, రాష్ట్ర అధికార ప్రతినిధి నంబూరి రామలింగేశ్వరరావు, నాయకులు మేకల నాగేందర్, శ్యామ్ రాథోడ్, నున్నా రవి, మంద సరస్వతి, పమ్మీ అనిత,శ్రీరామనేని మణి, నకిరకంటి వీరభద్రం, కొణతం లక్ష్మీ నారాయణ, రవి గౌడ్, జ్వాల నరసింహారావు,కందుల శ్రీకృష్ణ, పాలెపు రాము తదితరులు పాల్గొన్నారు.

# నూతన పట్టు వస్త్రలంకరణ మహోత్సవంలో బీజేపీ నాయకులు



**నేటిశుభోదయ: తలకొండపల్లి :** రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలం అంతారం గ్రామానికి చెందిన తిరుమల జ్యోతి, గోపాల్ దంపతుల కూతురు మైథిలి, కుమారుడు రుద్రాక్ష్ ల నూతన పట్టు వస్త్రలంకరణ మహోత్సవం మిడ్జిల్ మండల కేంద్రంలోని వి కన్వెన్షన్ హాల్లో ఘనంగా నిర్వహించడం జరిగింది. కార్యక్రమానికి హాజరై చిన్నారులను ఆశీర్వదించిన వెల్దాల్ బీజేపీ నాయకుడు తిరుమణి రాఘవేందర్ గౌడ్, ఈ కార్యక్రమంలో రిపోర్టర్ విజయ యాదవ్,తిరుపతి ముదిరాజ్,శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

# హరిపురం గ్రామంలో విస్తృత కార్డన్ సెర్చ్ నిర్వహించిన పోలీసులు

- శాంతిభద్రతల పరిరక్షణే లక్ష్యం
- ప్రజలు పోలీసులకు సహకరించాలని సూచన
- ముత్తారం ఎస్సై ఎన్.రవికుమార్



**ముత్తారం, నేటి శుభోదయ :** ముత్తారం మండలం హరిపురం గ్రామంలో బుధవారం పోలీసులు విస్తృత స్థాయిలో కార్డన్ సెర్చ్ నిర్వహించారు.ముత్తారం ఎస్ఐ ఎన్. రవికుమార్ ఆధ్వర్యంలో చేపట్టిన ఈ ప్రత్యేక తనిఖీల్లో రామగిరి ఎస్ఐ తాడవేన శ్రీనివాస్,మంథని ఎస్ఐ దేగ రమేష్‌తో పాటు పలువురు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.గ్రామంలో శాంతిభద్రతల పరిరక్షణ,నేరాల నియంత్రణ,అనుమానాస్పద వ్యక్తులు,చట్టవ్యతిరేక కార్యకలాపాలపై నిఘా ఉంచడం లక్ష్యంగా ఈ కార్డన్ సెర్చ్ చేపట్టినట్లు పోలీసులు తెలిపారు.గ్రామంలోని ప్రధాన వీధులు,కాలనీలు,నివాస ప్రాంతాల్లో ఇంటింటికీ వెళ్లి తనిఖీలు నిర్వహించారు. వాహనాల పత్రాలు,అనుమానాస్పద వ్యక్తుల వివరాలు పరిశీలించి,ఎలాంటి చట్టవ్యతిరేక కార్యకలాపాలు జరగకుండా అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు సూచించారు.ఈ సందర్భంగా ఎస్ఐ రవికుమార్ మాట్లాడుతూ గ్రామాల్లో శాంతిభద్రతల పరిరక్షణకు ప్రజల సహకారం ఎంతో అవసరమన్నారు.గ్రామాల్లోకి కొత్తగా వచ్చే వ్యక్తుల వివరాలను స్థానికులు గమనించి,అనుమానాస్పదంగా కనిపించే వ్యక్తులు లేదా సంఘటనల గురించి వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.ప్రజల భద్రత కోసం ఇలాంటి కార్డన్ సెర్చ్‌లు తరచూ నిర్వహిస్తామని తెలిపారు.అలాగే యువత చట్టవ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని,మాదకద్రవ్యాలు,గుట్కా,అక్రమ రవాణా వంటి కార్యకలాపాలపై సమాచారం ఉంటే వెంటనే పోలీసులకు తెలియజేయాలని సూచించారు.ఈకార్యక్రమంలో ఏఎస్ఐ సత్యయ్య,హెడ్ కానిస్టేబుల్ దేవేందర్,కానిస్టేబుల్ రాజకుమార్, వెంకటరెడ్డి, పలువురు పోలీసు సిబ్బంది అధిక సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషి

## - ఎం ఈఓ శైలజ లక్ష్మి





**ఖమ్మం, నేటి శుభోదయ :** నిజామాబాద్ జిల్లాలో మహిళలు, చిన్నారుల రక్షణ, సంక్షేమం, బాధితులకు సత్వర సహాయం అందించేందుకు మంగళవారం నిజామాబాదు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మొదటి సారి భరోసా సెంటర్, న్యాయ శాఖ, చైల్డ్ వెల్ఫేర్, ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో కో – ఆర్డినేషన్ కార్యక్రమం పోలీస్ కమీషనరేట్ కార్యాలయంలో నిర్వహించడం జరిగింది. నిజామాబాద్ జిల్లాలో మహిళలు, చిన్నారుల రక్షణ, సంక్షేమం, బాధితులకు సత్వర సహాయం, ఈ సమావేశంలో మహిళలు, చిన్నారులపై జరిగే నేరాలకు సంబంధించిన కేసుల దర్యాప్తు, బాధితులకు అందించాల్సిన న్యాయ సహాయం, వైద్య సేవలు, కౌన్సెలింగ్, పునరావాస చర్యలు, కేసుల విచారణలో అనుసరించాల్సిన విధివిధానాలు, శాఖల మధ్య సమాచార మార్పిడి వంటి అంశాలపై సవివరంగా చర్చించారు. బాధితులకు ఒకే వేదికపై అన్ని సేవలు అందేలా భరోసా సెంటర్ ద్వారా చేపడుతున్న చర్యలను సమీక్షించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన నిజామాబాద్ అదనపు డీసీపీ ఎన్.శుభం ప్రకాష్ మాట్లాడుతూ.. మహిళలు, చిన్నారుల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.బాధితులు మానసికంగా, శారీరకంగా, సామాజికంగా కోలుకునేందుకు అన్ని శాఖలు పరస్పర సహకారంతో పనిచేయాలని సూచించారు. ప్రతి కేసును సున్నితంగా పరిశీలిస్తూ బాధితులకు సకాలంలో న్యాయం అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.అలాగే చైల్డ్ వెల్ఫేర్,న్యాయశాఖ,వైద్యశాఖ అధికారులు తమ తమ శాఖల పరిధిలో అందిస్తున్న సేవలు,ఎదురవుతున్న సమస్యలు,వాటి పరిష్కార మార్గాలపై వివరించారు.బాధితులకు నాణ్యమైన సేవలు అందించడంలో సమన్వయం కీలకమని అభిప్రాయపడ్డారు.భవిష్యత్తులో కూడా ఇలాంటి సమన్వయ సమావేశాలను క్రమం తప్పకుండా నిర్వహించాలని నిర్ణయించారు.ఈ సమావేశంలో ఏసిపి ప్రకాష్,స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ శ్రీధర్ రెడ్డి,సిసిఆర్బి సిఐ పాండేరావు,ఎస్సై వర ప్రసాద్ రెడ్డి,ఫోక్సో కోర్టు ఇన్చార్జ్ పిపిజి నరసింహారెడ్డి,చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ రాజ్ కుమార్ సుబేదార్,చైల్డ్ వెల్ఫేర్ కమిటీ మెంబర్ శోభారాణి,జిల్లా ప్రొఫెషనల్ ఆఫీసర్ పవన్ కళ్యాణ్,చైల్డ్ లైన్ కోఆర్డినేటర్ జోత్స్న,డాక్టర్ వెంకటేష్ సర్వే లైన్ ఇన్చార్జ్,డి.సి.పి.ఓ చైతన్య,భరోసా సెంటర్ ఇన్చార్జ్ మహిళా ఎస్సై పుష్పావతి,భరోసా సెంటర్ రోజా,సిబ్బంది తదితరులు పాల్గొనడం జరిగింది.

# మిస్సింగ్ కేసు నమోదు.. దర్యాప్తు చేపట్టిన పోలీసులు



**కేశంపేట, నేటి శుభోదయ :** కేశంపేట గ్రామానికి చెందిన మంగలి అనూష తన భర్త మంగలి మల్లేష్ అదృశ్యమైనట్లు పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఆమె తెలిపిన వివరాల ప్రకారం, మల్లేష్ జూన్ 16 రాత్రి మద్యం సేవించి ఇంటికి వచ్చాడు. ఈ విషయమై భార్యాభర్తల మధ్య స్వల్ప వాగ్వాదం జరిగినప్పటికీ అనంతరం అందరూ కలిసి నిద్రపోయారు. మరుసటి రోజు ఉదయం మల్లేష్ తన కటింగ్ షాప్‌కు వెళ్తానని చెప్పి బైక్‌పై ఇంటి నుంచి వెళ్లాడు.అయితే కొంత సేపటి తర్వాత అనూష పిల్లలను పాఠశాలకు తీసుకెళ్తూ షాప్ వద్దకు వెళ్లగా అది మూసి ఉండటం గమనించింది. వెంటనే భర్తకు ఫోన్ చేయగా స్విచ్ ఆఫ్ వచ్చింది. బంధువులు, స్నేహితులు మరియు పరిసర ప్రాంతాల్లో వెతికినా ఆయన ఆచూకీ లభించలేదు. దీంతో ఆందోళన చెందిన అనూష కేశంపేట పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. కేసు నమోదు చేసిన పోలీసులు మల్లేష్ ఆచూకీ కోసం గాలింపు చర్యలు చేపట్టారు. ఈ ఘటన స్థానికంగా చర్చనీయాంశంగా మారింది.

నేటి శుభోదయ
ప్రతి క్షణం - ప్రజల కోసం
తెలుగు దినపత్రిక

గురువారం | హైదరాబాద్
18 - 06 - 2026
www.netisubhodaya.com




# గుబ్బల మంగమ్మ తల్లిని దర్శించుకున్న శెట్టి




**ఖమ్మం, నేటి శుభోదయ :** ఏలూరు జిల్లా బుట్టాయ గూడెం నందు వెలసిన గుబ్బల మంగమ్మ తల్లిని దర్శించుకున్న శెట్టి రంగారావు దంపతులు. గిరిజన దేవతగా ప్రసిద్ధికెక్కిన గుబ్బల మంగమ్మ తల్లి కోరిన కోరికలు తీర్చే దేవతగా కొనియాడుతారు.అదేవిధంగా అశ్వారావుపేట దగ్గర వినాయకపురం నందు వెలసిన ముత్యాలమ్మ తల్లిని దర్శించుకొని అందరూ చల్లగా ఉండాలని కోరుకున్న మున్నూరు కాపు పటేల్స్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ శెట్టి రంగారావు.

# అమ్మ బాట—అంగన్వాడి బాటతో విద్యా చైతన్యం

## - ఇంటింటి ప్రచారంతో విద్యార్థుల చేరికలపై అవగాహన



**కేశంపేట, నేటి శుభోదయ :** ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు పెంపు, చిన్నారులకు నాణ్యమైన విద్య అందించాలనే లక్ష్యంతో దత్తాయపల్లి గ్రామంలో "అమ్మ బాట—అంగన్వాడి బాట, బడిబాట" కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామకృష్ణ, ఉపాధ్యాయుడు శివ, గ్రామపంచాయతీ కార్యదర్శి వెంకటేష్, అంగన్వాడీ టీచర్ జ్యోతి, విద్యార్థులు, తల్లిదండ్రులు, గ్రామస్థులు పాల్గొన్నారు.కార్యక్రమంలో భాగంగా గ్రామంలోని పలు వీధుల్లో అవగాహన ర్యాలీ నిర్వహించి, ఇంటింటికి వెళ్లి తల్లిదండ్రులతో మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలల్లో అందుతున్న నాణ్యమైన విద్య, ఉచిత పాఠ్యపుస్తకాలు, యూనిఫారాలు, మధ్యాహ్న భోజనం, డిజిటల్ బోధన వంటి సౌకర్యాల గురించి వివరించారు. ప్రతి చిన్నారిని తప్పనిసరిగా పాఠశాలకు పంపించి వారి భవిష్యత్తును తీర్చిదిద్దాలని కోరారు.అలాగే అంగన్వాడీ కేంద్రాల్లో చిన్నారులకు అందిస్తున్న పోషకాహారం, ప్రాథమిక విద్య, ఆరోగ్య సంరక్షణ సేవల ప్రాముఖ్యతను వివరించారు. విద్యతోనే వ్యక్తిగత, సామాజిక అభివృద్ధి సాధ్యమవుతుందని పేర్కొన్నారు. గ్రామ ప్రజలు ఈ కార్యక్రమానికి విశేష స్పందన తెలియజేయగా, విద్యార్థుల చేరికలు పెంచేందుకు అందరూ కలిసి పనిచేయాలని అధికారులు పిలుపునిచ్చారు.

# తలసేమియా బాధితుల కోసం రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేసిన ఖమ్మం పోలీసులు





**ఖమ్మం, నేటి శుభోదయ :** తలసేమియాతో పోరాడుతున్న పిల్లలకు మేమున్నామంటూ సహాయం చేయడానికి ఖమ్మం టౌన్ డివిజన్ పోలీసుల ఆధ్వర్యంలో ఏసీపీ రమణమూర్తి రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేసి 100 మందిపైగా దాతల నుంచి రక్తం సేకరించి తలసేమియా బాధితులకు అప్పగించారు.ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ యువత రక్తదానం చేసేందుకు స్వచ్ఛందంగా ముందుకు రావాలని ఖమ్మం టౌన్ ఏసీపీ రమణమూర్తి అన్నారు. ప్రతి ఒక్కరు తమ పుట్టిన రోజు, పెళ్లిరోజు వంటి సందర్భాల్లో రక్తదానం చేయడం అలవాటుగా చేసుకోవాలన్నారు. దాతలు తక్కువ కావడం వల్లే అవసరాలకు సరిపడా రక్తం లేక ఎందరో ప్రాణాలు కోల్పోతున్నారని తెలిపారు. రక్తాన్ని దానం చేయడం ద్వారా కొత్త జీవితాన్ని ప్రసాదిస్తున్న ఆటో వర్కర్స్ యూనియన్, అంబులెన్స్ , ప్రజలు రక్తదానం చేసిన దాతలకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఇన్స్పెక్టర్లు కరుణాకర్, బాలకృష్ణ, మోహన్ బాబు, ఉస్మాన్ షరీఫ్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# అదనపు కలెక్టర్ చే యోగా డే బ్రోచర్ విడుదల



**మెదక్, నేటి శుభోదయ :** మెదక్ జిల్లా అదనపు కలెక్టర్ ( రెవెన్యూ) ఎం . నగేష్ చే అంతర్జాతీయ యోగా డే, జూన్ 21 సందర్భాన్ని పురస్కరించుకొని బ్రోచర్ ను జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి, ఆయుష్ జిల్లా శాఖాధికారి తో కలిసి సంయుక్తంగా ఆవిష్కరించారు. ఈ సంధర్భంగా అదనపు కలెక్టర్ నగేష్ మాట్లాడుతూ జిల్లాలో ఉదయమే విద్యార్థులు, యువకులు, 50 సంవత్సరాల పైబడిన వారితోపాటు జిల్లాలోని ఉద్యోగులను కలుపుకొని అంతర్జాతీయ యోగా డే ను ఘనంగా నిర్వహించాలని , అంతర్జాతీయ యోగా దినోత్సవం ప్రతి సంవత్సరం జూన్ 21 న ఘనంగా జరుపుతున్నామని, 2026వ సంవత్సరానికి గాను "యోగా ఫర్ హెల్తీ ఏజింగ్" ఆరోగ్యకరమైన వృద్ధాప్యం కోసం యోగా' అనే ముఖ్యమైన థీమ్‌తో నిర్వహిస్తున్నామని, దేశమంతటా జరుగుతున్న ఈ కార్యక్రమాన్ని జిల్లాలో స్ఫూర్తిదాయకంగా నిర్వహించాలని నిర్వాహకులు జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ గనేశ్వర్ రాథోడ్ , ఆయుష్ జిల్లా అధికారులను జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ కోరారు .

# క్రీడలకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలి

**ఖమ్మం, నేటి శుభోదయ :** ప్రభుత్వ ప్రవేట్ కళాశాలలో పాఠశాలల్లో గేమ్స్ కు ప్రాధాన్యత ఇచ్చే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. కేవలం కొన్ని కళాశాలలో విద్య వైపు ప్రాధాన్యత చూపిస్తూ విద్యార్థులు మానసిక ఒత్తిడికి గురి చేస్తున్నారు విద్యార్థుల్లో మానసిక ఉల్లాసాన్ని నింపేందుకు గేమ్స్, యోగ, మెడిటేషన్ వంటి కార్యక్రమాలు చేపట్టే విధంగా ప్రభుత్వం పథకాలు రూపొందించాలి. ఫీజులు వసూలు చేసే శ్రద్ధ గేమ్స్ కూడా చూపిస్తే చాలా మంచిగా ఉంటుంది దాని విశ్లేషకులు భావిస్తున్నారు. కొన్ని ప్రైవేట్ కళాశాలలు నిబద్ధతతో గేమ్స్ కి ప్రాధాన్యవటం జరుగుతుంది. ప్రాథమిక స్థాయి నుండి కళాశాల స్థాయి వరకు గేమ్స్ కు ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ఉంది. ప్రభుత్వంతో పాటు ప్రభుత్వం చే నియమించబడిన స్పోర్ట్స్ కార్పొరేషన్ చైర్మన్ తో పాటు వివిధ క్రీడా సంఘ నాయకులు యూనియన్లు పిఈటి సంఘాలు పూనుకొని విద్యతోపాటు క్రీడలకు ప్రాధాన్యం ఇచ్చే విధంగా కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. కొన్ని కళాశాలలో పాఠశాలల్లో విద్యతోపాటు క్రీడలకు ప్రాధాన్యత ఇవ్వటంతో జాతి స్థాయిలో గుర్తింపు పొందారు. అదేవిధంగా గతంలో వలె పాఠశాల ప్రాథమిక స్థాయిలో హైస్కూల్ స్థాయిలలో స్కాట్ ఎన్సిసి ఎన్ఎస్ఎస్ వంటి కార్యక్రమాలు నిర్వహిస్తే విద్యార్థులలో కింది స్థాయి నుంచే సేవా భావం క్రమశిక్షణతో మంచి పౌరులుగా తీర్చిదిద్దే అవకాశం ఉంటుందని విశ్లేషకులు మేధావులు విద్యావంతు లు కోరుతున్నారు

# కార్యకర్తలే బీఆర్ఎస్‌కు అసలైన బలం : దాస్యం వినయ్ భాస్కర్



**నేటి శుభోదయ, హన్మకొండ, జూన్ 17 :** కార్యకర్తలే పార్టీకి పట్టుకొమ్మలు, వెన్నెముక అని మాజీ ఎమ్మెల్యే దాస్యం వినయ్ భాస్కర్ అన్నారు. హనుమకొండలో సోమవారం నిర్వహించిన బీఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. పార్టీ బలోపేతానికి కార్యకర్తలు నిరంతరం ప్రజల్లో ఉండి పార్టీ సిద్ధాంతాలను ప్రజలకు చేరవేయాలని సూచించారు. ప్రస్తుత రాజకీయ పరిస్థితుల్లో పార్టీ శ్రేణులు ఐక్యంగా పనిచేయడం అవసరమని పేర్కొన్నారు. ప్రజా సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ ప్రజలతో మమేకం కావాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలుపై ప్రజల్లో అవగాహన కల్పించాలని, ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఉద్యమ కార్యాచరణతో ముందుకు సాగాలని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు ఎస్ఐఆర్ ప్రక్రియపై అప్రమత్తంగా ఉండాలని కార్యకర్తలకు సూచించారు. రాబోయే గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ (GWMC) ఎన్నికల్లో బీఆర్ఎస్ విజయం లక్ష్యంగా ప్రతి కార్యకర్త కృషి చేయాలని దాస్యం వినయ్ భాస్కర్ పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో పలువురు పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు. పార్టీని క్షేత్ర స్థాయిలో మరింత బలోపేతం చేసేందుకు చేపట్టాల్సిన చర్యలపై చర్చించారు.

# రామగుండంలో కవిత గేట్ మీటింగ్.. ప్రభుత్వం తీరుపై తీవ్ర విమర్శలు



**నేటి శుభోదయ, పెద్దపల్లి జిల్లా / రామగుండం, జూన్ 17 :** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యవహార శైలితో తెలంగాణ గౌరవం దెబ్బతింటోందని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత విమర్శించారు. బుధవారం పెద్దపల్లి జిల్లా రామగుండంలోని 11 ఇంక్లైన్ గేట్ మీటింగ్‌లో ఆమె పాల్గొని మాట్లాడారు. రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఉండి ఇతర రాష్ట్రాల నేతలతో మాట్లాడే విషయంలో రేవంత్ రెడ్డి బేలగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. ముఖ్యమంత్రి వ్యాఖ్యల వల్ల ఇతర రాష్ట్రాల నాయకుల పెత్తనం తెలంగాణలో పెరుగుతోందని విమర్శించారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి ఎన్. చంద్రబాబు నాయుడు , ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ వారానికి మూడు రోజులు హైదరాబాద్‌లోనే ఉంటున్నారని కవిత పేర్కొన్నారు. అలాంటి పరిస్థితుల్లో పవన్ కళ్యాణ్ తనను తెలంగాణలో అడ్డుకుంటున్నారని చెప్పడం సరికాదన్నారు. గతంలో రాజకీయ పార్టీల నేతలు గేట్ మీటింగ్‌లకు హాజరైన సందర్భాల్లో పోలీసులు అడ్డుకోలేదని, ప్రస్తుతం ప్రభుత్వం గేట్ మీటింగ్‌లకు వెళ్లకుండా ఆంక్షలు విధిస్తోందని ఆరోపించారు. కార్మికుల సమస్యలపై హెచ్ఎంఎస్‌తో కలిసి పోరాటం:సింగరేణి కార్మికుల సమస్యలపై హెచ్ఎంఎస్‌తో కలిసి పోరాడుతామని కవిత తెలిపారు. కార్మికులు ప్రాణాలను పణంగా పెట్టి బొగ్గు వెలికితీస్తూ రాష్ట్రానికి, దేశానికి వెలుగునిస్తున్నారని అన్నారు. గనుల్లో పనిచేసే కార్మికులకు కనీస భద్రతా సౌకర్యాలు కూడా సరిగా అందడం లేదని ఆరోపించారు. నాణ్యమైన భద్రతా బూట్లు, గ్లౌజులు అందించడం లేదని, కార్మికుల సంక్షేమంపై సింగరేణి యాజమాన్యం దృష్టి సారించాలని డిమాండ్ చేశారు. సింగరేణిలో ప్రభుత్వ జోక్యం పెరిగిందని విమర్శించారు.

# గ్రామీణ ప్రజలకు వైద్య సేవలు..

## ఆర్. కొత్తగూడెంలో విజయవంతంగా డెంటల్ క్యాంప్



**నేటి శుభోదయ, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా / చర్ల, జూన్ 17 :** గ్రామీణ ప్రజల ఆరోగ్య పరిరక్షణ లక్ష్యంగా చర్ల మండలం ఆర్. కొత్తగూడెం గ్రామంలో ప్రత్యేక ఉచిత దంత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆత్మ (ATMA) కమిటీ చైర్మన్ ఇందల గోపాల బుచ్చిబాబు ఆధ్వర్యంలో జరిగిన ఈ శిబిరానికి విశేష స్పందన లభించింది. ఈ కార్యక్రమానికి మండల పరిషత్ అభివృద్ధి అధికారి (ఎంపీడీవో) కె. ఈదయ్య ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఆరోగ్యంతో పాటు దంతాల పరిశుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. దంత సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా సకాలంలో వైద్యులను సంప్రదించాలని తెలిపారు. గ్రామ సర్పంచ్ తుర్రం రవికుమార్, ఉప సర్పంచ్ కాపుల కృష్ణార్జునరావు, స్థానిక పాలకవర్గ సభ్యుల సహకారంతో ఈ శిబిరాన్ని ఏర్పాటు చేశారు. చర్లలోని ధన్వంతరి డెంటల్ క్లినిక్ వైద్యులు డాక్టర్ పెద్దాడ జి.ఎన్.పి. కాంత్ పాల్గొని గ్రామస్థులకు దంత పరీక్షలు నిర్వహించారు. అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఆర్. కొత్తగూడెంతో పాటు పరిసర గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరై తమ దంత సమస్యలకు ఉచిత వైద్య సేవలు పొందారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు ఆత్మ కమిటీ చైర్మన్ ఇందల గోపాల బుచ్చిబాబు, సర్పంచ్, ఉప సర్పంచ్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో ఇలాంటి మరిన్ని ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించాలని కోరారు.